# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, జూన్ 5, 2004

12 వ శా. స. I స. వాల్యూం -- 1 నంబరు -- 6

శక సంవత్సరము - 1926, జ్యేష్ఠం - 15

**SATURDAY, THE 5th JUNE, 2004**

**12 L.A. I S. VOL-- 1 No. - 6**

15 - JYESHTHA , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. జి. కుతూహలమ్మ |
| | | శ్రీ డి. శ్రీధర్ బాబు |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశము : ఆరవ రోజు )

**శనివారము, జూన్ 5, 2004**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**5-6-2004**

## విషయ సూచిక

1. ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞాస్వీకారము
2. సంతాప ప్రతిపాదనలు
3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
4. గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే ప్రతిపాదనపై చర్చ
5. ప్రభుత్వ బిల్లులు

   ద్రవ్య వినియోగ బిల్లు

-----------

## ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞాస్వీకారము

MR.SPEAKER: Members who have not yet taken an oath/affirmation will make and subscribe an oath or affirmation.

(The names of Sri Kudipudi Chittabbai and Sri P.Shankar Rao were called by the Secretary to Legislature with no response from them)

## సంతాప ప్రతిపాదనలు

MR.SPEAKER: 1. This House places on record its deep sense of sorrow at the demise of Sri V.Venkata Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri V.Venkata Reddy was elected from Cumbum Assembly Constituency, Prakasam District in 1985. He participated in Zamindari abolition movement, Nandikonda Project agitation. He tried for the upliftment of agricutlrual farmers and downtrodden.

He died on 25th April, 2004. He was 82 years old.

2.This House places on record its deep sense of sorrow at the demise of Sri M.Baga Reddy, former Member of the Andhra Pradesh Legislative Asembly and coneys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri M.Baga Reddy was born on 17th June, 1930 in Malchalma, Medak District. He did his Law from Osamina University. He was a veteran Congress leader, good parliamentarian and gentleman.

He was Zilla Parishad Chairman during 1962-64. He was first elected to the Andhra Pradesh Legislative Assembly in 1957 from Zaheerabad Assembly Constituency and continued to represent the Constituency till 1989. He was Minister for Panchayat Raj, Major Industries, Roads and Buildings and Transport during 1978-83. He was Leader of Opposition during 1985-89.

He was elected to Lok Sabha from Medak Parliamentary Constituency in 1989, 1991, 1996 and 1998. He served as Member of several Legislature and Parliamentary Committees. He was interested in agriculture, social work and literature. He published certain books in Telugu and Urdu. He used to write articles in Urdu and Telugu. He received awards from Urdu Academy, Uttar Pradesh and Bihar States for his works in Urdu.

He visited Canada, Japan, South Africa, South Korea, European Countries and U.S.A. and led Indo-Soviet Friendship Association delegation to U.S.S.R. in 1988.

He died on 3rd June, 2004. He was 74 years old.

We shall observe two minutes silence as a mark of repsect to the departed souls.

(The House then observed silence nem con for two minutes)

MR.SPEAKER: Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy of the Annual Statement of Accounts of Andhra Pradesh Electricity Regulatory Commission for the year 1999-2000, in compliance with sub-para II(4) of Part I of the Schedule under the Andhra Pradesh Electricity Reforms Act, 1998.

## గవర్నరుగారి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే ఈ చర్చలో మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, అధ్యక్షా, 12వ శాసనసభకు ఈ రాష్ట్ర గవర్నరు ఒక మంచి ప్రసంగం చేశారు. మనల నందరినీ ఉత్తేజపరచే ప్రసంగం చేశారు. ఈ రాష్ట్ర అసెంబ్లీకి ఈవేళ ఎన్నికైన 294 మంది శాసన సభ్యులలో చాలా మంది కొత్తవాళ్లు ఉన్నారు. చాలామంది ఇంతకు ముందు శాసనసభ్యులు కాని వాళ్లున్నారు. వారు ఆ విధంగా రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రగతిని ఆలోచన చేసి పని చేయాలి. రాష్ట్రంలో పేదవాడి యొక్క మేళ్లను ఆకాంక్షించి, అటువంటి కార్యక్రమాలు చేపట్టాలని, రాష్ట్ర సర్వతోముఖ ప్రగతి కోసం అటువంటి బాట వేయాలని, అనుభవం ఉన్న శాసనసభ్యులకైతే నేమి, కొత్తగా వచ్చిన శాసనసభ్యులకైతే నేమి చాలా విషయాలు చాలా చక్కగా చెప్పారు. ఈ ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతలు ఏమిటో ఈ ప్రభుత్వం ఏం చేయాలని ఆలోచన చేస్తోందో, ఈ ప్రభుత్వం పేదవాడికి, సామాన్యుడికి ప్రయోజనాలను పరిరక్షించే కార్యక్రమాలు ఏ విధంగా చేపడుతుందన్న విషయాలు, అన్ని రకాలైన మార్గదర్శకాలను ఆయన చూపించడం జరిగింది.

అధ్యక్షా, ఆయనకు మనందరి తరఫున ధన్యవాదాలు తెలుపుతూ, ఇటీవల జరిగిన ఎన్నికలలో ఈ రాష్ట్ర ప్రజ ఒక నిర్మాణాత్మకమైన తీర్పు ఇచ్చింది. ఏ విధమైన తేడాలు లేకుండా ఒక గట్టి తీర్పు నిచ్చింది. ఇందులో, without any ambiguity వారిచ్చిన తీర్పును చూస్తే వారి ఆలోచనా విధానం తేటతెల్లంగా స్పష్టంగా అర్థం అవుతోంది. ఎన్నెన్ని రకాలుగా మేము ఇబ్బందులు పడ్డామో ఈ ఎన్నికల తీర్పు చెప్పకనే చెబుతోంది. ఆ తీర్పును, మాకు వచ్చిన మెజారిటీని చూస్తే కాంగ్రెసు పార్టీకి, కాంగ్రెసు పార్టీ మిత్ర పక్షాలకు ఇచ్చిన మెజారిటీని చూస్తే, మాకున్న బాధ్యత ఏమిటో మాకు అర్థం అవుతోంది. గట్టిగా అర్థ మవుతోంది. అది నెరవేర్చడానికి ఏ కొంచెం అలసత్వం ప్రదర్శించినా ప్రజల పట్ల పూర్తిగా తప్పు చేసిన వాళ్ల మవుతామని చాలా గట్టిగా చెబుతోంది. గడచిన 5 సంవత్సరాలలో ముఖ్యమంత్రి గారిని ...( ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి అంటూ వారికి ఈ 5 ఏళ్లలో ఎన్నిసార్లు చెప్పినా అర్థం కాని పరిస్థితి వల్ల అలా పిలవడం అల వాటైపోయింది) నిన్న చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ మాకు, తెలుగుదేశం పార్టీకి వచ్చిన తేడా కేవలం 5,18,316 ఓట్లు మాత్రమే అన్నారు. మేము 230 సీట్లకు పోటీ చేస్తే, వారు 260 సీట్లకు పోటీ చేశారన్న విషయాన్ని వారు మరిచిపోయారు.

ఉ 8 . 40

మేము పోటీచేసిన 230 సీట్లకు 185 గెలిచాము . మరొక 12 మంది మాపార్టీకి సంబంధించిన రెబల్స్ గెలిచారు . కిరణ్‌కుమార్ గారు చెప్పినట్లు సీట్లు ఇచ్చే విషయంలో ఏదో కొంత పొరబాటు , మా స్వయం కృతాపరాధం వలన మరొక పది పదిహేను సీట్లు కోల్పోయిన పరిస్థితి వచ్చింది . 230 సీట్లకు ఇత పెద్దఎత్తున మా పట్ల ప్రజలు ఆదరణ చూపించారంటే చాలా గొప్ప విషయం . మా పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం . మేము ఒక్కరమే గెలిచామని అనడంలేదు . మాతోపాటు టిఆర్ ఎస్, సిపి ఐ, సిపి ఎం పార్టీలు కలిసి పోటీచేశాము . ఎన్నికల ముందు ఒక అవగాహనతో పోటీ చేశాము . రాష్ట్రంలో మేలైన పాలన ఇస్తామని ప్రజలకు వాగ్దానంచేసి అధికారంలోకి వచ్చాము . ఈ ఎన్నికల్లో టిఆర్ ఎస్ గానీ కమ్యూనిస్టులు గానీ మేముగానీ ఈవిధంగా కలిసి పోటీచేయడంలో మా ముఖ్య ఉద్దేశ్యం భారతదేశంలో ఎన్‌డిఏ శక్తులు నేషనల్ డెమొక్రటిక్ ఎలయన్స్‌గా ఏర్పడి గత ఐదేండ్లు రాష్ట్రాన్ని దేశాన్ని పరిపాలించిన ఈ శక్తులు దేశంలో సెక్యులరిజం పూర్తిగా తుడిచిపెట్టే

ప్రయత్నం చేసింది మైనారిటీలకు రక్షణ లేకుండా పోతుంది, మరొక తీవ్రమైన అభద్రతా భావం, బ్రతకడానికే ఇబ్బందికరమైన పరిస్థితి కనిపిస్తు న్నది . వేలమంది మైనారిటీ వర్గాల వారు గుజరాత్‌లో వూచకోత కోయబడుతుంటే, దానిని గురించి ఏ కొంచెం కూడా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోలేదు . సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా చాలా గట్టిగా చెప్పినా గుజరాత్ ముఖ్యమంత్రి ని సుప్రీంకోర్టు ఏ విధంగా పోల్చిందంటే, రోమ్ నగరం తగులబడుతుంటే, నీరో చక్రవర్తి ఫిడేలు వాయించుకున్నట్లు వే ల కొలదీ మైనారిటీలు అన్యాయానికి ఆహుతి అవుతుంటే, వూచకోత కోయబడుతుంటే, చనిపోత, భయపడుతుంటే, గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీగారు అలనాటి నీరో చక్రవర్తిని మరపించేట్లు ఫిడేలు వాయించుకున్న చందంగా ఉన్నాడని అన్నా, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి, ఎన్‌డిఏ ప్రభుత్వం గానీ అప్పటి ప్రధానమంత్రి శ్రీ వాజ్‌పాయి గారు గానీ , అలాగే వారికి మద్దతు ఇస్తున్న ఇక్కడి తెలుగుదేశం పార్టీగానీ, ఇక్కడి ప్రభుత్వం గానీ లేక ఆ రోజు వున్న ముఖ్యమంత్రిగానీ కనీసం మోడి రాజీనామా చేయాలని అనడం గానీ , చేయించలేక పోవడం దుర్భరమైన పరిస్థితి దేశంలోని నాగరికులు ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది . తప్పనిసరిగా శాంతిభద్రతలు పరిరక్షించాల్సిన అవసరం ఎన్నిక కాబడిన ప్రతి ప్రభుత్వానికి ఉందనే విషయం మర్చిపోయినప్పుడు దేశంలో మైనారిటీ వర్గాలు ఎన్ని ఇబ్బందులు పడ్డాయనే విషయం .......

( టిడిపి, బిజెపి గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచి అభ్యంతరం తెలుపసాగారు )

మిస్టర్ స్పీకర్ : మీకు అవకాశం వచ్చినపుడు మీరు క్లారిఫికేషన్ అడగండి . The Government is explaining every point. Please sit down. Ramulu Garu, please.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : సమాజంలో శాంతిభద్రతలను మైనారిటీ వర్గాల హక్కులను పూర్తిగా పరిరక్షించవలసిన అవసరం ఉందని పూర్తిగా మర్చిపోయిన ప్రభుత్వాలు వారిని ఎన్నెన్ని బాధలు పెట్టాయో అందరికీ తెలుసు .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : క్లారిఫికేషన్లో మీరు అడగండి, గవర్నమెంట్ సైడ్ నుండి వారు వారి అభిప్రాయాలు చెబుతున్నారు . మీరు దానికి చెప్పాలంటే మీకు అవకాశం వచ్చినపుడు తప్పకుండా చెప్పండి ప్లీజ్ కూర్చోండి, జనార్ధన రెడ్డిగారూ, రాములుగారు ప్లీజ్ సిట్‌డౌన్ పాయింట్ టు పాయింట్ క్లారిఫికేషన్ ఉండదు .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, యావత్ భారతదేశంలో కూడా మైనారిటీలలో ఒక అభద్రతా భావం ఏర్పడిన పరిస్థితిలో ......

మిస్టర్ స్పీకర్ : వారు ప్రభుత్వం వైపునుండి వారి అభిప్రాయాలు చెబుతున్నారు . మీకు ఏమనా అభ్యంతరాలు ఉంటే, మీరు క్లారిఫై చేయాలని అనుకుంటే తప్పకుండా మీకు అవకాశం ఇస్తాను. You will be given opportunity to clarify your stand. మీకేదన్నా బేధాభిప్రాయం ఉంటే మీకు తప్పకుండా అవకాశం ఇస్తాను . పాయింట టు పాయింట్ క్లారిఫికేషన్ ఉండదు, జనార్ధన రెడ్డిగారూ, మీరు సీనియర్ మెంబరు . మోషన్ ఆఫ్ థ్యాంక్స్ పైన వారి వారి అభిప్రాయాలు చెబుతారు . గవర్నమెంట్ వారికి అవకాశం ఇవ్వాలి, వారి అభిప్రాయం వారు చెబుతారు . మీరు క్లారిఫికేషన్ ఇవ్వండి అంతేగానీ పాయింట్ టు పాయింట క్లారిఫికేషన్ సాధ్యం కాదు I will definitely give an opportunity. గవర్నమెంట్ వారి అభిప్రాయం చెప్పనివ్వండి . దానిపై మీ అభిప్రాయాలు చెప్పడానికి తప్పకుండా ఆపర్చ్యునిటీ ఇస్తాను . దయచేసి కూర్చోండి . కిషన రెడ్డిగారూ, వారు

చెబుతున్న దాంట్లో మీకు అభిప్రాయబేధం ఉంటే తప్పకుండా మీరు క్లారిఫికేషన్ అడగడానికి అవకాశం ఇస్తాను, పాయింట్ టు పాయింట్ క్లారిఫికేషన్ ఉండదు, దయచేసి కూర్చోండి . గఫూర్ సాబ్ ప్లీజ్ సిట్‌డౌన్ . It is not the way to behave. Please sit down. I will give you an opportunity. I made it very clear. వెంకట రావుగారూ, ప్లీజ్ కూర్చోండి . If you want to differ, I will give you opportunity.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ఎవరూ కూడా వాస్తవాలు వక్రీకరించడం మంచిది కాదు . ఎవరు ఏమిటో ప్రపంచం మొత్తానికి తెలుసు . గుజరాత్‌లో అల్లర్లు జరిగిన తరువాత ఒకసారి చూస్తే తెలుగుదేశం పార్టీ స్పష్టంగా మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాము . అక్కడ స్పీకర్ పోస్టు కూడా ఒప్పుకోకుండా ప్రొటెస్ట్ చేసిన విషయం దేశానికి తెలుసు . ఇలాంటి వాస్తవాలు చెప్పే ముఖ్యమంత్రిగారిని చూస్తుంటే, ఇదే హౌస్‌లో చెన్నారెడ్డిగారు ఓల్డ్ సిటీకి బయటనుండి మనుషులను తెచ్చి కొన్ని వందలమందిని వూచకోత కోసిన విషయాన్ని తెలియజేస్తున్నాను .

( అంతరాయం )

మైక్ ఇవ్వండి ....... నేను దీనిని చాలా స్ట్రాంగ్‌గా ప్రొటెస్ట్ చేస్తున్నాను . అధ్యక్షా మా నోర్లు మీరు మూయలేరు . ఈ రోజు నాకనిపించింది , ఈ మైక్‌లు రాజశేఖర రెడ్డిగారు కంటిన్యూగా తీసివేవస్తున్నారా, ఎవరు చేస్తున్నారు మాకు అర్థం కావడంలేదు . మేము మాట్లాడుతుంటే ఒక్క నిముషంలో మైక్ కట్ కావడం న్యాయమా అధ్యక్షా, నాకు తెలియక అడుగుతున్నాను . సంఖ్యా బలంతో మీరోదో మా నోరు మూస్తే అది సాధ్యం కాదని గుర్తు పెట్టుకోవాలి . ఒకటి గుర్తు పెట్టుకోవాలి . ఇదే హౌస్‌లో ఆరోజు చెన్నారెడ్డిగారు చెప్పారు . బయటనుండి మనుషులను తీసుకువచ్చి హైదరాబాదులో మత కల్లోలాలు సృష్టించి కొన్ని వందలమందిని పొట్టనబెట్టుకున్న విషయం ఎవరూ మర్చిపోవద్దు

ఉ.8.50

( కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద చర్చ జరిగేటపుడు నిన్న కూడా తమరు చూసారు. అంటే భవిష్యత్తును గురించి కాకుండా, గతంలో వారు చేసిన పరిపాలన, ఎంత మెరుగైన పరిపాలనను వారు చేసారో, వివరణాత్మకంగా చెబితే మేము ఎక్కడా అడ్డం రాకుండా పూర్తిగా విన్నాము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ముఖ్యమంత్రిగారు ఏమన్నారు ఈవాళ ? నేను పదే పదే మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ వుంటే మేము మాట్లాడకుండా కూర్చుని వున్నాము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ఎక్కడైనా మావైపు నుంచి ఒక మంచి వుంటే అనుకరించే ప్రయత్నం చేయండి. మీరు చెడ్డ పని చేసారు కాబట్టి మేము రెట్టింపు చెడ్డ పనులు చేస్తామని ఎందుకండీ తొందర పడతారు ? అధ్యక్షా, వారు చెప్పింది, మొన్నటి వరకూ కూడా ఎన్.డి.ఎ.లో డైరెక్ట్‌గా చేరినా చేరకపోయినా, మంత్రి పదవులు తీసుకోకపోయినా – వద్దని అన్నారు, మేము చేరమని అన్నారు, స్పీకర్‌గా కూడా వద్దని అన్నారు – అయితే ఒకటి మాత్రం వాస్తవం. అది వారు కాదని అనగలిగే మాట కాదు. చాలా ప్రాధాన్యత కలిగిన పాత్రను

నిర్వహించారు. వారికి ఎంత చనువు, ఎంత చొరవ ఉన్నదంటే, వర్షాలు పడి, తీవ్రమైన నష్టం కోస్తా ప్రాంతాలలో జరిగితే, బీసెంట్ రోడ్‌లో తిరుగుతూ '' హలో మిస్టర్ వాజ్‌పాయ్ '' అనేటంత చనువు తీసుకున్న వారు. అంతటి ప్రధానమైన పాత్రను నిర్వహించిన మీరు .......

( డా. ఎన్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మొన్న నేను జనార్ధన రెడ్డిగారి రాకను గురించి ఒక మాట అంటే వారు బాధ పడ్డారు, తమరూ ఆక్షేపించారు. వారు కంటిన్యువస్‌గా కూర్చుని ఇట్లా వాయిస్తారు ( అభినయించి చూపారు ). మీకైతే చెల్లుబడా, ఎవరైనా అంటే ఆక్షేపణా ? ఏమిటండీ ఇది ?

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

సభా మర్యాదలను కాపాడుకుందాం. దయచేసి సహకరించండి. ఈ రన్నింగ్ కామెంటరీని ఆపెయ్యండి. ఎవరైనా ఒక మంచి మాట ప్రభుత్వం గురించి చెబితే ఈ డోలు వాయించడం ఏమిటండీ ? ఇవన్నీ వద్దు, సభను హుందాగా నడుపుకుందాం. ఆనాడు ముఖ్యమంత్రిగారు చాలా గొప్ప పాత్ర నిర్వహించిన రోజులలో మోడీని – వారు చెప్పిన మాట నేను కూడా విన్నాను – '' మోడీ మస్ట్ గో '' అని చెప్పిన వారిలో వీరు కూడా వున్నారు, తరువాత సర్దుకున్నారు. ముందర అనేసి తరువాత వారి పరిస్థితుల వల్లేమో సర్దుకున్నారు. ఇవి నేరేట్ చేయడానికి ప్రయత్నిస్తే ఉలిక్కి పడవలసిన అవసరం లేదు.

మీ ప్రసంగంలో ఏ విషయాలు చెప్పినా మేమెవ్వరమూ అభ్యంతర పెట్టలేదు, అన్నీ విన్నాము. అలాగే సభా నాయకులు గవర్నరుగారి ప్రసంగం మీద జరిగిన చర్చకు సమాధానం చెప్పేటపుడు మీరు కూడా వినండి, వినే ఓపిక వుండాలి.

( అంతరాయం )

ఏవి అవాస్తవాలో అన్నీ తరువాత మాట్లాడండి. ఎవరు వద్దన్నారు ? మీరు ఒకటొకటే నోట్ చేసుకోండి. ఎన్ని అవాస్తవాలున్నాయో అవన్నీ దండకం చదివెయ్యండి. ఒకరు మాట్లాడుతున్నపుడు మరొకరు సహనం పాటిద్దాం. అట్లాగైతే జవాబు చెప్పే అవకాశం వుంటుంది. సభానాయకుని ప్రసంగం తరువాత అడిగేవారు అడగండి, క్లారిఫికేషన్ చెప్పవచ్చు. ఏదైనా కాంట్రాడిక్షన్ వుంటే స్పీకరు గారి అనుమతితో మాట్లాడవచ్చు. ఆ రకమైన విజ్ఞతతో, హుందాగా సభను నడుపుకుందాం. దయచేసి వారి ప్రసంగం కొనసాగించడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

( డా. ఎన్.జనార్ధన రెడ్డి, శ్రీ జి.కిషన్ రెడ్డిలచే అంతరాయం )

MR. SPEAKER : Once again, I would like to appeal to all the Members. ఎందుకంటే చాలా మంది కొత్త సభ్యులు వచ్చారు. గవర్నరుగారి ప్రసంగంపై ముఖ్యమంత్రిగారు ఏదైతే రిప్లయ్ ఇస్తున్నారో, ...... ఇన్ పార్ట్ ఆఫ్ ది రిప్లయ్ ... డిఫర్ అయినపుడు, వారి ప్రసంగం తరువాత ఎవరెవరు మాట్లాడాలని అనుకున్నారో, వారు వారి వారి వ్యూ పాయింట్‌ను ఎక్స్‌ప్రెస్ చేయడానికి అవకాశం ఇస్తాను.

( డా. ఎన్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

జనార్ధన రెడ్డిగారూ మీకు తప్పకుండా అవకాశం ఇస్తాను. కిషన్ రెడ్డిగారూ, మీకూ తప్పకుండా అవకాశం ఇస్తాను. పాయింట్ టు పాయింట్ క్లారిఫికేషన్ అడగాలంటే,... it is not possible to do that because the time is not sufficient. కాబట్టి మీరందరూ చెయిర్‌కు సహకరించాలి. మినిట్ టు మినిట్ క్లారిఫికేషన్ అడిగితే .... it is not possible to conclude the debate within the time. మీ పేరు తీసినందుకు ....I would definitely come back to you and allow you to present your view point.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, మీరు కావాలంటే రికార్డ్స్ కూడా చెక్ చేయండి. నేను అన్నది సుప్రీం కోర్ట్ తీర్పు వచ్చిన తరువాత. సుప్రీం కోర్ట్ మోడీని నీరో చక్రవర్తితో పోల్చిన తరువాత, అక్కడ కేంద్రంలో అధికారంలో వున్న వాజ్‌పాయ్ కాని, లేకపోతే భారతీయ జనతా పార్టీ కాని లేకపోతే ఇక్కడ అధికారంలో వున్న ఆనాటి ముఖ్యమంత్రి కాని, తెలుగుదేశం పార్టీ కాని, మోడీ దిగిపోవాలనే మాట మాట్లాడలేదని అన్నారు. అంతకు ముందు అల్లర్లు జరిగినపుడు .....

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, అంతకు ముందు 2 సంవత్సరాల క్రితం ఈ అల్లర్లు జరిగినపుడు ఆ నాటి ముఖ్యమంత్రి మోడీ దిగిపోవాలని అన్నారు. మోడీ దిగిపోవాలని అన్న సందర్భం కూడా మనకందరికీ తెలుసు. వాజ్‌పాయ్ గారికి అతి సన్నిహితుడుగా వున్న ఒక మంత్రి ఇక్కడకు వచ్చి, మోడీని దింపేసే కార్యక్రమం దాదాపు ఫైనలైజ్ అయిపోయిందని అంటే ఆనాటి ముఖ్యమంత్రిగారు మోడీ దిగిపోవాలని అన్నారు. కాని తీరా చూస్తే, ఫారిన్ ట్రిప్ నుంచి అద్వానీగారు వెనుకకు వచ్చిన తరువాత, గోవాలో భారతీయ జనతాపార్టీ సమావేశాలలో మోడీ దిగిపోయే సమస్యే లేదని అన్న తరువాత, కేవలం 4, 5 రోజుల ముందు మోడీ తప్పనిసరిగా దిగిపోవాలని క్యాటగరికల్‌గా చెప్పిన తరువాత, ఆనాటి ముఖ్యమంత్రి మోడీ దిగిపోవలసిన సమస్యే లేదని చెప్పిన తరువాత, ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోమని చెబితే, ఎన్.డి.ఎ. ప్రభుత్వం సెక్యులరిజమ్‌ను నిలబెట్టడం లేదని మేము అనుకున్న తరువాతనే మోడీ దిగిపోవాలని చెప్పిన తరువాత, మా మాటను వారు బేఖాతరు చెసిన తరువాత, మీరు వారికి మద్దతు ఇవ్వడం తప్పని చెప్పిన తరువాత కూడా ఎందుకు మద్దతు కొనసాగించారు ? ఇది అవకాశ వాదం కాదా ?

దానిని గురించి మాట్లాడితే చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా మత కలహాలను సృష్టించడానికి కొంత మంది ప్రయత్నం చేసారని ఆయన అన్న మాటలు మీరు ఉటంకించారు. ఆయన ఆ మాట అన్న తరువాత, ఒక కమీషన్ వేసిన విషయం వారికి తెలియదా ? ఆ కమీషన్ కూడా ఎటువంటి రాజకీయ వాదులకూ, ఏ రాజకీయ పార్టీకి చెందిన నాయకులకూ ఈ మత కలహాలతో సంబంధం లేదని ఫైండింగ్ ఇచ్చిన విషయం వీరికి తెలియదా ? ఇవన్నీ గడచిన 5 సంవత్సరాల కాలంలో ఎన్నోసార్లు మీరు మాట్లాడారు, మీ పార్టీ వారు మాట్లాడారు.

ఉ.9.00

వారు ఇన్ని సార్లు మాట్లాడిన తరువాత కూడా ప్రజలు వారి మాటలు నమ్మలేదు. మేము చెప్పిన మాటలు నమ్మి మమ్ములను ఇక్కడికి వారిని అక్కడికి పంపించారు. అయినప్పటికీ వీరి ఆలోచనా విధానాలు మారడం లేదు. వారి మైండ్ సెట్ మారడం లేదు. ఇప్పటికయినా ప్రజలు తీర్పు ఇచ్చిన తరువాత అయినా ప్రతిపక్షనాయకులు చంద్రబాబునాయుడుగారు మైండ్ సెట్ మార్చుకుంటే బాగుంటుంది.

( అంతరాయం )

శ్రీ ఇ. దయాకరరావు(వర్ధన్నపేట)ః వారేమి మాట్లాడుతున్నారో చూడండి. ఒక నాయకుడిని పట్టుకొని మైండ్‌సెట్ అనడం ఏమిటి?

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, నిన్న కూడా తమరు నా స్పీచ్ విన్నారు. నేను ఏ విధంగా మాట్లాడానో, ఏ విధంగా కన్‌స్ట్రక్టివ్‌గా ముందుకు వెళ్లానో చూశారు. మైండ్ సెట్ మార్చుకునేది నేను కాదు. ముఖ్యమంత్రిగారినే మార్చుకోమనండి. ఆయన మైండ్‌సెట్ మార్చుకోకపోతే ఆయనకే ప్రమాదంతప్ప నాకు కాదని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి ః ప్రతిపక్షనాయకుల మైండ్‌సెట్ బాగా ఉందని ప్రజలు అనుకుంటే ఆయన ఇక్కడ ఉండేవారు, మేము అక్కడ ఉండేవారము, కానీ ప్రజలు అలా అనుకోలేదు. కనీసం వారు ఇప్పటికయినా వారంతట వారుగా మార్చుకోకపోయినా ఆ దేవుణ్ణి మార్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. నేను ఇంతకుముందు చెప్పినట్లుగా ఈ దేశంలో లౌకికవాదం నిలబెట్టాలనే ఒకే ఒక్క ఆలోచనతో మేమందరం ఒక త్రాటిపై రావడం జరిగింది. ఈ దేశంలో లౌకికవాదం అన్నింటికన్నా ముఖ్యం. ఆటవిక సమాజంలో కూడా శాంతిభద్రతల పరిరక్షణ చాలా ప్రధానంగా ఉంది. కొండలలో, గుహలలో ఉన్నవారు కూడా శాంతిభద్రతలు కావాలని మొట్టమొదట కోరుకుంటారు. అటువంటి ఆలోచనలున్న నాగరిక సమాజంలో ఇన్ని సంవత్సరాలుగా మనందరికి అంతా తెలుసు. 5,000 సంవత్సరాలుగా కొనసాగుతున్న సంధర్భంలో కూడా ఇంకా మైనారిటీ వార్గాల్లో అభద్రతాభావం పోకుండా ఉంటూ, విభిన్న మతాలతో, కులాలతో భారతీయ సంస్కృతిని నిలబెట్టే పరిస్థితి లేకుండా ఈ దేశంలో మతపరమయిన శక్తులు విశృంఖలంగా వీరవిహారం చేస్తూ ఉంటే, కాదు, కూడదని తప్పకుండా ఈ దేశంలో లౌకికవాదం నిలబెట్టాలనే ఒకే ఒక్కఆలోచనతో ప్రతి ఒక్కరికి బ్రతకడానికి పూర్తి స్థాయిలో అవకాశం ఉండాలి. దానికి భిన్నభావం ఏ వర్గంలో ఉండరాదు. మైనారిటీవర్గంలో ఉండరాదని, మేమందరం ఒక్క త్రాటిపై వచ్చాము.

మాది అపవిత్రమయిన కలయికఅని అన్నారు. మాది అపవిత్రమయిన కలయిక కాదు. మాది సిద్ధాంతపరమయిన కలయిక. 1999లో జరిగిన ఎన్నికలముందు అక్కడ బి.జె.పి, ఉత్తర భారతదేశంలో మసీదులు పడగొడుతూ ఉంటే, మసీదులు పడగొడుతున్నారని 1998లో జరిగిన ఎన్నికల్లో తీవ్రంగా వారు విమర్శించారు. 1999 ఎన్నికలు కేవలం వారంతట వారుగా కాంగ్రెస్ పార్టీతో పోటీ చేస్తే మా పైన గెలవమనే ఒకే ఒక్కఉద్దేశ్యంతో ఆ రోజు వారు చేసుకున్న పొత్తు అవకాశవాదపొత్తా? మేము చేసుకున్న ఇది అవకాశవాద పొత్తా? వారు చేసుకుంటే చాలా గొప్పది, మంచిదని అనుకుంటారు. మేము పొత్తులు పెట్టుకుంటే ఇది తప్పు, అపవిత్రంఅని అంటారు. వారికి సిద్ధాంతం ఉందా, మాకు సిద్ధాంతం ఉందా? ఆ విషయం తమరే ఆలోచించండి. వారిది రెండు నాలుకల ధోరణి. మాది కాదు. ఆనాటి నుండి నేటి వరకూ ఈ దేశంలో లౌకికవాదం నిలబడాలనే మహాత్మాగాంధిగారిని కాంగ్రెస్‌పార్టీ కోల్పోయింది.

( అంతరాయం )

వారిని రన్నింగ్ కామెంటరీ ఆపమనండి. ఆ నాటి నుండి మహానాయకులని కాంగ్రెస్‌పార్టీ కోల్పోయింది. ఆ నాటి నుండి నేటి వరకూ సిద్ధాంతపరమయిన రాజీ ఏ ఒక్క రోజూ పడలేదు. గవర్నర్‌గారు ఏమన్నారంటే, ఈ శాసనసభకు ఎన్నికయిన వారు ఏ కొంచెమయినా ప్రజలయొక్క ఆలోచనా విధానానికి దూరమయితే ప్రజలయొక్క ఇబ్బందులు పట్టించుకోకపోతే, ఎన్నికల్లో ఓడిపోయినవారికి, ఎన్నికల్లో గెలిచిన మాకు కూడా చెప్పారు. He has given a word of warning to us. వారు క్యాటగ్యారికల్‌గా చెప్పడం జరిగింది. ఇదేదో వారికే పర్టిక్యులర్‌గా చెబుతున్నారని అనుకోకుండా మీకు కూడా చెబుతున్నామని అన్నారు. ప్రజలు ఎందుకు ఓటు వేశారన్న విషయం కొంచెమయినా క్షణమయినా ఆలోచించాలని అన్నారు. ఈ విషయాన్ని

మానవతతో మనవి చేస్తున్నా ను. ప్రజలు మాకు ఇచ్చిన తీర్పు అటువంటిది. ఎందుకు తీర్పు ఇచ్చారు, వారి ఆలోచనలు, ఆశలు ఏమిటో మేము మేల్కొని ఉన్నా కూడా క్షణం కూడా మరచిపోమని మనవిచేస్తున్నాను.

మా ఆలోచనా విధానం పూర్తిగా నూటికి నూరు పాళ్లు సామాన్య ప్రజలు, బీద ప్రజలు, సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాల వారికి, బలహీన వర్గాల వారికి ఆర్థిక సాంఘిక, సామాజిక న్యాయం కోసం రైతాంగానికి ప్రయోజనాల కోసం ప్రతీ క్షణం ఆలోచన చేస్తాముతప్ప మరొకటి కాదు. ఆ విధంగా ఆలోచించి చేయాలితప్ప కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు భారతదేశం వెలిగిపోతోంది లేక ఆంధ్రప్రదేశ్ వెలిగిపోతుందిఅంటూ, అంతా బాగా ఉంది,బాగుందిఅనే ఆలోచన కల్పిస్తే, మీడియా ద్వారానో, పబ్లిసిటి ద్వారానో, ప్రాపగాండ ద్వారానో మరే విధంగాఅయినా జనాన్ని ఊదరకొడితే జనాభా నమ్మే పరిస్థితిలో లేరు. ఫీల్ గుడ్ అంటే లాభం లేదు. నిజంగా గుడ్‌గా ఉండాలి. నిజమయిన మేలు జరిగేదిలా ఉండాలి. అది జరిగిందా లేదా అనేదే వారు చెప్పాలి.

మొత్తం మీద గడచిన 9 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారిని ఈ రోజు మేము అధికారంలోకి వచ్చామని వారిని పూర్తిగా మరచిపోవడానికి వీలు లేదు. వారు చేసిన మంచి పనులు ఏ కొంచెమూ లేవని చెప్పి అనుకోవడానికి వీలు లేదు. కొన్నయినా మంచి పనులు చేశారు. ఆ మంచి పనులు తప్పకుండా మనం గుర్తుపెట్టుకోవాలి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ నుండి హైటెక్ సిటి వరకూ, హైటెక్ సిటి నుండి సెక్రటేరియట్ వరకూ, సెక్రటేరియట్ నుండి ఎయిర్‌పోర్ట్ వరకూ మధ్యలో ఐదు స్టార్ హోటల్స్‌కి కూడా మంచి రోడ్లు వేశారు. మంచి పార్కులు కట్టారు. ఫ్లై ఓవర్‌లు నిర్మించారు. బాగా మంచిగా లైటింగ్ ఏర్పాటు చేశారు. ఎవరయినా ఇతర దేశాల నుండి ఇక్కడికి వస్తే ఆహా హైదరాబాద్ ఎంత సుందర నందనవనంఅని చెబుతున్నారు. 14 Sq.mts of Hyderabad, I am not talking about old city or any other slum areas in Hyderabad. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , హైదరాబాద్‌లో ఉన్న ఆ ప్రాంతాలు చాలా చక్కగా అభివృద్ధి చెందినాయి. దాని గురించి చంద్రబాబునాయుడుగారికి బాగా ధన్యవాదాలు తెలుపుతాము. ఆయన్ని పొగడుతాము 14 చ.కీ.మీ. బాగా అభివృద్ధి పరచారని చెబుతాము.

ఉ.9.10

అటువంటి అభివృద్ధి రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాల్లో శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు, అదిలాబాద్ నుండి అనంతపూర్ వరకు చేసే ప్రయత్నం మేము చేయాలి. అలా చేయడానికి ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొంటామన్న ధృడతరమైన నమ్మకం, విశ్వాసంతో పనిచేస్తున్నాము.

కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఒక కార్యకర్తగా, ప్రజాప్రతినిధిగా మీ ముందు నిలబడడానికి నేను గర్విస్తున్నాను. 119 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నో రకాల ఒడిదుడుకులను చూసింది. కాంగ్రెస్ పార్టీ స్థాపించిన రోజున కానీ, కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర భారతోద్యమం నడిపిన ఏ ఒక్క రోజునైనా, కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అధికారంలోకి రావాలన్న ఆశతో స్వాతంత్ర్యోద్యమం నడపలేదు. నాటి నుండి నేటి వరకు త్యాగాల బాటలో కాంగ్రెస్ నాయకులు పయనించారు. మహాత్మాగాంధీ చూపిన బాటలోనే మా నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు పయనిస్తున్నారు. అలనాడు, శ్రీ రామచంద్రుడు సీత గురించి ఎవరో ఏదో ఒక్క మాట మాట్లాడితే, ఆమెను బయట పెట్టడం జరిగింది. ఒక చిన్న విమర్శ వస్తేనే రాముడు ఆ విధంగా చేయడం జరిగింది. లౌకిక వాద నినాదంతో, ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా, ఏన్నో రకాలుగా కృషి చేసి శ్రీ మతి సోనియాగాంధీ గారు, అధికార పీఠానికి చేరువగా ఉన్న రోజున, ఆమే ప్రధాని పదవి చేపట్టాలని, కాంగ్రెస్ పార్టీ వారు, కమ్యూనిస్ట్ పార్టీ వారు, శరద్‌పవార్ పార్టీ వారు అంతా ముక్త కంఠంతో కోరినప్పటికీ, గాంధీ గారు

చూపిన బాటనే, శ్రీమతి సోనియా గాంధీ మార్గదర్శకంగా తీసుకొని పదవిని త్యజించారు. ఈ ఘనకీర్తి కాంగ్రెస్ పార్టీది కాదంటారా?

( అంతరాయం )

నేను ఇంకొకరి గురించి మాట్లాడడం లేదు. మేము చేసిన త్యాగాల గురించి చెపుతున్నాము. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహాత్మాగాంధీ ఏ ఒక్క రోజునా పొరపాటు ఆలోచన చేయలేదు. అధికారం గురించో, మరో కారణం చేతనో ఈ స్వాతంత్ర్యం పోరాటం చేయలేదు. భారత దేశంలో దారిద్ర్యం, అంటరాని తనం పూర్తిగా పోవాలని, ప్రతి ఒక్కరు చదువు నేర్చుకోవాలని, దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రజలను బ్రిటీష్ వారి విశృంఖల సంకెళ్ల నుండి తప్పించాలని, మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలని స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. ఆటువంటి పార్టీకి సంబంధించిన ప్రతినిధిగా ఈ రోజు నేను నిలబడినందుకు గర్విస్తున్నాను. 1947వ సంవత్సరంలో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, దేశంలో ఉన్న పరిస్థితులు ఏమిటి? వనరులు ఏమిటి? ఒక్క రోడ్డైనా సక్రమంగా ఉందా? కరెంటు ఎక్కడైనా ఉందా? బెంగాల్, ఆంధ్ర ప్రదేశ్‌లలో కరువు వస్తే, మానవ శవాలు రోడ్డుపై కుప్పలుగా పడ్డ ప్పుడు.... నేను చూడలేదు. నేను స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పుట్టాను. చదివాము, విన్నాము. అటువంటి రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రణాళికా బద్ధమైన అబివృద్ధిని సాధిస్తూ, ప్రతి విషయంలో అభివృద్ధి పథంలో ఏ విధంగా ముందుకుపోయామో ఒకసారి ఆలోచించండి. పండిట్ జవహర్‌లాల్ నెహూ గారు మంచి విజన్‌తో, భావితరాల ప్రజల గురించి ఆలోచన చేసి పంచవర్ష ప్రణాళికలను రూపొందించారు. పరిశ్రమల గురించి ఆలోచించారు. ప్రాజెక్టులు కట్టారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి, ఆయన మాట్లాడిన మాటలను ఒకసారి గుర్తు తెచ్చుకొందాం. నేటి కాలంలో ఈ ప్రాజెక్టులు 'ఆధునిక దేవాలయాలు' అన్నారు. అటువంటి మోడ్రన్ టెంపుల్స్‌ని నిర్మించి, దేశ ప్రగతి సాధించాలని , అప్పుడే ప్రజలకు అన్నిరకాల మేలు జరుగుతుందని అన్నారు. ఆ విధంగా ముందుకు వెళ్లారు. గత పాతిక సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అనేక బడుదుడుకులను తట్టుకొని అటామిక్ ఎనర్జి లో పురోగతి సాధించాము. అంతరీక్షంలోకి వ్యోమగాములను పంపించాము. స్వాతంత్ర్యం రాక పూర్వం బ్లేడ్‌ని కూడా ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఉండేది. We have become the second largest industrial producing country just within a span of 25-30 years. అధ్యక్షా, 1956వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డది. మద్రాస్ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు, తెలంగాణా నిజాం ప్రభుత్వంలో, నిజాం రాజ్యంలోని వెనుకబడిన ప్రాంతాలు కలిపి ఒక ప్ర త్యేకమైన రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే, ఆనాడు గోదావరి, కృష్ణా డెల్టా అభివృద్ధి పది లక్షల ఎకరాల కంటే తక్కువగా ఉంది. ఈ ప్రాంతమే అంతో ఇంతో అభివృద్ధి చెందిన ప్రాంతంగా ఉండేది. మిగిలిన రాష్ట్ర మంతా ఎన్నెన్నో ఇబ్బందులతో ఉండేది. ఆంధ్ర ప్రదేశ్ చరిత్రను గమనిస్తే, 1956 నుండి 1982 వ సంవత్సరం వరకు మొదటి 26 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. తరువాత 22 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. మధ్యలో 5 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉంది. మరో రకంగా విశ్లేషించుకొంటే, మొదటి 38 సంవత్సరాలు కాంగ్రెస్ ప్లస్ రామారావు గారి పరిపాలన, ఈ పది సంవత్సరాలు, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ పరిపాలన. ఏ విధంగా విశ్లేషించుకున్నా, మొదటి 26 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రతి విషయంలో అభివృద్ధి చెందాము. తలసరి ఆదాయం విషయంలోనైతే నేమి, రాష్ట్రం యొక్క స్థూల జాతీయోత్పత్తిలో నైతేనేమి, మానవ వనరుల విషయంలో, ఏ విధంగా ప్రతి ఒక్కరం ముందుకు వెళ్లామో మీకందరకూ తెలుసు. ప్రజల కనీస అవసరాలు తీర్చే విషయంలొ నైతేనేమి, ఆర్థిక స్థితిగతులు బాగా మెరుగయ్యే పరిస్థితుల్లో నైతేనేమి, ప్రతి విషయంలో మొదటి 26 సంవత్సరాలు పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఎన్ని రకాల అభివృద్ధి జరిగిందో మీరే ఆలోచించండి. తుంగభద్ర, నాగార్జున సాగర్ , శ్రీశైలం, పోచంపాడు, ఎగువ, దిగువ సీలేరు ప్రాజెక్టులు నిర్మించాం. గోదావరి బ్యారేజీ పునర్నిర్మాణం వంటి అనేక పనులను చేశాము. ఇవన్నీ మీకు తెలియనివి కావు. ప్రాజెక్టుల అవసరాలు రాష్ట్ర ప్రజలకు పూర్తిగా ఉన్నాయని, చాలా గట్టిగా గమనించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలేఅని తెలియజేస్తున్నాను. ఆ విధంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాము. 1956లో వంద మేగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఉండగా, ఈ రోజు 90వ దశకంలో, ఆరు వేల మేగావాట్లకు వచ్చింది. ప్రతి చోట కరెంటు ఉత్పత్తులు పెరిగాయి. కాబట్టి,

ప్రాజెక్టులు కట్టిన ప్రాంతంల్లో, అప్ల్యాండ్ ఏరియాల్లో, మెట్ట ప్రాంతాల్లో కావలసినంత కరెంటు ఇవ్వగలిగి, రైతాంగానికి బావులు, బోర్లకు కరెంటు తీసుకోడానికి అవకాశం ఇచ్చి, ప్రాజెక్టుల ప్రాంతాల్లోనే కాకుండా, బావుల ద్వారా, బోర్ల ద్వారా అధిక ఉత్పత్తి సాధించే ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ చేసింది. మొత్తం మీద, ఇరిగేషన్ గురించి ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడమే కాకుండా ఒక్కో ఎకరానికి ఎంతెంత ప్రొడక్టివిటీ పెరిగింది ప్రత్యేకంగా గమనించింది. రైతాంగం ఊరికే ఎకరాలు ఎక్కువగా తీసుకోవడం కాదు, మరిన్ని ఎకరాలు సాగునీటి ఏర్పాటు చేసుకోవడం, ప్రతి ఎకరంలో వచ్చే ఉత్పత్తి విషయమై కూడా శ్రద్ధగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గమనించాయి.

ఉ.9.20

ఆ రోజు అంటే 1956 సంవత్సరంలో బియ్యం ఉత్పత్తి పెర్ హెక్టార్ 917 కె.జిలు ఉన్నది . అది 1995 సంవత్సరం వచ్చేసరికి, అంటే ప్రస్తుతం గడచిన 9 సంవత్సరాల తమరి పరిపాలన కంటె ముందు హెక్టార్‌కు బియ్యం ఉత్పత్తి 917 కె.జిలు . ఇప్పుడు పెర్ హెక్టార్ 2,812 కె.జిల ప్రొడక్టివిటీ ఉంది. ఆ విధంగా ఎక్కువ ఎకరాలలో ప్రొడక్టివిటీని పెంచడమే కాకుండా సేద్యపు నీటి వసతులను కూడా కాంగ్రెస్ పార్టీ పెంచడం జరిగింది. ఆ విధంగా ఒకొక్క ఎకరంలో ప్రొడక్టివిటీని ఎక్కువ చేసే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ చాలా చక్కగా చేయగలిగింది .

ఇక పరిశ్రమలకు వస్తే, ప్రభుత్వం రంగంలో ఎన్నెన్నో పరిశ్రమలు వచ్చాయి. B.H.E.L, H.M.T, H.A.L, I.D.P.L, H.C.L, E.C.I.L, B.H.P.V, , మిధానీ, B.D.L, వైజాగ్ స్టీల్ ప్లాంట్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, N.F.C., B.E.M.L., B.E.L. -- మేము ఆ ఫ్యాక్టరీలను తీసుకు వస్తే , మీరు వాటన్నిటినీ మూసి వేసే, అమ్మేవేసే కార్యక్రమాలలో ఉన్నారు. ఇన్ని రకాలుగా మేము ఫ్యాక్టరీలు పెట్టి, వాటి ద్వారా ఎంతో మందికి ఉద్యోగావకాశాలు కల్పించాము. కేవలం కొత్త పరిశ్రమలు పెట్టడమే కాదు ఆ పరిశ్రమలు ముందుకు పోవాలంటే, అంతేకాదు మొత్తం మీద రాష్ట్రం , దేశం ప్రగతి పథంలో ముందుకు పోవాలంటే రీసెర్చి డెవెలప్‌మెంట్ చాలా ఎక్కువ అవసరమని తలచి రీసెర్చ్ డెవెలప్‌మెంట్ ల్యాబొరేటరీస్ లైక్ CCMB, DRDL, DLRL, DMRL, NIN, NRSI, NGRI, IICT, శ్రీహరికోట శాటిలైట్ లాంచింగ్ ప్లాంట్, ఇక్రిసాట్ ఇంకా ఎన్నెన్నో రకాలుగా ఇంపార్టెంట్ నాలెడ్జ్ హబ్స్ .. All these have come during the regime of congress party. ఒకటి చెప్పండి ఒక్కటి కాదని చెప్పమనండి. ఇంతే కాదు స్థానిక పారిశ్రామిక వేత్తలను తయారు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి APIDC , SFC లాంటి సంస్థలను స్థాపించి స్థానిక పారిశ్రామిక వేత్తలకు ఎంటర్‌ప్రెన్యుయర్స్ కెపాసిటీ పెంపొందించేలా చేసి , వారిని పరిశ్రమలు స్థాపించే విషయంలో ముందుకు తీసుకు వచ్చాము. కాబట్టి ఈవేళ ఆంధ్ర ప్రదేశ్ has become pharmaceutical capital of India. Andhra Pradesh has become largest cement producing state in the country.

అధ్యక్షా, కేవలం ఏవో కొన్ని వర్గాలకు మటుకే పరిమితంగా మేము చేయలేదు. వీలైనంతవరకు అందరికీ ప్రత్యేకమైన కార్యక్రమాలను చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులకు ప్రత్యేకమైన ఫైనాన్స్ కార్పొరేషన్స్ ఏర్పాటు చేసిన ఘనకీర్తి భారతదేశంలో కాంగ్రెసు పార్టీదే. మైనార్టీలకు, వెనుకబడిన వర్గాల వారికి ప్రత్యేకమైన సదుపాయాలు , ఫైనాన్స్ కార్పొరేషన్స్‌ను ఏర్పాటు చేసిన ఘన కీర్తి కాంగ్రెస్ పార్టీది. Empowerment of all these sections -- షెడ్యూల్డ్ కులాలు, తరగతులు, వెనుకబడిన కులాలు, తరగతులు అలాగే మైనార్టీలకు ప్రత్యేకమైన ఫైనాన్స్ కార్పొరేషన్స్‌ను ఏర్పరచినది కాంగ్రెసు పార్టీయే. ఆ విధంగా కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని ఆర్థికంగా ముందుకు తీసుకు రావాలని ప్రత్యేకమైన కార్పొరేషన్సు ఏర్పాటు చేసి ముందుకు తీసుకువచ్చింది. ఆ ఘనకీర్తి కాంగ్రెసు పార్టీది కాదా అని అడుగుతున్నాను. వాళ్లంతా మన కళ్ల ముందు కనపడుతున్నారు. ఈ నాడు రూ. 100 కోట్లు కలిగిన పరిశ్రమలు ఉన్న పారిశ్రామిక వేత్తలు చాలా మంది షెడ్యూల్ కులాలు,తరగతులకు చెందిన పారిశ్రామిక వేత్తలు ఉన్నారు. ఎన్నో రకాలుగా ఆలోచనలు చేసి అందరికీ ప్రత్యేకమైన

సదుపాయాలు కల్పించి ప్రత్యేకమైన కార్పొరేషన్స్‌ను ఏర్పాటు చేసి వారిని ముందుకు తీసుకు వచ్చిన ఘన కీర్తి కాంగ్రెస్ పార్టీది కాదా అని ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, ప్రతి విషయంలోనూ ఎంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగింది ఆ రోజున. 80-90వ దశకంలో 1990వ సంవత్సరం వరకూ చూసినా, జాతీయ సగటు కంటే ఆంధ్రప్రదేశ్‌లో గ్రోత్ రేటు బాగా ఎక్కువ ఉంది. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఎన్‌టైసిస్‌లో మానవ వనరుల యొక్క అవకాశాలు ఏ మేరకు ఉన్నాయని ఒక అభివృద్ధి సూచికలో చూసినట్లైతే మనకు తెలుస్తుంది. ఆ అభివృద్ధి సూచిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ 25 రాష్ట్రాలలో 9వ స్థానంలో ఉంది 1990 వరకూ. 1975-85 పీరియడ్‌లో 10 సంవత్సరాల పీరియడ్‌లో పెద్ద ఎత్తున పారిశ్రామికీ కరణ జరిగితే ఆ రోజు హెచ్‌టి కనెక్షన్సు 12.5 శాతం పెరిగింది ఆ దశకం మొత్తం మీద. హితేన్ భయ్యా కమిటీ రిపోర్టులో ఉంది. ఎప్పుడైనా ఈ సూచికల గురించి రామకృష్ణుడు గారు చెబుతూ వుంటారు. వారు స్పెషలిస్టు వీటిల్లో. 2-3-4 సంవత్సరాలు నెగిటివ్ గ్రోత్ ఉంటే, దాని తర్వాత 2 సంవత్సరాలు పాజిటివ్ గ్రోత్ వస్తే ఆ పాజిటివ్ గ్రోత్ గురించి ప్రాజెక్టు చేసి, నెగెటివ్ గ్రోత్ మరిచిపోయి, ఈ సంవత్సరం 12 శాతం, 15 శాతం పెరిగిందని చెప్పారు గడచిన 5 సంవత్సరాలలో. 75 నుంచి 85 వరకూ పూర్తిగా ఒక దశకం హెచ్‌టి కనెక్షన్సులో పెరుగుదల 12 శాతం ఉంది.

ఇక ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి, ఆలోచన చేస్తే 1956 నుంచి 94వ సంవత్సరం వరకూ ఎన్‌టి రామారావు గారి పరిపాలన తర్వాత కాంగ్రెసు పార్టీ పరిపాలన కలిపితే ఆ 38 సంవత్సరాలలో రూ.58 వేల కోట్ల రెవెన్యూ నుంచి ఆదాయం వస్తే ఆ 38 సంవత్సరాలలో ఎప్పుడూ కూడా ఆర్థిక లోటు లేదు. రూ.128 కోట్ల సర్‌ప్లస్ నిధులున్నాయి. ఆ రోజు 1994వ సంవత్సరం వరకూ కూడా లెక్క తీసుకుంటే, రూ.16 వేల కోట్ల అప్పులు తీసుకుంటే, అప్పుల కంటే ఆస్తులు ఎక్కువ ఉన్నాయి. ఎసెట్స్, లయబిలిటీస్ రేషియో 1994వ సంవత్సరంలో చూస్తే, ఎసెట్స్ 1.01 ఉండగా, లయబిలిటీస్ 1 ఉంది.

అధ్యక్షా, నిన్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, ఆయన గారు 1994 వరకూ అధికారంలోకి వచ్చేసరికి వారు గాని, వారి పార్టీ గాని, రాష్ట్రం ఆర్థికంగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉందన్నారు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి అనే లెవెల్లో మాట్లాడేరు. కాని ఆ రోజు రాష్ట్రానికి సంబంధించినంత వరకూ మిగులు ఉంది. రూ.238 కోట్లు ఆ సంవత్సరం మిగులు ఉంది. మరి నిజంగా అంత మంచిగా, చాలా చక్కగా ఉన్న ఆర్థిక వ్యవస్థ ఆయన గారికి హెరిటేజ్‌గా వచ్చింది. నిజానికి ప్రతి విషయంలో ఆంధ్రప్రదేశ్ చాలా గొప్పగా ఉంది. న్యాచురల్ రిసోర్సెస్ తీసుకుంటే ఇంత మంచి రెవెన్యూ జనరేట్ చేయగలిగిన రాష్ట్రం ఇంత అన్యాయం అయిపోతుందని అనుకుంటే బాధ కలుగుతుంది. బొగ్గు రిసోర్సెస్ కావలసినంత ఉంది. న్యాచురల్ గ్యాస్ బాంబే కంటే ఎక్కువ వస్తోంది. గడచిన 25 సంవత్సరాలుగా మనకు లభ్యమైన న్యాచురల్ గ్యాస్ బాంబే హై కంటే ఎక్కువ ఉన్నట్లు మనం చూస్తున్నాము. వింటున్నాము. కాని ఇన్ని సహజ వనరులు ఉన్న రాష్ట్రం గడచిన 9-10 సంవత్సరాల తెలుగుదేశం పరిపాలనలో ఎన్నెన్ని రకాలుగా ఇబ్బందులు పడిందో ఆలోచించండి. కేవలం పబ్లిసిటీ వల్ల, ప్రోపగాండా వల్ల, లాబీలు చేయడం వల్ల ఎక్కువ అభివృద్ధి సాధిస్తామని వారు అనుకున్నారు గానీ, నిజంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఏ ఒక్క రోజూ కూడా వారు చేయలేదు.

అధ్యక్షా, ఇంతకు ముందు చెప్పినట్లు, గడచిన 1994వ సంవత్సరం వరకూ మొదటి 38 సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వానికి. రూ.58 వేల కోట్ల ఆదాయం వచ్చింది.
ఉ.9.30

రాష్ట్ర ప్రభుత్వానికి 1994 సంవత్సరానికి ముందు మొదటి 38 సంవత్సరాలలో58వేల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది. అంటే సగటున సంవత్సరానికి 1500 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. రాష్ట్రానికి గడచిన 10 సంవత్సరాలలో

1,66,667 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది. ఎక్కడ నుంచి వచ్చింది ఈ ఆదాయం అంటే రాష్ట్ర ప్రజలు కడుతున్న పన్నులు. అప్పుడు సంపూర్ణ మద్యపాన నిషేధం, లేకపోతే రెండు రూపాయలకు కిలో బియ్యం కొనసాగించాలి, హార్స్ పవర్‌కు 50 రూపాయలు విద్యుత్ మా విధి, విధానం, సిద్ధాంతం అని ఎన్నికలు అయిపోయిన తరువాత సంవత్సరం రోజులు తిరగకుండానే రాష్ట్ర ప్రభుత్వం ఖజానా చాలా లోటుగా వుంది, డొల్ల పోయింది ఇబ్బందులు పడుతున్నామని 1995 సంవత్సరంలో ఒకేసారి 3 వేల కోట్ల రూపాయలు పన్నులు వేశారు. మీకు గుర్తువుండే వుంటుంది అధ్యక్షా, సేల్సు ట్యాక్సి, మరొకటి ఇష్టం వచ్చినట్లు పెంచారు. పెట్రోల్, డీజల్ ధరలు పెంచారు. మిగిలిన రాష్ట్రాల కంటే ఇక్కడ పన్నులు ఎక్కువ ఉన్నాయి. ప్రతి విషయంలోను రేట్లు పెంచి 3 వేల కోట్ల రూపాయలు పన్నులు వేశారు. రాష్ట్రంలో ఈ పథకాలు కొనసాగించాలి రెండు రూపాయలకు కిలో బియ్యం, సంపూర్ణ మధ్యపాన నిషేధం, రైతాంగానికి హార్సు పవర్‌కు 50 రూపాయలు చొప్పున విధానాన్ని కొనసాగించాలని మూడు వేల కోట్ల రూపాయలు పన్నులు వేశారు. ఆ పన్నులు వేసిన సంవత్సరం రోజులు తిరగకుండానే ఈ మూడు ప్రాదాన్యతా విధానాలను తుంగలో తొక్కారు. బియ్యం రేటు పెంచారు, కరెంటు రేటు పెంచారు, మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిగా తుంగలోతొక్కారు. ఆ రోజు ఏమో భర్త త్రాగి వస్తే అన్నం పెట్టవద్దు అన్నారు. సోదరీ నీ భర్త త్రాగకుండా ఇంటికి వస్తే అన్నం పెట్టవద్దు అని ఈ మధ్య కాలంలో మొదలు పెట్టారు. టార్గెట్ పూర్తి కావాలన్నారు. ఈ విధంగా గడచిన 10 సంవత్సరాలలో సగటున సంవత్సరానికి 16,600 కోట్లరూపాయలు ఆదాయం వచ్చింది. అంతకు ముందున్న 38 సంవత్సరాలలో 1500 కోట్ల రూపాయలు ఆదాయం వస్తే ఈ 10 సంవత్సరాలలో16 వేల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది. అంతకు ముందు 38 సంవత్సరాలలో రెవెన్యూ మిగులు వుంటే ఇప్పుడేమో ప్రతి సంవత్సరం సగటున 2,200 కోట్ల రూపాయలు రెవెన్యూ డెఫిసెట్ వచ్చింది. ఆఖరికి వడ్డీ కట్టడం కోసం అప్పులు తీసుకొచ్చే పరిస్థితి వచ్చింది. ప్రతి సంవత్సరం 7 వేల కోట్లరూపాయలు వడ్డీలు కట్టవలసి వస్తే దాని కోసం అప్పులు తీసుకొనే వచ్చే పరిస్థితి వుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దగ్గర వసూలు చేసిన 16 వేల కోట్ల రూపాయలు చాలాక గడచిన 10 సంవత్సరాలలో కొత్తగా 46 వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొని వచ్చారు. ఆ 46 వేల కోట్ల రూపాయలలలో ఎంతమటుకు ఆస్థులు పెంచారు. తీసుకొనివచ్చిన అప్పుమేరకైనా ఆస్థులు పెరిగింది కాదు. 46 వేల కోట్ల రూపాయలు అప్పు అయితే తీసుకొని ఆస్థులు పెరిగింది మటుకు 16,368 కోట్ల రూపాయలు, మిగిలింది అంతా ఎక్కడకు పోయింది. ఇంత పెద్ద ఎత్తున అప్పులు తీసుకొని ప్రభుత్వ రంగంలో ఒక కొత్త పరిశ్రమ వచ్చిందా? ఒక ప్రాజెక్టు పూర్తి చేయించగలిగారా? రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలనుమటుకు చాలా చక్కగా సమర్దవంతంగా మూసి వేయించారు. 1993-94 నుంచి 2003-04వరకు మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో మన పెరుగుదల రేటు 5.56 శాతం వుంటే జాతీయ సగటు ఏమో 6.84 శాతం వుంది, కాదని చెప్పండి. జాతీయ సగటు కంటే అన్యాయమైన పరిస్థితిలో ఉన్నాము. ఆంధ్రప్రదేశ్ బెస్టు డెస్టినేషన్ అంటారు. పారిశ్రామికవేత్తలు ఇక్కడకు వచ్చివేస్తున్నారు అంటారు కాని పారిశ్రామిక ప్రగతి మటుకు జాతీయ సగటు 6 శాతం వుంటే ఇక్కడ 5 శాతం వుంది. ఎంతఎంతోమంది నిరుద్యోగులు ప్రతి సంవత్సరం టెక్నికల్ కాలేజిలలో చదువు పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, మరొకటో పూర్తి చేసుకొని వస్తున్నారు. 1983-94వరకు రాష్ట్రంలో ఎంప్లాయిమెంటు గ్రోత్ రేటు 2.4 శాతం వుంటే 1994-2004 దశకంలో తెలుగుదేశం పార్టీ పరిపాలనలో 1.1 శాతం వచ్చిన విషయం కాదనిగల్గుతారా మీరు. ఇది నేను చెప్పిన విషయం కాదు కేంద్రంలో అధికారంలో ఎన్‌డిఎ ప్రభుత్వం, మీరు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన నివేదకలు చెప్పిన విషయమే చెప్పాను. మహిళలకు సంబంధించిన సాధికారత గురించి ప్రతిరోజు మాట్లాడే ప్రస్తుత ప్రతిపక్షనాయకుడు, ఆ రోజు ముఖ్యమంత్రి మహిళల సాదకారితలో 1983-94 మధ్యలో మహిళల ఎంప్లాయిమెంటు గ్రోత్ రేటు 2.7 శాతం వుంటే 1994-2000లో కేవలం .3 శాతం మాత్రమే మీరు కాదనగలరా? 2.7 శాతం ఎక్కడ .3 శాతం ఎక్కడ, పోనీ ఇంతకు ముందు చాలాసార్లు ఈ స్థానం నుంచి చెప్పారు ఆయన, మీకు అభివృద్ధి కనపడదు మేము తీసుకొచ్చిన అప్పులు, అంతా చదువులలో వాడుతున్నాము, వైద్య రంగంలో వాడుతున్నాము, సగటు మానవునియొక్క జీవన ప్రమాణాలు స్థితిగతులు మేలు చేస్తున్నామని చెప్పి చాలా సార్లు అన్నారు. 1990 సంవత్సరంలో జాతీయ మానవవనరులు ఇండెక్స్ ప్రకారం మనం 9వ స్థానంలో వుంటే 2000 సంవత్సరానికి అది 10 స్థానానికి పడిపోయింది,

దానికి కారణాలు చెప్పండి, ప్రతిపక్షనాయకుడు చంద్రబాబునాయుడు గారు. మీరు ముఖ్యమంత్రిగా ఉండగా ఏ విషయంలో అభివృద్ధి చెందారో చెప్పగల్గుతారా?
ఉ.9.40

1980 నుండి 1991 సంవత్సరం వరకు రాష్ట్ర జి.డి.పి. 6.3% ఉంటే అది తరువాత కాలంలో, మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 5.6%కు వచ్చింది. 10వ ప్రణాళికా డాక్యుమెంట్ ప్రకారం జి.ఎస్.డి.పి. గ్రోత్ రేటు 1993, 1999 సంవత్సరాల మధ్య 4.9% as against national level average of 6.8%. ఇది ప్లానింగ్ కమిషన్ డాక్యుమెంట్ ప్రకారం చెబుతున్నది. అదే పీరియడ్‌లో మిగిలిన రాష్ట్రాలతో కంపేర్ చేసుకుంటే కర్ణాటక 8.2%, గుజరాత్ 8%, మహారాష్ట్ర 7.1%, రాజస్తాన్ 7.7%, వెస్ట్‌బెంగాల్ 6.8%, తమిళనాడు 6.8%. తమరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్రం కంటే మిగిలిన అన్ని రాష్ట్రాల జి.ఎస్.డి.పి. గ్రోత్ రేటు ఎక్కువగా ఉన్నది. ఎప్పుడు చూసినా we are show-casing Andhra Pradesh. అమెరికాలో రోడ్ షోలు పెడుతున్నారు, యూరప్‌లో రోడ్ షోలు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతి విపరీతంగా వచ్చేస్తోందని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు 10, 12 సార్లు విదేశీ పర్యటనలు చేశారు. వచ్చిన ప్రతిసారి మమ్మల్ని ఊదరగొట్టేవారు. ఆంధ్రప్రదేశ్ భూతల స్వర్గం అవుతోందని అనేవారు, విజన్ 2020 అనేవారు. దానిగురించి నేను చెప్పనుగాని విజన్ 2020 టార్గెట్ ప్రకారం 1997 నుండి 2005 సంవత్సరం వరకు రూ.4,00,000 కోట్ల పెట్టుబడులు రావాలి. ఇప్పటివరకు దాంట్లో ఎంతమేరకు పెట్టుబడులు రాబట్టగలిగారు? ''ఓంకార పరివృత్తం విశ్వం, సంకల్ప పరివృత్తం దృశ్యం'' అన్నారు. మీకు కేవలం ప్రజలను మోసగించే ఆలోచనలు తప్ప నిజాన్ని మాట్లాడే ఆలోచనలు ఎప్పుడూ రావని సవినయంగా మనవిచేస్తున్నాను. నాకైతే విమర్శించాలని లేదు. కాని ప్రజలకు వాస్తవాలను తెలియచేయాలి. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను విమర్శించి ఉంటానుగాని ఇప్పుడైతే I am limiting myself to the facts. ఉన్న విషయాలు చెబుతున్నాను. గడచిన 10 సంవత్సరాలుగా రాష్ట్ర పరిస్థితి ఏవిధంగా దిగజారిపోయిందో చెబుతున్నాను.

మీరు ముఖ్యమంత్రిగా ఉండగా సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్‌గురించి ప్రతిరోజు చెప్పేవారు. 1996-97 వరకు రాష్ట్రం సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్‌లో 3వ స్థానంలో ఉండేది. తరువాత కాలంలో అది 5వ స్థానానికి దిగజారిపోయేట్లు చేసిన ఘనకీర్తి ఎవరిదని అడుగుతున్నాను. కర్ణాటక మనకంటే రూ.12,000 కోట్లు అదనంగా సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ చేస్తున్న విషయం కాదనగలరా? మొత్తం మీద భారతదేశం 2002-03 సంవత్సరంలో రూ.48,000 కోట్ల సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ చేస్తే అందులో 3,800 కోట్లు మాత్రమే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎక్స్‌పోర్ట్స్ జరిగిన విషయం కాదంటారా? కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆర్.టి.సి. లాభాల్లో నడిచింది. రూ.187 కోట్ల లాభాలలో ఆర్.టి.సి. ఉన్నది. ఎలక్ట్రిసిటి బోర్డ్ 1994 సంవత్సరం వరకు రూ.84 కోట్ల లాభాలలో ఉంది. అదేమి చోద్యమోగాని ఎలక్ట్రిసిటి బోర్డ్, ఆర్.టి.సి.లకు వందల, వేల కోట్ల రూపాయల నష్టం వచ్చింది. ఆర్.టి.సి.కి వందల, వేల కోట్లు నష్టం వస్తే ఎలక్ట్రిసిటి బోర్డ్‌కు రూ.12,000 కోట్లు నష్టం వచ్చింది. ఏడెనిమిదిసార్లు తీవ్రంగా రేట్లు పెంచారు. అదేమిటని అడిగితే మా నడ్డి విరగ్గొట్టారు, మమ్మల్ని బాదిపారేసారు. కాంగ్రెస్‌పార్టీ, కమ్యూనిస్ట్‌పార్టీ కార్యకర్తలు ముగ్గురు మీ తుపాకీ గుళ్లకు బలైపోయారు. ఇన్ని చేసినా రూ.12,000 కోట్ల నష్టం ఎందుకు వచ్చింది? సింగరేణి కాలరీస్ వారి పరిపాలనా కాలంలో లాభం వచ్చిందంట, దానికి గర్విస్తున్నామని అన్నారు. నేను మా అధికారులను ఎంక్వైరీ చేశాను. ''ఇదేమిటయ్యా, ఆర్.టి.సి. మరియు ఎలక్ట్రిసిటి బోర్డ్‌లకు ఇంత పెద్దయెత్తున నష్టాలు వచ్చాయి, సింగరేణి కాలరీస్‌కు ఇంత పెద్దయెత్తున లాభాలు వచ్చాయి. దీనికి కారణం ఏమిటి?'' అని మా అధికారులను అడిగితే, ''ఆయనగారు, అధికారంలో ఉండగా ఎప్పుడూ కూడా సింగరేణి కాలరీస్‌ను రెవ్యూ చేయలేదు, అందుకే లాభాలు వచ్చాయి'' అని చెప్పారు. లండన్, న్యూయార్క్, సింగపూర్‌లలో ఎక్కడ ఉన్నప్పటికీ ప్రతిరోజు ఎలక్ట్రిసిటి బోర్డ్‌ను రెవ్యూ చేసేవారు. ఏ ఫీడర్‌లో ఎంత కరెంట్ వస్తుంది, ఏ ఫీడర్‌లో షార్ట్ సప్లై ఉంది అనే విషయాన్ని ప్రతిరోజు ల్యాప్‌టాప్‌ద్వారా చెక్‌చేసుకోవటం, ఎలక్ట్రిసిటి బోర్డ్‌కు సంబధించిన అన్ని విషయాలను కూలంకషంగా, వివరంగా ప్రతిరోజూ ఊదరగొట్టేవారు. ఆవిధంగా ప్రతిరోజు ఎలక్ట్రిసిటి బోర్డ్‌ను రెవ్యూ చేశారు

కాబట్టే రూ.12,000 కోట్లు నష్టం వచ్చింది. సింగరేణి కాలరీస్‌లో కేంద్రప్రభుత్వానికి కూడా సగభాగం ఉంది కాబట్టి అది ఎందుకు రెవ్యూ చేయాలని అనుకున్నారో, ఏమో నాకు తెలియదుగాని అది మాత్రం వారు రెవ్యూ చేయలేదు, అది లాభాల్లో వచ్చింది.

కొన్ని మన కళ్లముందు మూతపడ్డాయి. చిత్తూరు డెయిరీకి విపరీతమైన నష్టాలు వస్తున్నాయట, ప్రక్కనే ఉన్న హెరిటేజ్ ప్లాంట్‌కు తీవ్రమైన లాభాలు వస్తున్నాయట. ఇదెక్కడి న్యాయం? చిత్తూరు డెయిరి గవర్నమెంట్ ఏర్పాటుచేసిన డెయిరి. గవర్నమెంట్ డెయిరీకి నష్టాలు ఎందుకు రావాలి, ప్రక్కనే ఉన్న హెరిటేజ్‌కు లాభాలు ఏవిధంగా వస్తున్నాయి? అవి కూడా మామూలు లాభాలు కావు. 5 సంవత్సరాల క్రితం రూ.2 కోట్లు, 4 సంవత్సరాల క్రితం రూ.4 కోట్లు, 3 సంవత్సరాల క్రితం రూ.8 కోట్లు, 2 సంవత్సరాల క్రితం రూ.16 కోట్లు లాభాలు వచ్చాయి. సంవత్సరం సంవత్సరం లాభాలు రెట్టింపు అవుతూ వస్తున్నాయి. అయితే చిత్తూరు డెయిరీకి మాత్రం విపరీతమైన నష్టాలు వస్తున్నాయి. ఇదెక్కడి న్యాయం?

గవర్నమెంట్‌కు చెందిన కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ అమ్ముడుపోయాయి. షుగర్ మిల్స్ అన్నీ తెగనమ్మారు. ఇదేమిటంటే Government will be a facilitator అని, ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేయకూడదని, పరిశ్రమలను నడిపే కార్యక్రమం ప్రభుత్వానిది కాదని చెప్పారు. ఈ అమ్మకాల విషయంలో ఎన్ని అక్రమాలు ఉన్నాయో చూడాలి. మేము విమర్శ కోసం విమర్శించటం లేదు.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, ................ (అంతరాయం)

MR. SPEAKER: Please take your seat. There is no personal allegation made against anybody.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ప్రభుత్వ ప్రాధాన్యతలు సరిగా లేవనేదే మా బాధ. రాష్ట్రంలో నూటికి 80% నుండి 85% వరకు పేద ప్రజలు ఉన్నారు. వ్యవసాయం మీదో, ఇతర చేతి పనుల మీదో ఆధారపడిన ఈ పేద ప్రజలయొక్క జీవన స్థితిగతులను మార్చాలనే ఆలోచన చేయాలి. దురదృష్టకరం ఏమంటే వ్యవసాయరంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారు. అందువలననే ఈ రాష్ట్రంలో ఇంత పెద్దయెత్తున ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఎన్నడూ లేనంతగా రాష్ట్ర ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులుపడుతున్నారు. ఎక్కడ చూసినా అవినీతి, ఆశ్రితపక్షపాతం, లంచగొండితనం. వారు పెట్టిన స్కీమ్స్ ఒక్కసారి చూడండి. జన్మభూమి, నీరు–మీరు, ఆదరణ, ముందడుగు, పనికి ఆహారం పథకం, రో ష్మీ , ఈ పథకాలు ఎవరికి మేలుచేశాయి?

డా. ఎన్. జనార్దనరెడ్డి: ప్రజలకు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ప్రజలకు మేలుచేస్తే మీరు అక్కడ ఎందుకు ఉండేవారు, మీరు అలా ఎందుకు ఉండేవారు నాయనా? ఆ పథకాలు ఎవరికి మేలు చేశాయో ప్రజలు చెప్పాలి. ప్రజలు ఎన్నుకున్న స్థానిక సంస్థలను పెద్దయెత్తున నిర్వీర్యం చేశారు. నోడల్ ఆఫీసర్స్‌ను పెట్టారు. స్థానిక సంస్థలకు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఇవ్వవలసిన డబ్బు ఇవ్వలేదు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దయనీయంగా తయారైనది. వైట్ కాలర్ అఫెన్సెస్ చెప్పనలవి కాదు. కోఆపరేటివ్ బ్యాంక్స్ స్కామ్, దొంగనోట్ల స్కామ్, స్టాంప్స్ స్కామ్ మొదలగు స్కామ్స్ ఒక్కటి కాదు. రైతాంగానికి కనీసం సరైన విత్తనాలు సరఫరా చేయలేకపోయారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందులు వచ్చాయి. ప్రతి విషయంలో స్కామ్‌లు పుట్టుకొచ్చాయి. అభివృద్ధి ఎక్కడ ఉంది?
ఉ. 9.50

అధ్యక్షా, వాళ్ల గవర్నమెంటులో మన రాష్ట్రంమహిళా ట్రాఫికింగ్‌లో అగ్రగామిగా వుంది. ఎయిడ్స్‌లో చాలా గొప్పగా వుంది. Sexually Transmitted Diseasesలో అగ్రగామిగా వుంది. కొందరైతే బాగు పడ్డారు కాని సామాన్య ప్రజలు ప్రతి విషయంలోనూ అనేక ఇబ్బందులు పడ్డారు. వారి జీవన స్థితి గతులు పూర్తిగా మారిపోయాయి. తీవ్రవాదం మరింతగాపెరిగింది. ఎంతగాపెరిగిందంటే అంటే ఆనాటి ముఖ్యమంత్రిపైనే దాడి జరిగేంత వరకు తీవ్రవాదంపెరిగిపోయింది . ఇలాంటి విషయాలను మేముబాధ్యతాయుతమైన ప్రధాన ప్రతిపక్షంగా ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా, ఇదే అసెంబ్లీలో గొంతు చించుకొని అరిచినా మమ్మల్ని అసెంబ్లీ నుండి గెంటివేసే కార్యక్రమాలు, సస్పెండ్ చేసే కార్యక్రమాలు చేశారు తప్ప వాటిని తగ్గించే కార్యక్రమాలు మాత్రం చేపట్ట లేదు. అలాంటి విషయాల పట్ల ఆ నాటి ప్రభుత్వం కనీసం ఆలోచించే పరిస్థితిలో కూడా లేదు. గడచిన తొమ్మిది/పది సంవత్సరాలుగా మేము ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాన్ని ఒప్పించే విషయంలో సఫలీకృతం కాలేకపోయినా మాకృషిని ప్రజలు గుర్తించారు, మా పార్టీ పట్ల ప్రజలు సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. కాబట్టి వారికి చేతులు జోడించి నమస్కరిస్తున్నాను. ప్రజలు మా పట్ల, మా పార్టీ పట్ల వుంచిన విశ్వాసాన్ని కాపాడుకుంటామని సవినయంగా మనవి చేస్తున్నాను. అందుకే ఈ ప్రభుత్వానికిఎన్ని రకాల ఇబ్బందులున్నా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కష్టాలను గుర్తించివారిని వాటి నుండి బయటపడడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటుంది. అందుకనే సామాన్య, బీద ప్రజల జీవనస్థితిగతులు మారాలని, వాళ్లు మేలైన రీతిలో బ్రతకాలని ప్రత్యేక ప్రాధాన్యతలను గుర్తించాము. అందుకే ఒక అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ ఏర్పాటు చేయబోతున్నాము. తప్పకుండా పర్ ఏకర్ ప్రొడక్టివిటీని పెంచుతాము. మేలైన వ్యవసాయ కార్యక్రమాలు సాగిస్తాము. అందుకే ఒక టార్గెట్ కూడా పెట్టుకోబోతున్నాము. ఈ రాష్ట్రంలో వరి ధాన్యం, చెరకు ప్రధానమైన పంటలు. గడచిన పది సంవత్సరాల్లో వరి ధాన్యానికి సంబంధించి ప్రొడక్టివిటీ ఏ కొంచెం కూడా పెరగలేదు.ఉన్నది వున్నట్లుగానే వుంది. అదే మన పక్కనున్న తమిళనాడులో చూస్తే 2900 కేజీ పర్ హెక్టార్ నుంచి ఈ పది సంవత్సరాల్లో దాదాపు 3,800 కేజీ పర్ హెక్టార్‌కు చేరుకుంది. అందుకే మేము రాబోయే ఐదు సంవత్సరాల్లోప్రస్తుతం మన రాష్ట్రంలో 290 కేజీ పర్ హెక్టార్ వున్న దానిని నాలుగు వేల కేజీ పర్ హెక్టార్‌కు చేరుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.దానిని పెంచుతాము కూడా. అట్లాగే సుగర్ కేన్ ప్రొడక్టివిటీ ఈ రోజు 80 మెట్రిక్ టన్స్ పర్ హెక్టార్ వుండగా దానిని 110 కేజీ పర్ హెక్టార్‌కు పెంచడానికి కృతనిశ్చయంతో వున్నాము. అందుకే చాలా రకాలైన వ్యవసాయ కార్యక్రమాలను తీసుకోబోతున్నాము. మైక్రో ఇరిగేషన్‌కు ఇంతకుముందు 50 శాతం మాత్రమేసబ్సిడీకింద ఇవ్వగా మిగతా 50 శాతం రైతాంగం అప్పుగా తెచ్చుకోవలసివచ్చేది. కాని ఆ విధంగా అప్పు తెచ్చుకోనవసరం లేకుండా సబ్సిడీని 50 శాతం నుండి 90 శాతానికి పెంచడానికి నిర్ణయించాము. అదేవిధంగా గ్రామాలో ఉపాధి కల్పన పెంచవలసిన అవసరముంది. ఈ అవకాశాలు మరింత ఎక్కువగా వర్షాభావ ప్రాంతాలైన మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ మరియు రాయలసీమ జిల్లాలలో కల్పించవలసిన అవసరముంది. అదేవిధంగా మెట్ట ప్రాంతాలైన ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వర్షాలు సకాలంలో పడవు. అంతే కాకుండా సౌత్ ఈస్ట్ మాన్‌సూన్స్, సౌత్ వెస్ట్ మాన్‌సూన్స్ కూడా సక్రమంగా రావు. అందువల్ల ఈ ప్రాంతాల్లో మరింత ఆర్థిక సంక్షోభం నెలకొని వుంది. అదేవిధంగా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలోని లక్షలాది ప్రజలు వలసలు పోతున్నారు. అనంతపురంలో అయితే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయి. అందుకే ఇలాంటి జిల్లాలపై ఎక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరముంది. అందుకే ఇలాంటి రెయిన్ షాడో ఏరియాస్‌లో రైతాంగానికి బయో డీజిల్ ప్లాంటేషన్ చేపట్టడానికి చర్యలు తీసుకోబోతున్నాము. అక్కడ కానుగ చెట్లు, అడవి ఆముదం చెట్లు వంటి పంటలను వేయడం వల్ల ఏ ఒక్క సంవత్సరంలోనైనా వర్షాలుసక్రమంగా రాకపోయినా ఇలాంటి పంటలను నాలుగైదు సంవత్సరాల పాటు పెంచగలుగుతారు. మన రైతులు చీని, నిమ్మ, మామిడి, వంటి తోటలను చిన్న పిల్లలను పెంచినట్లు పెంచి సకాలంలో వర్షాలు రాక ఆ పంటలను కోల్పోయి ఎదిగిన కన్న పిల్లలను కోల్పోయినంతగా బాధపడడం మనం చూస్తున్నదే. అలాంటి పంటలనువేసిన ట్లయితే ఏ ఒక్క సంవత్సరంలోనైనా వర్షాలు సక్రమంగా రాకపోయినాఅలాంటి తోటలనుపెంచడానికి వీలుగా సాంకేతిక పరిజ్ఞానంవుపయోగించి పంట నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవచ్చునని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. దానిని ఈ సంవత్సరం మొదలు పెట్టబోతున్నాం. లక్షల ఎకరాలలో ఈ కార్యక్రమాలు చేపట్టబోతున్నాము. ఇక ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని ప్రతి సామాన్య మానవునికి మేలు కలిగించేట్లు, ప్రతి గ్రామంలో ఈ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ వల్ల ఎక్కువగా మేలు కలిగేటట్లు ప్రతి సామాన్య రైతు యొక్క డోర్‌స్టెప్పుకు దీనిని

తీసుకెళ్లి మార్కెటింగ్‌లో దాని వల్ల సంపూర్ణ ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకుంటాం. ఐ.టి.సి లాంటి కొన్ని ప్రైవేట్ కంపెనీలను పెద్ద ఎత్తున తీసుకునే ప్రయత్నం చేస్తాం. వ్యవసాయంలో పరపతి, బీమా మొదలైన కార్యక్రమాలు తీసుకోవడం ద్వారా రైతులకుఉపయోగపడే మరిన్ని సమర్థవంతమైన చర్యలు తీసుకొని సామాన్య మానవులకు కూడా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం కలిగిస్తాము. వ్యవసాయానికి సంబంధించి మెరుగైన కార్యక్రమాలుచేపడతాం . తోటల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. ఫుడ్ స్టోరేజ్, ఫుడ్ ప్రాసెస్ మొదలైన కార్యక్రమాలు చేపట్టడానికి ప్రయత్నం చేస్తాం. కమర్షియల్ బ్యాంకులు కూడా గ్రామాల్లో 18 శాతం వడ్డీకి రుణాలివ్వాలని రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు ఉన్నప్పటికీ, ఆ నిబంధనలు సక్రమంగా పాటించిన పాపానపోనందువల్ల ఈ నాడు గ్రామాలకు చాలా తక్కువగా అంటే అందులో సగంకూడా రుణాలు రావడం లేదు. దీని పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాము. గ్రామాల్లో, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుండి వడ్డీ రేట్ల తగ్గింపు కోసం ప్రయత్నాలు చేస్తాము. అదేవిధంగా బ్యాంకుల ద్వారా తక్కువ రేటుకే అంటే పావలా వడ్డీకే రుణాలు ఇప్పించే ప్రయత్నం తప్పనిసరిగా చాలా చక్కగా చేస్తాం. మా ఆలోచనా విధానాలను ఈ రోజు కేంద్రప్రభుత్వం కూడా అమోదించింది. రిజర్వు బ్యాంకు కూడా అన్ని బ్యాంకులకు వడ్డీ రేట్లను తగ్గించుకోమని చెబుతున్నది. ఈ రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిన వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని రైతాంగాన్ని కాపాడలనే కృతనిశ్చయంతో మేము ఇంతకుముందు ఎన్నికలలో చేసిన వాగ్ధానాల మేరకు సంవత్సరానికి రైతాంగానికి ప్రతి సంవత్సరం 410 కోట్ల రూపాయల మేరకు ఉచిత విద్యుత్‌సరఫరా చేస్తామని ఇచ్చినవాగ్దానాన్ని మొట్టమొదటనే నిలబెట్టుకున్నామని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరానికి 410 రూపాయల కోట్లు ఇవ్వడమే కాకుండా 1200 కోట్ల రూపాయల బకాయిలను కూడా మొట్ట మొదటి సారిగా మాఫి చేశాం. మాకు తెలుసు ఇవన్నీ చాలవని. ఇంకా ఎక్కువ చేయాలని. కాని వారు ఉచిత విద్యుత్తు సాధ్యం కాదని ఎవరొచ్చినా ఉచిత విద్యుత్తు ఇవ్వలేరని,అందువల్ల అలాంటి అసాధ్యమైన హామీలను నమ్మ వదని ప్రజలను ఊదరగొట్టారు. అయినా, మేము చేసి చూపించాం. Where there is a will there is a way అని నిరూపించాం.

ఉ.10.00

రైతాంగాన్ని అన్ని ఇబ్బందుల నుంచి బయట పడేయాలనే ఆలోచన మేము చేశాం కాబట్టి, ఆ ఆలోచన మేరకు మేము చేస్తామని ఖచ్చితంగా చెప్పడం జరిగింది. చేసిన వాగ్దానాల మేరకు వాటిని ఖచ్చితంగా అమలు చేస్తాం . అధ్యక్షా, ఒకసారి గమనించండి – మెట్ట ప్రాంతాలకు సంబంధించిన రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల బోర్ల నుంచి, బావుల నుంచి నీళ్లు తోడుకోవాలంటే ఎకరానికి రూ. 1500 నుంచి రూ. 2000 ల వరకు అదనంగా ఖర్చు అవుతోంది. కాని ప్రాజెక్టుల క్రింద ఉన్న భూములకు ప్రభుత్వం ప్రాజెక్టుల ద్వారా కేవలం రూ .200, 300 లకే రెండు పైర్లకు నీరు ఇస్తోంది. ఇన్‌పుట్ కాస్ట్ ప్రతి పైరుకు సంబంధించి, పెట్టుబడుల బరువు సమానంగా ఉండేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది కాబట్టి ఇంతకు ముందు ప్రభుత్వానికి మేము దీన్ని గురించి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడం వల్ల, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పనిసరిగా ఇది చేయాలనే కృత నిశ్చయంతో చేశామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గ్రామాలలో మంగళి, చాకలి, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి మొదలైన చేతి వృత్తుల వారు ఎంతో మంది ఉన్నారు. గ్రామాలలో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. ఏ ఒక్కరికి కూడా సక్రమంగా పనులు దొరకడం లేదు, వాళ్లంతా తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారు. చేనేత కార్మికుల పరిస్థితి సరేసరి, చెప్పనలవి కాదు. ఆకలి చావులు, ఆత్మహత్యల పరంపర రైతాంగంలోనే కాదు చేనేత కార్మికుల్లో కూడా కొనసాగుతోంది. ఈ పరిస్థితిని తప్పనిసరిగా మార్చవలసిన అవసరం ఉంది. గ్రామాలలో పరిస్థితులు మారాలంటే ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టి, ప్రతి ఎకరానికి కూడా నీరు ఇప్పించే కార్యక్రమం చాలా గట్టిగా చేపట్టాలి. అందుకే రెండు రోజుల క్రితం మేము మా కమిట్‌మెంట్ గురించి చెప్పాం . ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయడం మా విధి, విధానం, కర్తవ్యమని ఖచ్చితంగా చెప్పడం జరిగింది. తప్పని సరిగా చేస్తాం, ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మరొకసారి గట్టిగా చెబుతున్నాను.

అధ్యక్షా, మీకు తెలుసు, వెనుకబాటు తనానికి అత్యంత ప్రధానమైన కారణం – సేద్యపు నీటి రంగాన్ని గడచిన పది సంవత్సరాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్ల తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ప్రత్యేక రాష్ట్రం కావాలనే డిమాండ్ వచ్చింది. రాయలసీమ ప్రాంతంలోనైతే , ప్రత్యేక రాష్ట్రమైనా వారికి పెద్దగా మేలు జరుగదు కాబట్టే ఆ విధమైన డిమాండ్ ఆ ప్రాంతంలో రాలేదని నేను అనుకుంటున్నాను. కాని అక్కడ కూడా చాలా రకాలైన ఇబ్బందులున్నాయి. వెనుక బడ్డ ప్రాంతం చిన్న ప్రాంతమైనా అక్కడ కూడా మేలు చేయాలి. వెనుకబడ్డ ప్రాంతాలు సర్వతోముఖాభివృద్ధి చెందాలి. రాయల సీమ, తెలంగాణాలే గాకుండా కోస్తాలోని ఉత్తరాంధ్ర, అలాగే కోస్తాంధ్ర లోని మెట్ట ప్రాంతాలలో కూడా వెనుకబాటుతనం ఉంది. ప్రతి ఇబ్బందిని గమనించవలసిన అవసరం ఉంది. సేద్యపు నీటి రంగానికి సంబంధించి ఏమాత్రం అలసత్వం ప్రదర్శించే సమస్యే లేదు. కర్ణాటక వాళ్లు మన పైన కృష్ణానది పై ఆలమట్టి డ్యాం కట్టారు. దాన్ని వాళ్లు మన కళ్ల ముందే కడుతున్నా, వాళ్లు ఆల మట్టి డ్యాము కట్టిన తర్వాత కృష్ణాకు నీరు సరిగా రాదనే విషయం తెలిసినా, పులిచింతల కడితేనే తప్ప ఎంతో కొంత ప్రయోజనం ఉండదనే విషయం గత ప్రభుత్వానికి తెలిసినా, పులిచింతల కట్టాలనే ఆలోచన వాళ్లు చేయలేదు. రాష్ట్రానికి సంబంధించిన సర్వతో ముఖాభివృద్ధికి ఎక్కడా కూడా గత ప్రభుత్వం గట్టి నిర్ణయాలు తీసుకోలేదు. ప్రతిపక్ష నాయకులు నిన్న అడిగారు, మీరు ఇన్ని ప్రాజెక్టులు కడతామంటున్నారు, డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయి, డబ్బులు ఎక్కడ నుంచి తెస్తారన్నారు. అధ్యక్షా, మరొకసారి మనవి చేస్తున్నాను, where there is a wil, there is a way. మీరు అప్పులు తీసుకొచ్చారు గాని మీ ఆలోచనా విధానాలు వేరు. మీకు మనసు లేదు కాబట్టి మార్గాలు కనబడవు. మీరు అప్పు రూపేణా తెచ్చిన డబ్బులన్నింటినీ అనుత్పాదక రంగంలో ఖర్చు చేసే ప్రయత్నాలు చేశారు. మేము అప్పు రూపేణా తీసుకొచ్చే డబ్బులో తప్పనిసరిగా ప్రతి పైసా కూడా ఉత్పాదక రంగం మీద ఖర్చు పెడతాం, ఏ ఒక్క పైసా కూడా దుర్వినియోగం కావడానికి అవకాశం ఇవ్వం . రాష్ట్రానికి సంబంధించిన రెవెన్యూ లోటును తగ్గించడానికి ప్రయత్నం చేస్తాం . ఎక్కడా కూడా అవినీతి సహించం, సొమ్మును దుబారాగా వాడే పరిస్థితిని రానీయమని మనవి చేస్తున్నాను. మన అదృష్టం కొద్దీ తక్కువ వడ్డీ రేట్లకు అప్పులు దొరికే అవకాశం కలిగింది, ఆ మేరకు ప్రయత్నాలు జరు గుతున్నాయి. అవసరమైతే ఒక లక్ష రూపాయలు అప్పు తీసుకొచ్చి ఇళ్లు కట్టుకున్న తర్వాత ఆ అప్పును వడ్డీతో సహా 20 సంవ త్సరాల లోపు తిరిగి చెల్లించే ఫెసిలిటీస్ ఇప్పుడున్నాయి. ఆ విధమైన ఫెసిలిటీస్‌ను ఈ పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేసే విష యంలో వాడుకుంటాం . అవసరమైన మేరు ఐదు సంవత్సరాలలో డబ్బు తీసుకొస్తాం, దీనికి సంబంధించిన రీపేమెంటు తక్కువ వడ్డీతో 20 సంవత్సరాలలో చేసే ప్రయత్నం చేస్తాం . అవసరమైతే బాండ్స్ రూపంలో నిధులు సమీకరిస్తాం . ప్రత్యేక మైన కార్పోరేషన్ ఒకటి ఏర్పాటు చేసి ఆర్థిక వనరులు సమకూర్చుకునే ప్రయత్నం చేస్తాం .

అధ్యక్షా, మరొక ప్రధానమైన కార్యక్రమం మా ప్రభుత్వానికి వుంది. Slackness of industrial growth గురించి ఆలో చించాలి. పారిశ్రామిక ప్రగతి చాలా కుంటుపడింది. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రయత్నం చేస్తాం . ఈ రాష్ట్రంలో గడచిన పది సంవత్సరాలలో 38797 చిన్నతరహా పరిశ్రమలు మూత పడ్డాయి. 368 మధ్య, భారీ తరహా పరిశ్రమలు మూత పడ్డాయి, బిఐఎఫ్ఆర్‌కు రెఫర్ కాబడ్డాయి. వీటిని తెరిపించే ప్రయత్నాలు చాలా ప్రత్యేకంగా చేస్తాం . అక్కడ ఉన్న వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఎందుకూ కొరగాకుండా, ఉపయోగపడకుండా పరిశ్రమలు మూతపడడం వల్ల ఎన్నో రకాల ఇబ్బందులు ఏర్పడ్డాయి కాబట్టి మేలైన రీతిలో ప్రయోజనాలు కలిగేటట్లు ప్రయత్నం చేస్తాం . ఇతర దేశాల నుంచి వీలైనంత ఎక్కువ పెట్టుబ డులు వచ్చేలా ప్రయత్నం చేస్తాం . గడచిన పది సంవత్సరాల పరిస్థితి గమనిస్తే ఏ మాత్రం ఆశాజనకంగా లేదు, మనం అనుకున్న మేరకు ఏకొంచెం పెట్టుబడులు కూడా రాలేదు. మొత్తం దేశానికే వచ్చిన విదేశీ పెట్టుబడులే తక్కువనుకుంటే, ఆంధ్రప్రదేశ్‌కు కేవలం 4.6 శాతం మాత్రమే వచ్చాయి. అన్ని విషయాలలో ఇబ్బందులు పెట్టారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పోరే షన్‌ను గాని, స్టేట్ ఫైనాన్షియల్ కార్పోరేషన్‌ను గాని మరింత పటిష్టం చేస్తాం . వాటికి కావలసిన ఆర్థిక వనరులు చూపిస్తాం . Local industrial entrepreneur base ను ఏర్పాటు చేస్తాం, స్థానికంగా పరిశ్రమలను కొత్తగా ఏర్పాటు చేసే వారిని ప్రోత్స హిస్తాం, పరిశ్రమలను కొత్తగా తీసుకొచ్చే First generation entrepreneurs ను ఎంకరేజ్ చేస్తాం . వీలైనంతవరకు స్థాని కంగా పరిశ్రమలను స్థాపించి స్థానికులకు ప్రయోజనాలు చేకూరేలా ప్రయత్నం చేస్తాం . ఈరోజు Industrial estates మూత

పడిపోయి  అవి స్మశాన వాటికల్లా కనబడుతున్నాయి.    వాటిని తెరిపించే ప్రయత్నం చాలా గట్టిగా చేస్తాం .  బయో టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విషయంలో ఏ కొంత అలసత్వం కూడా ప్రదర్శించం .  ఇంతకు ముందున్న ప్రభుత్వం  ఈ రంగాలలో అవస రమైన మేరకు ముందుకు పోయే ప్రయత్నం చేయలేకపోయింది.    వాటిని వేగవంతం చేసి, మరింత గట్టిగా  ముందుకు తీసు కెళ్లే ప్రయత్నం చేస్తాం .  ఈరోజు పారిశ్రామిక విధానం చాలా ముఖ్యమైనది.   Affordable price కు అంటే కొనగలిగిన రేటుకు విద్యుత్ కొనుగోలు చేసే పరిస్థితి  పారిశ్రామిక వేత్తలకు ఉండాలి.   ఈ రాష్ట్రంలో ఉన్న నేచురల్ గ్యాస్‌ను  అక్కడెక్కడో  ఉత్తర ప్రదే శ్‌కు తీసుకెళ్లి అక్కడ  మూడు వేల మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని  నెలకొల్పాలనే ప్రయత్నం రిలయన్స్ సంస్థ చేస్తున్నట్లు వింటున్నాం .    వారితో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాం .   ఈ రాష్ట్రానికి సంబంధించిన నేచురల్ రిసోర్స్,  ఈ రాష్ట్రానికి సంబంధించిన నేచురల్ గ్యాస్‌ను  ఇక్కడి నుంచి  తీసుకెళ్లి  అక్కడెక్కడో విద్యుత్పత్తి  చేయడం కాదు,  ఈ రాష్ట్రానికి సంబంధించిన పరిశ్రమ ఇక్కడే ఉండాలనే విషయంలో వారిని ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నాం .  ఇంతకు ముందు వారు ఏవిధ మైన ఆలోచన చేశారో నాకు తెలియదు గాని, ఎందుకు పోయారో నాకు ఆవిషయాలు తెలియవు గాని  ఈ  రాష్ట్రానికి సంబంధించిన పరిశ్రమ, ఈ రాష్ట్రానికి సంబంధించిన నేచురల్ గ్యాస్ , ఈ రాష్ట్రానికి సంబంధించిన వనరు వీలైనంతవరకు  ఈ రాష్ట్రంలోనే వాడబడే విధంగా చర్యలు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం తప్పనిసరిగా  కృత నిశ్చయంతో  ఉందని మనవి చేస్తున్నాను.
ఉ.10.10

కరెంటు రేట్లు  తగ్గించే ప్రయత్నం చేస్తాము.  పారిశ్రామిక వర్గాలకు,  సాదారణ వినియోగదారులకు తప్పనిసరిగా ఇప్పుడున్న రేట్ల కంటే తగ్గించే ప్రయత్నం చేస్తాము.  చిన్న చిన్న పారిశ్రామిక వేత్తలకు,  స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబందించిన వారికి వెసులుబాటు కల్పించే ప్రయత్నం  చేస్తున్నాము.  కుటీర పరిశ్రమలకు,  సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్‌కు సంబందించిన వారికి, నిరుద్యోగులకు, డ్వాక్రా మహిళకు పూర్తిగా మూడు శాతం  తక్కువ వడ్డీకి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము.  మన రాష్ట్రానికి చెందిన వారైన, ఇతర రాష్ట్రాలకు చెందిన వారైనా పరిశ్రమలు పెడతామని ముందుకు వస్తే  వారికి అత్యంత ఆదరణ ఇవ్వబడుతుంది.  పది మందికో, వంద మందికో ఉద్యోగం కల్పించే ఏ ఒక్క పరిశ్రమ పెట్టే వారికైనా  అన్ని రకాల సహాయం చేస్తాము.  1991లో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్న సమయంలో  నాలుగైదు చోట్ల టెక్నాలజీ పార్క్స్ వస్తే  ఆ రోజు మేము ఆంధ్ర ప్రదేశ్‌లో  సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ పెట్టాము.  తరువాత అనుకున్న మేరకు ఐటిలో కాని, ఐటి వయబుల్ సర్వీసెస్‌లో కాని ప్రగతి కొనసాగలేదు.  కాని ఈ రోజు ఆ ప్రగతిని వేగవంతం చేసే ప్రయత్నం చేస్తాము. ప్రతి విషయంలో సామాన్య ప్రజల యొక్క జీవన పరిస్థితులను మెరుగుపరిచే ప్రయత్నం చేస్తాము. మా ప్రభుత్వ పరిపాలనలో  ఇ – గవర్నెన్స్ యొక్క సహాయాన్ని పూర్తిగా తీసుకుంటాము.  ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌ను పూర్తిగా రైతాంగానికి ఉపయోగపడేలా చూస్తాము.  ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ ఇంప్రూవ్‌మెంట్ విషయంలో  ప్రత్యేకమైన ప్రయత్నం చేస్తాము.  ఎక్కడైన ప్రభుత్వ సొమ్ములో చిల్లిగవ్వ కూడా దుర్వినియోగం కాకుండా చూసే బాధ్యత మేము తీసుకుంటాము.

ఎలక్ట్రిసిటీ బోర్డు, ఆర్‌టిసి, ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి ఆస్థిని ఇంకా వేగ వంతంగా సమర్థ వంతంగా నిర్వహిస్తాము. వాటిని అప్పుల నుండి బయటపడవేస్తాము.  లోపాలుంటే సరిదిద్దుతాము.  మేలైన పరిపాలన  సాగిస్తాము.  ఎలక్ట్రిసిటీ బోర్డులో ఎఫిషియన్సీని పెంచి ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ను తగ్గించే ప్రయత్నం చేస్తాము. ఆర్‌టిపిపిలోకాని మరొక దానిలో కాని ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రామ్‌కు కృషి చేస్తాము.  ప్రభుత్వ రంగంలో విద్యుత్ ఉత్పత్తిలో  ఏమాత్రం అలసత్వం వహించము.  ప్రయివేటు రంగంలో విద్యుత్ వస్తే సంతోషము.  ప్రభుత్వ రంగానికి సంబందించిన విద్యుత్ ఉత్పత్తిలో  అగ్రగామిగా చేస్తామని మనవి చేస్తున్నాను.  డ్వాక్రా మహిళలకు సాధికారిత పెంచుతాము.  మార్కెటింగ్ ఫెసిలిటీస్ కల్పించి వాటిని మేలైన రీతిలో కొనసాగేలా చూస్తాము.  గడచిన పది సంవత్సరాలలో మహిళల సాధికారిత 2.7 శాతం నుండి .3శాతానికి తగ్గింది, దానిని పెంచే ప్రయత్నం చేస్తాము.  వారి సాధికారిత కోసం ప్రత్యేక కృషిచేస్తాము.  నాబార్డ్ సంస్థలతో  కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం తీసుకొని గ్రామాల యొక్క ఆర్థిక విధానాన్ని పట్టణాలలో మాదిరిగా ఉండేట్టుగా ఏర్పాటు చేస్తాము.  గ్రామాలలో మహిళల యొక్క పరిస్థితి మేలైన

విధంగా చేయాలి. వారికి వ్యవసాయం తప్ప మరొక ఆధారం లేదు. పాడిపరిశ్రమతో పాటు మరొక ఆల్టర్నేటివ్ లివింగ్‌ను ఏర్పాటు చేస్తాము. ప్రతి విషయంలోను పేద, బలహీన వర్గాల వారి ఆర్థిక, సాంఘిక, సామాజిక న్యాయం, షె డ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన కులాల, మైనారిటీ వర్గాల వారికి ప్రయోజనాలు కల్పిస్తాము. ప్రతి పేద వాడికి మేలు కల్పించే ప్రయత్నం చేస్తాము. రైతాంగానికి, చేతి వృత్తుల వారికి సరైన వైద్య సదుపాయాలు కల్పిస్తాము. దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంలో ఒక స్కీమ్‌ను వాడుకునేలా చేస్తాము. ఇన్‌స్యూరెన్స్ స్కీమ్ ఏర్పాటు చేస్తాము. వైద్య అవసరాల నిమిత్తం రు.30 వేల నుండి రు.40 వేల వరకు వచ్చేలా ఇన్‌స్యూరెన్స్ స్కీమ్‌ను ఏర్పాటు చేస్తాము. గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లే పేదవారి నుండి యూజర్ ఛార్జీలు వసూలు చేయడం చాలా అన్యాయం . మేము దానిని పూర్తిగా రద్దు చేశాము. రిఫార్మ్స్‌కు పూర్తిగా వ్యతిరేకమనుకుంటే పొరపాటు. రిఫార్మ్ అంటే మేలుగా చేయడం . రిఫార్మ్స్ రైతులకు, సామాన్యులకు మేలు చేయాలి. ఉద్యోగాలను పెంపొందింప చేయాలని చూస్తున్నాము. అగ్రికల్చర్ రిఫార్మ్స్‌ను చాలా పెద్దయెత్తున చేపడుతున్నాము. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నం అయిపోయింది. అందుకే గట్టి ఆర్థిక మంత్రిని ఏర్పాటు చేసుకున్నాము. ఇంతకు ముందు ఏ విధంగా రెవిన్యూ సర్‌ప్లస్‌లోకి తెచ్చామో ఆ విధంగా తెచ్చే ప్రయత్నం చేస్తాము. ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తాము. సామాన్య మానవుని జీవన స్థితిగతులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాము. హ్యూమన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ప్రతి విషయంలో శ్రద్ధ తీసుకుంటాము. మురికి కాలువలు ఉన్నాయా? రోడ్డు దగ్గరగా ఉందా? మురికి వాడలున్నాయా? ఆసుపత్రి సౌకర్యం ఎలా ఉంది? విద్యాసౌకర్యాలు ఎలా ఉన్నాయి? అన్నిటిని గమనించి ప్రతి విషయంలో పేదవారికి మేలు జరిగేలా చూస్తాము. ప్రతి పేదవాడికి మేలు చేసే ప్రభుత్వం మాది. ప్రభుత్వ ప్రాధాన్యతలను ఏ ఒక్క రోజు విస్మరించము. వ్యవసాయాభివృద్ధి, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాము. పట్టణంలో, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క పేద వాడికి ఆర్థికంగా, సాంఘికంగా , సామాజికంగా మేలు చే యాలని ప్రయత్నం చేస్తున్నాము.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిపాలన సరిగా కాపాడడానికి పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తాము. ఈ రాష్ట్రంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా, దశాబ్దాలుగా తీవ్రవాద సమస్య పెరుగుతూనే ఉంది. కొంచెం కూడా తగ్గలేదు. అలనాడు ముఖ్యమంత్రిగారి పైన దాడి జరిగిన పరిస్థితి చూశాము. తీవ్ర వాదులతో చర్చలు జరపాలని మాప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. వారు కూడా సరిగా స్పందిస్తారని అనుకుంటున్నాము. ప్రతి వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి ఎన్ని రకాల అవసరాలుంటాయో వాటిని తీర్చడానికి ప్రత్యేకమైన కృషి చేస్తాము.

ఈ రాష్ట్ర ప్రజలు మా మీద చాలా ఆశలు పెట్టుకొని మాకు అధికారం ఇచ్చారు. అలాగే కేంద్రంలో కూడా అధికారం ఇచ్చారు. కేంద్రంలో ప్రధాని మన్మోహన్ సింగ్‌గారు, మా పార్లమెంటరీ అధ్యక్షురాలు సోనియా గాంధీగారికి ఆంధ్రప్రదేశ్ అంటే ఒక ప్రత్యేకమైన ప్రేమ ఉంది. ఈ రాష్ట్రంలో రైతాంగం ఆత్మహత్యల బారిన పడ్డప్పుడు వారి కుటుంబాలను పరామర్శించడానికి ప్రత్యేకంగా ఆమె ఇక్కడికి వచ్చారు. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మిశ్రమ ప్రభుత్వం తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తుందనే విషయంలో నాకు ఏ మాత్రం అనుమానం లేదు. రిసోర్సెస్ మోబిలైజేషన్ చేసుకునే విషయంలో, అభివృద్ధి కార్యక్రమానికి, ప్రాజెక్టు నిర్వహణకు ప్రత్యేకమైన నిధులు కావాలంటే కేంద్రంలో మా ప్రభుత్వం , మా మిత్రపక్షాల ప్రభుత్వం తప్పనిసరిగా సంపూర్ణమైన సహాయం చేస్తుంది. అవసరమైన మేరకు నిబంధనలను ప్రక్కకు పెట్టి ఈ రాష్ట్రంలో పేద ప్రజలకు పూర్తిగా సహాయం చేయాలని ఉన్నాము. అవసరమైన మేరకు మాట్లాడతాము. ప్రతి విషయంలో ప్రతి రోజు మా ఆలోచనలను మేలుకున్న ప్రతి నిమిషంలో మా ఉచ్ఛ్వాస , నిశ్వాసాలు, గాలి తీసుకుంటున్నా, వదిలినా, గుండె చప్పుడుకూడ ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి పేదవాడికి ఏ విధంగా మేలు చేయాలనే ఒకే ఒక ఆలోచన ఉంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.10.20

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఎక్కువ సమయం మమ్ములను నిందించడానికే ఉపయోగించుకున్నారు. ఇది వారికి అలవాటు. ఎందుకంటే ఇంతకు మునుపు ఆయన అనునిత్యం అసంతృప్తివాదిగా వుండి, ఈ రోజు ముఖ్యమంత్రి అయ్యారు. ఇప్పుడు ప్రభుత్వం గురించి ఏ విధంగా చెప్పుకుంటున్నారో, గతంలో ఇదే విషయాలపై అనేక లెటర్స్ వ్రాసి, వాళ్ల ముఖ్యమంత్రులే ఈ రాష్ట్రానికి అన్యాయం చేశారని చెప్పిన విషయాలు మేము మర్చిపోలేదు. అవన్నీ కూడా చాలా వున్నాయి. ఈరోజు ఈ ఫ్లోర్ మీద ఏదైతే పొగిడారో అవన్నీ కూడా ముఖ్యమంత్రి గురించి వేరే సందర్భాలలో, ఏ విధంగా క్రిటిసైజ్ చేశారో చూస్తే వారు ఏవిధంగా అభివృద్ధి చేశారనే విషయం కూడా అర్థమవుతుంది. నేను దాని గురించి పోవడం లేదు. ఈరోజు చాలా విషయాలు చెబుతూ కొన్ని ఇన్‌కమ్స్ గురించి చెప్పారు. మేమంతా టాక్స్‌లను పెంచామని, డీజిల్ ధర పెంచామని చెప్పారు. రోశయ్య గారు ఇక్కడే వున్నారు, ముఖ్యమంత్రిగారు వున్నారు. ఇప్పుడు మీరనుకున్న ప్రకారం ఆల్ ఇండియా లెవెల్‌లో మన దగ్గర ఎక్కువ రేట్లు వుంటే అవన్నీ తగ్గిస్తారా? ఇదే హౌస్‌లో మేమున్నప్పుడు మీరు చాలాసార్లు చెప్పారు. మేము వస్తూనే ఇవన్నీ రివ్యూ చేస్తామని. ఆ విధంగా తగ్గించడానికి అవకాశాలు వున్నాయా తగ్గిస్తారా అని నేను క్యాటగారికల్‌గా అడుగుతున్నాను. రెండవ విషయం అధ్యక్షా, రైస్ మీద, పవర్ రేట్ల మీద, ప్రొహిబిషన్ మీద చెప్పారు. మీ విధానం చెప్పండి. నేను తొమ్మిది సంవత్సరాలు చెప్పాను. పవర్ విషయంలో మీరు మాట్లాడుతూ ఇంకా సమర్థవంతంగా చేస్తామని చెబుతున్నారు. ఈ తొమ్మిది సంవత్సరాలలో మీరు చూస్తే పవర్ సెక్టార్ ఆల్ ఇండియా లెవెల్‌లో క్రిసల్ రేటింగ్ గాని, జనరేషన్ కంపెనీలు 1,2,3 గాని ఆంధ్ర రాష్ట్రంలో వున్నాయి. దానికి తప్పకుండా తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషి ఆధారం. ఆ రికార్డ్స్ మీదగ్గర కూడా వున్నాయి. మీరు కూడా చూసుకోవచ్చు. ఈ రోజు నేను మిమ్ములను అడుగుతున్నాను. ఇదే హౌస్‌లో వుండి పెరిగిన రేట్లు తగ్గించమని , రోల్ బ్యాక్ చేయమని మీరు డిమాండ్ చేశారు. ఇప్పుడు, అవన్నీ రోల్‌బ్యాక్ చేస్తారా? తగ్గిస్తారా? తగ్గించి మీ సమర్థత చూపించుకుంటారా అని నేను మిమ్ములను అడుగుతున్నాను. అదే మాదిరిగా ఈ రోజు డెట్ గురించి చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌ను ఒక షోకేస్ క్రింద చూపించారని అన్నారు. మనం చూపించడం కాదు అధ్యక్షా. ప్రపంచం మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌కి వచ్చే పరిస్థితి తీసుకువచ్చాము. కేంద్రంలో కూడా ఎవరైనా వస్తే ఆంధ్ర ప్రదేశ్‌కు పంపించే పరిస్థితి వచ్చేట్లు చేశాము. దాని ఫలితమే నిన్న కూడా మీరు ట్రిబ్యు ......గురించి మాట్లాడితే రామకృష్ణుడు గారు ఇక్కడే వున్నారు. అనేక సందర్భాలలో పోయి మాట్లాడిన తరువాత ఈ రోజు ఒక స్టేజ్‌కి తీసుకు రాగలిగాము. ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ గురించి మీరు మాట్లాడారు. మూడవ స్థానం నుండి ఐదవ స్థానంనకు పోయిందని చెప్పారు. ఎంత అసత్యాలు మాట్లాడుతున్నారంటే ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీని ఉపయోగించి అనేక రంగాలలో ఏమి చేశామో ప్రపంచానికే తెలుసు. నేను అవన్నీ మాట్లాడనక్కరలేదు. మీరు ఏమి చెప్పినా ప్రజలు నమ్మాలి, వారే చూస్తారు. ముఖ్యమంత్రిగారు ఏవిధంగా మాట్లాడుతున్నారంటే సింగరేణి కాలరీస్‌లో మేము రివ్యూ చేయలేదు కాబట్టి లాభాలు వచ్చాయని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీవారు అదే పని చేస్తారని నేను అనుకుంటున్నాను. అన్నీ లాభాలలోకి వస్తాయి కాబట్టి వీరంతా కూడా రివ్యూ చేయకుండా ఇంటిలో పడుకునే పరిస్థితి వస్తుంది. ఆ పనే చేయండి. తప్పకుండా అన్నిట్లో లాభాలు వస్తాయి. ఇందులో ఎవరి కృషి అవసరం లేదు. ఆటోమాటిక్‌గా అల్లాఉద్దీన్ అద్భుత దీపం మాదిరిగా మీరు వదిలిపెడితే వస్తాయి. సింగరేణి కాలరీస్‌లో మా పాలసీ ఏమీ లేదనుకుంటే మీరు కూడా సింగరేణి కాలరీస్‌లో, అన్నిట్లో కూడా అదే పనిని చేయమని వారిని నేను కోరుకుంటున్నాను. అధ్యక్షా, పాలసీలు మార్చాము, స్ట్రీమ్‌లైన్ చేశాము. దాని ఫలితమే ఈ రోజు సింగరేణి కాలరీస్ గాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ గాని లాభాల్లో నడుస్తున్నాయి. మీరు చెప్పింది మేము కూడా చూస్తా వుంటాము. ఒక్క విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. గవర్నర్‌గారి అడ్రస్‌లోని 32వ పేజీలో మీరు చెప్పింది చూస్తే ప్రపంచంలోని 25 శాతం మంది పేదలు భారతదేశంలోనే నివసిస్తున్నారని మీరు చెప్పగలిగారంటే మీరు ఎంత బాగా పరిపాలించారో ఇప్పటికీ కూడా మనందరమూ బాధపడాలి, సిగ్గు పడాలి. ప్రపంచంలో వున్న పేదవారిలో 25 శాతం మంది భారతదేశంలో వుండడం చాలా బాధాకరమని నేను మీకు తెలియజేస్తున్నాను. దీనికి అందరూ బాధపడవలసిన అవసరమున్నది. దాని కోసం మనమందరమూ ఆలోచించుకొని ఏ విధంగా చేయాలో చేయడం కోసం ముందుకు పోయాము. ఈ రోజు మీరు అసత్యాలు మాట్లాడారు. వ్యక్తిగత విషయాలు కూడా తీసుకువచ్చారు. రాజశేఖర రెడ్డి గారికి బాగా తెలుసు ఆయన వ్యక్తిగత విషయాలు ఎట్లా వున్నాయో. సొంత వ్యాపారం కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిన పరిస్థితి మనం చూశాము. నేను దాని గురించి మాట్లాడలేదు. వీలైనంత హుందాగా

వుండాలంటే వ్యక్తిగత విషయాలను కాకుండా ప్రభుత్వ విషయాలు మాట్లాడితే చాలా బాగుంటుంది. ఇదే హౌస్‌లో ఎయిడ్స్ మీద చర్చిస్తే అనేక సందర్భాలలో అవహేళన చేసిన ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఎయిడ్స్ గురించి మాట్లాడుతున్నారు. ఇదే పులిచింతల ప్రాజెక్టు విషయానికి వస్తే నేను ధైర్యంగా చెప్పాను......

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : Legislative Affairs Minister wants to clarify. మీరు చెప్పిన విషయం మీద he wants to submit.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ఉపన్యాసం చేయడానికి ప్రయత్నించడం లేదు. రన్నింగ్ కామెంటరీ ఆపి గౌరవం పెంచుకోమని నేను పదే పదే చెబుతున్నాను. ఎందుకు ఇంత అవహేళనకు గురి అవుతావు (డా.ఎన్. జనార్ధనరెడ్డిని ఉద్దేశించి) ఒక పెద్ద మనిషివి, మాజీ మంత్రివి, నలుగురు గౌరవించవలసినటువంటి వాళ్లు, మీకు రెండో పని లేదు. పదే పదే జోక్యం చేసుకోవడం. మా వాళ్లేమో బియ్యం మంత్రి, బియ్యం మంత్రి అనడం దేనికి ఈ పేరు, ఎందుకయ్యా ఇది? అధ్యక్షా, తమరి అనుమతితో నేను లేచి మాట్లాడుతున్నాను.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE TELUGU DESAM PARTY)

MR. SPEAKER : Minister for Legislative Affairs is making his submission. Please take your seats. Any way, I will give you an opportunity. You will get the opportunity. Rosaiah garu, please address the Chair.

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు): వారు మాట్లాడే తీరు పద్ధతిగా లేదండి.

శ్రీ కె. రోశయ్య : నేను ప్రతిపక్ష నాయకులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER: The Front Benches should set an example to others.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఆ మాట విత్‌డ్రా చేసుకోవాలి.

MR. SPEAKER : Janardhana Reddy Garu when you will get an opportunity, you talk. Please Ramakrishnudu garu, let him complete.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను ఏదైనా అన్‌పార్లమెంటరీ మాట మాట్లాడితే విత్‌డ్రా చేసుకోడానికి నాకు ఏమీ భేషజం అడ్డురావడం లేదు. మీరు పద్ధతి చెప్పండి. ప్రతిసారీ, ప్రతి నిమిషం వేరే పని లేకుండా అడ్డుతగులుతూ మాట్లాడడం సాంప్రదాయమా?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు అంతా కూర్చోండి. Please sit down. Rosaiah garu, please address the Chair. ఎవరు ఏమి చెప్పాలనుకున్నా please address the Chair. Dayakar please sit down. Please, that is not the way. No counter arguments please. Rosaiah garu, please address the Chair.

శ్రీ కె. రోశయ్య : చంద్రబాబు నాయుడు గారిని చెప్పమనండి. నేను మాట్లాడుతున్నానో, వారు మాట్లాడుతున్నారో? ఆయన చెబితే నేను ఒప్పుకుంటాను. ఏమి మాట్లాడుతున్నారు.

మిష్టర్ స్పీకర్ : రోశయ్య గారు, దయచేసి కంట్రోల్ చేసుకోండి. ఎవరు ఏమి చెప్పాలనుకున్నా దయచేసి ఛైర్‌ని అడ్రస్ చేయండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను మీ, ప్రతిపక్ష నాయకులను కోరుతున్నది ఒక్కటే. చర్చపై నిన్న వారు మాట్లాడారు, ముగింపు చేశారు. అంతా అయిపోయింది. ముఖ్యమంత్రిగారి జవాబు అయిపోయింది. ఏదైనా, ఎవరైనా సరే. వారుకాని, మరొకరు గాని క్లారిఫికేషన్స్ అడిగితే వాటికి క్లారిఫికేషన్ ఇవ్వవలసిన బాధ్యత సభా నాయకుడి పైన వుంటుంది. అలా కాకుండా మరలా ప్రసంగాలు మొదలుపెడితే ఎలా? వారు మరలా మొదలుపెట్టారు. మీకు ఇప్పుడే చెప్పాను. మీకు ఇప్పుడే విజ్ఞప్తి చేస్తున్నాను. సాంప్రదాయాలను గౌరవిద్దాం. అడ్డంగా మాట్లాడడం మర్యాద కాదు. మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి. మామూలుగా మనకు వున్న ప్రొసీజర్ ఏమిటంటే చర్చ ముగిసి, జవాబు చెప్పిన తరువాత, తీర్మానాన్ని ఓటింగ్‌కి తీసుకునే ముందు ఎవరికైనా, ఏదైనా సందేహాలు వుంటే క్లారిఫికేషన్స్ అడగవచ్చు. ఇంకేమైనా సలహా వారు చెప్పదలచుకుంటే చెప్పవచ్చు. కాని మరలా ప్రసంగ ధోరణిలో జరిగితే మన సమయం చాలదనే మాటను నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: Keeping the time in view. Mr.Ramakrishnudu has got a suggestion on this.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిష్టరు గారు చెప్పింది చాలా బాగుంది. ఎందుచేతనంటే మన ప్రొసీజర్ ప్రకారంగా ....

MR. SPEAKER: Please Ramakrishnudu garu, రోశయ్యగారు క్లారిఫికేషన్స్ అంటే స్పెసిఫిక్‌గా అడగాలని చెప్పారు. దాని పైన వీరి సలహా వుంది. ప్లీజ్ రామకృష్ణుడు గారు...... .
ఉ. 10.30

(అంతరాయం)

MR. SPEAKER: I will come back to you again. రోశయ్య గారు కూడా అదే చెప్పారు. క్లారిఫికేషన్స్ ఉంటే స్పెసిఫిక్‌గా అడగాలి. దాని పై he wants to add something to it.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి సమాధానం అయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగడం అనేటువంటిది మన సభా సాంప్రదాయం. దాంట్లో ..........

(అంతరాయం)

రోశయ్య గారు, మీ మెంబర్స్‌ని కూర్చోమనండి.

(అంతరాయం)

MR. SPEAKER: That is the point. Your point is well taken.

SRI Y. RAMAKRISHNUDU: I want to suggest something. I want to bring it to the notice of the House regarding the procedure. రోశయ్య గారు చెప్పారు, బాగానే ఉంది. ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పిన తరువాత క్లారిఫికేషన్స్ అడగడం అనేది మన సాంప్రదాయిం. దాంట్లో ఏ విధమైన అనుమానం లేదు, సందేహం కూడా లేదు. ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పినప్పుడు కొత్త పాయింట్స్ కొన్ని వచ్చాయి. ప్రతిపక్షాన్ని విమర్శించే పద్ధతిలో వారు మాట్లాడారు. అదే విధంగా ప్రతిపక్షాన్నంతటినీ కూడా విమర్శించడం జరిగింది. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీని విమర్శించడం జరిగింది. విమర్శించినప్పుడు మళ్లీ మేము చెప్పే అవకాశం ఉంటుంది. అయితే, సబ్జెక్టుకు సంబంధించినంతవరకు ప్రభుత్వం తరపున రిప్లై ఇచ్చిన తరువాత అంతవరకు క్లారిఫికేషన్స్ అడుగుతాము. దాంట్లో ఏ విధమైన అనుమానం లేదు. కాని, వారి రిప్లై కాకుండా ప్రతిపక్షాని విమర్శించారు. దానికి స్పష్టంగా సమాధానం చెప్పుకోవలసిన బాధ్యత వారి పైన ఉంది. అది సభా సాంప్రదాయం.

(ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ సభ్యులు జనార్థన రెడ్డి వారి స్థానంలో లేచి నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్: లీడర్ అఫ్ ది అపోజిషన్ మధ్యలో ఉన్నారు కదా. మీకు తరువాత అవకాశం ఇస్తాను. I will give you an opportunity. ఎవరంతట వారు లేచి నాకు ఇవ్వండి నాకు ఇవ్వండి అంటే ఎట్లా? లీడర్ అఫ్ ది అపోజిషన్ మధ్యలో ఉన్నారు కదా! వారి తరువాత I will come back to you. Please sit down.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Your point has been well taken Dora garu ........ వారు చాలా స్పష్టంగా చెప్పారు. Ramakrishnudu garu added one or two aspects. Keeping that in view the Leader of the Opposition is going to say.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, సింగరేణి కాలరీస్ ఈరోజు లాభాల బాటలో ఉందంటే, 640 కోట్ల రూపాయలు ఏదైతే మనము గవర్నమెంట్ అఫ్ ఇండియాకి కట్టవలసి ఉందో, దానికి డిఫర్మెంట్ పేమెంట్ తీసుకున్నాము. అక్కడ కొన్ని రిఫార్మ్స్ తీసుకున్నాము. ఆ కారణాల వల్ల లాభం వచ్చింది. ఆ మాట వాస్తవమా, కాదా? అదే విధంగా ఎయిడ్స్ గురించి ఈ అసెంబ్లీలో ఎన్నో సార్లు చర్చించాము. అప్పుడు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు, అపోజిషన్‌లో ఉన్నప్పుడు ప్రతిసారి కూడా ఈ విషయమై చర్చించినప్పుడు అవహేళన చేసారు. అయినా కూడా ముందుకు వెళ్లాము. ఈనాడు ఎయిడ్స్ తగ్గుముఖం పట్టిన మాట వాస్తవమా, కాదా? అదే విధంగా పులిచింతల ప్రాజెక్టు గురించి ఈ హౌజ్‌లో లేవనెత్తారు. ఆనాడు మేము ఆ ప్రాజెక్టు విషయమై ఇన్వెస్టిగేషన్‌కు పంపిస్తే, కాంగ్రెస్ నాయకులు ఇన్వెస్టిగేషన్ చేయనివ్వకుండా, అక్కడకి వెళ్లిన వారినందరినీ కొట్టి పంపించారు. టి.ఆర్.ఎస్ నాయకులైతే, పులిచింతల కడితే రక్తపాతం సృష్టిస్తామని చెప్పారు. ఈరోజు వాళ్లందరూ ఒప్పుకున్నారా, ఇంప్లిమెంట్ చేయబోతున్నారా? దానికి కారణాలు ఏమిటి? కేవలం అధికారంలోకి వచ్చారు కాబట్టి వారి పంథా మార్చుకున్నారా లేక ప్రజల పైన ఇష్టం ఉండి మార్చుకున్నారా ముఖ్యమంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను. వారు చెప్పిన ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ, మొత్తం 26 ప్రాజెక్టులకు almost all foundation stones వేసి, టెండర్స్ పిలిపించి, డబ్బు కూడా ఖర్చు పెట్టడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, అవన్నీ కంప్లీట్ చేయడం తప్ప, కొత్తగా ప్రవేశపెట్టింది ఏమి లేదు. ఇంకొక విషయం ఏమిటంటే, నాగార్జునసాగర్ కట్టి ఇరవై, ముప్పై ఏళ్లు అయింది. ఇంకా పూర్తిస్థాయిలో నీటిమట్టానికి చేరుకోని మాట వాస్తవమా, కాదా? అదే విధంగా యూజర్ ఛార్జీల గురించి మాట్లాడారు. నిన్న ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారు యూజర్ ఛార్జీలు కట్టవలసిన అవసరం

ఉందని చెప్పారు. ఇక్కడేమో ముఖ్యమంత్రి గారు యూజర్ ఛార్జీలు కట్టవలసిన అవసరం లేదంటున్నారు. దీనిని బట్టి చూస్తే, అక్కడ వాళ్లకి, ఇక్కడ మీకు కో ఆర్డినేషన్ లేదని, ఐడియలాజికల్ కమిట్‌మెంట్ లేదని అర్థమవుతుంది. ఇది అవకాశవాద రాజకీయం అవునా, కాదా అని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఇక సీడ్స్ విషయానికి వస్తే, మొత్తం 75 శాతం సబ్సిడీ ఇచ్చాము. ఖరీఫ్ వస్తుంది. మీరు 75 శాతం ఇస్తారా లేక 90 శాతం ఇస్తారా అని అడుగుతున్నాను. అదే విధంగా లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేస్తామని ఎవరికీ, ఎక్కడా, ఏమి జరగదని చెప్పారు. రామసుబ్బా రెడ్డి గారి విషయంలో ఇదే హౌజ్‌లో ఎన్నో సార్లు చర్చకు వచ్చింది. పోలీస్ ప్రొటెక్షన్ పూర్తిగా తగ్గించారు. పోలీస్ ప్రొటెక్షన్ తగ్గించినప్పుడు రెవ్యూ చెయ్యండి. ఎక్కడైనా, ఏదైనా జరిగితే, దానికి పూర్తి బాధ్యత వహించాలి. ప్రయివేట్ సెక్యూరిటీ ఉండడం లేదు. అందరి ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత పోలీసులపైన ఉంది. ఆ బాధ్యత ముఖ్యమంత్రి గారు తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా రెవ్యూ చేసే ముందు బాధ్యత తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులైన రామ్‌భూపాల్ రెడ్డి చే అంతరాయం)

MR. SPEAKER: Please sit down.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇంకొక పక్క ఖరీఫ్ వస్తుంది. ఖరీఫ్ వచ్చినప్పుడు తప్పకుండా క్రెడిట్ ప్లానింగ్ కూడా ఇవ్వాలి. ముఖ్యమంత్రి గారు బకాయిల గురించి చెప్పారు. చాలా సంతోషం. మళ్లీ ఖరీఫ్ వస్తుంది కాబట్టి రైతులకు మళ్లీ రుణాలు ఇప్పించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. కోపరేటివ్ వాళ్లు ఇవ్వకపోతే, బ్యాంకు వాళ్లు ఇవ్వకపోతే, చాలా ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. దీనికి ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంట్స్ చేస్తున్నారా, లేదా? అదే విధంగా నిన్న ఒక జి.ఒ ఇష్యూ చేసారు, ఆ జి.ఒ చాలా అస్పష్టంగా ఉంది. మెంబర్స్ అందరూ వారి వారి ఊళ్లకు వెళ్లినప్పుడు, సరైన సమాచారం లేని స్థితిలో ఉంటారు. మాటి మాటికి ఆత్మహత్యల పై, హెల్ప్‌లైన్లపై కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారు. రైతుల ఆత్మహత్యలు 271 జరిగాయని మా సమాచారం. కాని మీరు 47 అని కన్ఫార్మ్ చేసారు. కాని ఒక్కరికి కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మనవి చేస్తున్నాను. యాభై వేల రూపాయలు సెటిల్ చేస్తామంటున్నారు, లక్ష రూపాయలతో మళ్లీ వ్యవసాయాన్ని ఆదుకుంటామంటున్నారు. అయినా, ఆత్మహత్యలు ఇంకా ఆగడం లేదు. అవి కొనసాగుతూనే ఉన్నాయి. కాబట్టి, కనీసం నిర్దిష్టమైన విధానాలను ఇవ్వండి, నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వండి. ఇమ్మీడియేట్‌గా అందరినీ ఆదుకోండి. ఆ విధంగా ఆదుకుంటే కొంతవరకు అయినా ఉపయోగపడుతుంది. ఒకసారి చెప్పిన తరువాత అమలు చేసే బాధ్యత కూడా ప్రభుత్వం పైన ఉంటుంది. హెల్ప్‌లైన్స్ చూస్తే district level and work out the package to facilitate them from the pressure of money lenders. Such cases can be given preference in on-going schemes pertaining to agriculture. క్లియర్ కట్‌గా ఆత్మహత్యలకు ఏవైతే ప్యాకేజీలు ఇస్తున్నారో, అటువంటి ప్యాకేజీలు అమలవుతున్నాయా, లేదా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఈ విషయం క్లియర్‌గా లేదు. కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. ఆత్మహత్యలపైన వెంటనే తగు సహాయం చేస్తారా, లేదా, ఏ విధంగా వెరిఫై చేస్తారు? ఎన్ని రోజులుగా చేస్తారు? వచ్చిన అప్లికేషన్లను ప్రాస్ చేసి తప్పకుండా సహాయం చేస్తారా, లేదా అని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ.10.40

ఎటువంటి సహాయం చేస్తారో చెప్పవలసిన అవసరం ఉంది. ఫైనల్‌గా చెప్పేదేమంటే, కాంగ్రెస్ పార్టీ అపోజిషన్‌లో ఉండగా సోనియా గాంధీ గారు వచ్చి, ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలను పరామర్శించారు, భిక్షాటన చేసి, వారికి డబ్బులు కూడా ఇచ్చారని గట్టిగా చెబుతున్నారు. భారత దేశంలో ఇన్ని ఆత్మహత్యలు ఎక్కడా జరగడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతున్నాయి. ప్రధాన మంత్రిగారు రావాలి. సోనియా గాంధీ గారు రావాలి. రైతాంగాన్ని ఆదుకోడానికి అన్ని చర్యలు తీసుకోవాలి. మీరు కూడా మీ లీడర్‌ను తెచ్చి చూపిస్తారా అని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, ...

MR. SPEAKER: I will come to you. I will give opportunity to you. Please sit down.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః మీరే చెప్పారు కదా? ఎప్పుడు మాట్లాడాలి? మీ వద్దకు వచ్చి మాట్లాడాలా? ఆయన వ్యంగ్యంగా మాట్లాడుతారు. సభ్యుడిని అవమానకరంగా మాట్లాడితే, ఆవకాశం ఇవ్వకపోతే ఎట్లా? దయచేసి మీరు మా రెస్క్యూకి రావాలి. మీరు చెప్పారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన తరువాత మాట్లాడమని చెప్పారు.

MR. SPEAKER; I will just come to you. Please sit down.

Dr. N. JANARDHAN REDDY; As per rule, it is must. ఆయన నా పేరు తీశారు. ఎక్స్‌ప్లనేషన్‌కు ఇవ్వాలి కదా?

MR. SPEAKER; He has taken your name. You have a right to explain. I will give you opportunity. You can explain. Please take your seat.

Dr. G. VIJAYA RAMA RAO: I appreciate the spirit of the Government in so far as irrigation projects are concerned. There are certain irrigation projects which were investigated and got sanctioned from the concerned institutions, from Government of India and from the Government of Andhra Pradesh. So, the priority of the projects must be taken into account while finalizing the projects. తెలంగాణా ప్రాంతంలో చాలా ప్రాజెక్టులు 10 సంవత్సరాల క్రితమే ఇన్వెస్టిగేట్ చెయ్యబడినాయి. రాష్ట్ర ప్రభుత్వాల సంస్థల నుంచి పర్మిషన్స్ పొంది, వాటిని ఇంప్లిమెంట్ చెయ్యడంలో చాలా సంవత్సరాల నుంచీ ప్రభుత్వాలు వెనుకడుగు వేశాయి. ప్రభుత్వం వద్ద ఏ ప్రాజెక్టులయితే ఇన్వెస్టిగేట్ చెయ్యబడి, శాంక్షన్ అయి ఉన్నాయో, వాటిని ఇంప్లిమెంట్ చెయ్యడంలో ప్రయారిటీనిచ్చి, ముందుకు తీసుకు పోవాలని టి.ఆర్.ఎస్ తరఫున మనవి చేస్తున్నాను. ఇంతకు ముందే చంద్రబాబు నాయుడుగారు టి.ఆర్.ఎస్ గురించి చెప్పారు. తెలంగాణాకు సంబంధించి, కృష్ణా నదీ జలాలు కానీ, గోదావరి నదీ జలాలు కానీ తెలంగాణా ప్రాంతానికి ఇవ్వవలసిన వాటా ప్రభుత్వ పరంగా చెందనంత వరకూ, ఇవ్వవలసినంత వరకూ మా టి.ఆర్.ఎస్ పార్టీ కానీ మా లీడర్ కానీ గతంలో ఈ శాసన సభలోను బయట కానీ ఇచ్చిన స్టేట్‌మెంట్స్‌కు, ఇచ్చిన మాటకు మా పార్టీ కట్టుబడి ఉంటుంది. మా ప్రాజెక్టులు, మా వాటా మాకు చెందే వరకూ దానికి మేము కట్టుబడి ఉంటాము.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా విషయాలు తెలియచేసినప్పటికీ, నేను తమరి ద్వారా కోరేది, గత ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా అప్పులు తెచ్చి, అనుత్పాదక రంగం మీద ఖర్చు చెయ్యడం వల్ల ఫలితం, 8 సంవత్సరాలలో స్టేటస్ రిపోర్టును, దాని వల్ల ప్రజలకు వచ్చిన అనర్థాలను, దాని వల్ల వచ్చిన పరిణామాలు ఏమిటనేది స్పష్టమైన అవగాహనను కల్పించ వలసిన అవసరం ఉంది అని నేను భావిస్తున్నాను. దీని దుష్ఫలితాల వల్ల భవిష్యత్తులో మనం సరిచేసుకునే మార్గాన్ని అన్వేషించడానికి గాను ముఖ్యమంత్రి గారు ఉత్పాదక రంగం మీదనే ఖర్చు చేస్తామని చెప్పినందుకు వారికి ధన్యవాదాలు. విద్యుత్‌కు సంబంధించి కావాలని చెప్పి, కొన్ని కండిషన్స్‌తో సంస్కరణలు చెయ్యాలని, కొందరు పెద్దలు చెప్పిన విధంగా ప్రైవెటైజ్ చెయ్యడానికి వీలుగా, కొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టారు. దీని విషయంలో ఏ విధంగానూ సందేహం అవసరం లేదు. దీని విషయంలో క్లారిటీ వస్తే బాగుంటుందని కోరుతున్నాను. మరొక అంశం, ప్రధాన ప్రతిపక్షం వారు ఇటువైపుకు రావడానికి కొద్ది రోజుల ముందు, ప్రపంచ బ్యాంకు మరి కొన్ని కండిషన్స్ పెట్టి కొంత ఫైనాన్స్ ఇచ్చి ఉంది. దానిని కొనసాగిస్తారా? ఏం చేస్తారు? కొనసాగిస్తే కనుక కండిషన్స్‌ను మార్పు చెయ్యాలని చెప్పవలసి ఉంది. దాని కోసం ప్రభుత్వం వైపు నుంచి ఆలోచన ఏముందనేది చెబితే బాగుంటుంది. మరొక అంశం. యూజర్ ఛార్జెస్‌ను ముఖ్యమంత్రిగారు రద్దు చేశారు. ఈ విషయంలో క్యాటగారికల్‌గా ఆలోచిస్తే, బ్రహ్మాండం అని చెబుతున్నారు పెద్దలు. ఎన్నికలలో ఒకటి చూశాను. మైక్‌కు రు. 100 ఛార్జ్ చేసిన దుస్థితి వస్తే, ఇంత కంటే సిగ్గు చేటు అంశం ప్రజాస్వామ్యంలో మరొకటి ఉందా? మనం ఈ రోజున హాస్పటల్‌కు పోతే, చిట్టీ రాస్తే రు. 2 ఇవ్వాలా?

పేదలున్నా కూడా మినహాయింపు ఉండదా? ఎక్స్‌రేకు కానీ, ప్రతి సర్వీసుకూ డబ్బులు ఉండాలా? ఇది ప్రజాస్వామ్య దేశం అవుతుందా? ప్రజల కోసం పరిపాలన అవుతుందా? ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, కంప్లయింట్ ఇస్తే, పోలీస్ అసిస్టెన్స్ కావాలని చెబితే, ఎకౌంట్ నెంబరు ఇచ్చి పే చెయ్యమని అంటున్నారు. ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేస్తే, కాలిన తరువాతే ఫైర్ ఇంజన్ వస్తుంది. దానికి కూడా యూజర్ ఛార్జెస్ కట్టమన్న మహానుభావులు. ఈ విషయంలో క్లారిటీ ఇస్తే బాగుంటుంది.

ప్రాజెక్టులకు సంబంధించి పులిచింతల విషయంలో మా పార్టీకి సంబంధించి, స్పష్టమైన విధానాన్ని అప్పటి ప్రభుత్వానికీ, ఇప్పటి ప్రభుత్వానికి కూడా తెలియచేశాము. మళ్లీ వివరణనిస్తాము. పులిచింతల వల్ల ఏ ప్రాంతానికి కూడా ఇబ్బంది రాకుండా ఉండడానికి చెబుతాము. ఎందుకంటే సాగర్ వాటర్ రిలీజ్ చేస్తే, క్రిందకు కృష్ణా వాటర్ కృష్ణా డెల్టా రైతులకు పోతుందని అంటున్నారు. వీరికి ఇబ్బంది లేకుండా, నాగార్జున సాగర్ రైతులకు నిలువ ఉండడానికి పులిచింతల ప్రాజెక్టును నిర్మించవలసిన అవసరం ఉంది. దీని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఉంది. నిర్మాణానికి సంబంధించిన విషయం కూడా ఆలోచించాలి. ఈ రోజు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. మేము మద్దతునిస్తున్నాము. ఒకసారి ఆలోచించాలి. గోదావరి, కృష్ణా జలాల విషయంలో మనకు ఇంకా కేంద్రం నుంచి రావలసిన క్లియరెన్స్‌లు ఏమయినా మిగిలి ఉన్నాయా? ఉంటే ఎప్పటి వరకూ తెస్తారు? ఇప్పుడు ప్రారంభం కాని ప్రాజెక్టులను ఎట్లా ప్రారంభిస్తే బాగుంటుంది అనే ఒక విశ్లేషణతో కూడుకున్న వివరణ, స్టేటస్ రిపోర్ట్‌ను తయారు చేసి, క్రియారూపం కోసం తగిన విధంగా ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా వివరణ రావాలి. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.
ఉ. 10.50

శ్రీ సి.హెచ్. వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అంతే కాకుండా ఉత్పాదక రంగాలపైన తీసుకు వచ్చే అప్పులు కూడా ఖర్చు పెడతాము అన్నారు. ప్రత్యేకంగా మా పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రాజెక్టుల నిర్మాణం ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని ప్రత్యేకంగా నేను కోరుతున్నాను. గోదావరి జలాలకు సంబంధించి కూడా మొన్న చర్చ జరిగింది. స్పష్టమైన ఆలోచనా విధానం ప్రభుత్వానికి ఉంది. చారిత్రాత్మకంగా తెలంగాణా వెనుకబడిన జిల్లా. తెలంగాణా పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలి. రాయలసీమ, ఇతర ప్రాంతాలకు సంబంధించి కూడా మాకు వేరే అభిప్రాయాలు లేవు. కాకపోతే చారిత్రాత్మకంగా వెనుకబడిన తెలంగాణా విషయం ప్రభుత్వం గమనించాలని మాత్రమే తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పులిచింతల విషయంలో మా పార్టీకి ఒక అభిప్రాయం ఉంది. నాగార్జునసాగర్ టేల్‌పాయింట్స్ నిర్మాణం చేస్తూనే పేరలల్‌గా పులిచింతల కూడా నిర్మాణం చేస్తే మాకు అభ్యంతరం లేదు. పులిచింతల నిర్మించకపోతే కొంత అపార్థాలకు దారి తీసే అవకాశం ఉంది. దాని మీద ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తారా? ప్రపంచ బ్యాంకు అగ్రిమెంట్స్, ఇతర బ్యాంకుల నుంచి మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన గతంలోని అప్పులు ఎన్ని? ముఖ్యమంత్రి గారు రు.46 వేల కోట్లు అన్నారు. అవి ఎక్కడ నుంచి, దేనికి తెచ్చారు? దేనికి, దేనికి ఖర్చు పెట్టారు అన్నది కొత్తగా వచ్చిన శాసన సభ్యులకు, ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది.

తాగునీటికి సంబంధించినంతవరకు కరవుకు నిలయంగా ఉన్న ఏరియాలలో కాంప్రహెన్సివ్ స్కీమ్ తీసుకు రావడం ద్వారా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటే తప్ప గ్రామీణ ప్రాంతాలలో గందరగోళమయ్యే పరిస్థితి ఉంటుంది. దానిమీద ప్రత్యేకమైనశ్రద్ధ తీసుకోవాలి. ప్రధానంగా పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన అగ్రిమెంట్‌లను ఒకసారి సమీక్ష చేయండి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తాము అన్నారు. అలాగే హౌస్‌కు సంబంధించి కూడా కరెంట్ రేట్లు తగ్గించడం చాలా సంతోషం. దానికి కూడ ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. రైతులు విద్యుచ్ఛక్తి విషయంలో చాలా సంతోషించారు. మధ్యతరగతి వారికి, పేదవారికి కూడా

కరెంటు ఛార్జీలు తగ్గిస్తే బాగుంటుంది అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు చాలా సానుకూలంగా ఆలోచించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి నుంచి రెండు, మూడు క్లారిఫికేషన్స్ మీ ద్వారా కోరుతున్నాను. గుడిసెలలో నివసిస్తున వారికి ఉచిత బల్బు అన్నారు. ఆ విషయంలో ఒకసారి క్లారిఫికేషన్ కోరుతున్నాను. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 3000 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు అన్నారు. దయచేసి ఆ వివరాలు ఇస్తారా? ఆ 3000 మందికి ఎప్పటిలోగా ప్యాకేజీ ప్రకటించి అమలు చేస్తారు? కనీసం ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ ప్రజలకు తెలియజేస్తారా? 3000 మంది లిస్ట్ ఇస్తారా?

అదే రకంగా ఈ రోజు కృష్ణా పరివాహక ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు కావలసిన నీరు ఉన్నదా, లేదా అది కూడా తెలియజేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా భూసంస్కరణల విషయం గవర్నరు గారి ప్రసంగంలో లేదు. మా మిత్రులు కమ్యూనిస్టు పార్టీ వారు మేము కూడా అడిగాము. కాని భూసంస్కరణల విషయంలో జవాబు చెప్పలేదు. రాష్ట్రంలో ఉన్నటువంటి మిగులు భూములు కాని, బంజరుభూములు కాని పేద ప్రజలకు ఎప్పటిలోగా పంచుతారు? ఏ రకంగా పంచుతారు? ఆ విషయం కూడా తెలియజేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు అవకాశవాద పొత్తులు అన్నారు. ఒక విషయం ఇది నేను రాజకీయంగా అడగడం లేదు. కేరళ కాని, పశ్చిమబెంగాల్ కాని, త్రిపుర కాని వామపక్షాలతో పొత్తులు లేకుండా పోటీ చేశారు. మిగతా రాష్ట్రాలలో ఎన్నికలలో పొత్తులు పెట్టుకుని పోటీ చేయడం అది సదవకాశం కాదా? గౌరవ ముఖ్యమంత్రి గారు సభకు వివరించాలి. అదే విధంగా ప్రధానమైన విషయం ఈ రోజు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యమం గురించి తెలంగాణా మిత్రులు చెప్పారు. తెలంగాణా రాష్ట్రం వస్తుందా, లేదా? ఈ రోజు ముఖ్యమంత్రి గారు క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా టి.ఆర్.ఎస్‌కు, మీ పార్టీకి జరిగిన ఒప్పందం ఏమిటి? ప్రజలకు వివరించవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.

గత 5 సంవత్సరాలుగా బి.జె.పి నేతృత్వంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం అధికారంలో ఉండగా గోద్రా సంఘటన సందర్భంగా దేశంలో అహ్మదాబాద్ ఇన్సిడెంట్ తప్ప మరి ఏ ఇతర మత కలహాలు జరగలేదు. నేను గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారిని అడుగుతున్నాను. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి 57 సంవత్సరాలలో ఈ దేశాన్ని మీరు 48 సంవత్సరాలు పరిపాలించారు. ఈ 48 సంవత్సరాలలో ఎన్ని మతకలహాలు జరిగాయి? ఎంతమంది మైనారిటీలు ఊచకోత కోయబడ్డారు? మైనారిటీల యొక్క సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఏ విధంగా పరిష్కారం చేశారో ప్రజలకు వివరించవలసిన అవసరం ఉంది. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ఏరకంగా ఉన్నాయి? మైనారిటీలలో ఉన్న దారిద్ర్యం కాని, పేదరికం కాని ఎవరు కారకులో చెప్పాలి? మైనారిటీలలో ఉన్న పేదరికం, దారిద్ర్యం కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నటువంటి పరిస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా?

( టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యుల నుంచి, ఎమ్ఐఎమ్ పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం – అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కిషన్ రెడ్డి గారూ కన్‌క్లూడ్ చేయండి. ప్లీజ్.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- గవర్నరు గారి ప్రసంగం పైన ముఖ్యమంత్రి గారు ఇచ్చిన జవాబు పైన నేను మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

ముఖ్యమంత్రి గారు ఇచ్చిన జవాబు పైన క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ఒక్క మాట కూడా వేరే మాట్లాడడం లేదు. ఈ రోజు మైనారిటీస్ విషయంలో ఏ రకంగా, వెనుక బడిన తరగతులకు ఏ రకంగా అన్యాయం జరిగిందో ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కిషన్ రెడ్డి గారూ కన్‌క్లూడ్ చేయండి. ప్లీజ్.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఐ.డి.పి.ఎల్ మూత పడింది అన్నారు. ఎవరి కాలంలో ఐడిపిఎల్ మూత పడిందో ప్రభుత్వం వివరించాలి. నిన్న కూడా చూశాను. ఈ రోజు కూడా చూశాను. నేను మాట్లాడుతుంటే ఎందుకు ఇలా అడ్డం పడుతున్నారో అర్థం కావడం లేదు. ఈ రోజు ఓడిపోయారు, ఓడిపోయారు అంటున్నారు. ప్రజాస్వామ్యంలో మీరు ఎన్నిసార్లు ఓడిపోలేదు. లేకపోతే అనేక పార్టీలు ఎన్నిసార్లు ఓడిపోలేదు? ఓడిపోవడమన్నది ప్రజాస్వామ్యంలో సహజం. వాపును చూచి బలుపు అనుకోవద్దు. ఓటమి సహజం. ప్రజలు న్యాయ నిర్ణేతలు. ఓటమి అన్నది అందరికీ సహజం. టైమ్ వస్తుంటుంది. పోతుంటుంది. ప్రజలు తీర్పు ఇస్తారు.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఈ రోజు రాష్ట్రంలో ఈ గోదావరి ప్రాజెక్టులు ఇచ్చంపల్లి కాని, ఎల్లంపల్లి కాని, దుమ్ముగూడెం గాని ఎప్పటిలోగా చేపడతారో ఈ సభకు తెలియజేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా నిరుద్యోగ సమస్య ఉంది. పట్టణ ప్రాంతాలలో ఉన్న మునిసిపాలిటీ వ్యవస్థలో కనీసం ఏ రకమైన మౌలిక సదుపాయాలు కలుగజేస్తారో తెలియజేయాలి. ఉచిత విద్యుత్తే కాకుండా నాణ్యమైన విద్యుత్ కూడా ప్రజలకు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఏ రకమైన ఆటంకం లేకుండా, లో వోల్టేజ్ లేకుండా ఎన్ని గంటలు ఇవ్వబోతున్నారు? ఏ రకమైన విద్యుత్ ఇవ్వబోతున్నారో గౌరవ ముఖ్యమంత్రి గారు సభకు వివరించాలి. సాగునీటి ప్రాజెక్టు లు ప్రకటించారు. సమయంలో పూర్తి చేస్తాము అన్నారు. ఇప్పుడు జరుగుతున్నటువంటి ఆత్మహత్యలను ఎందుకు అరికట్టలేకపోతున్నారు? ఈ రోజు కూడా పత్రికలలో చూస్తుంటే కడుపు తరుక్కు పోతున్నది. బాధ పడుతున్నాము. ఈ ఆత్మహత్యలు ఎందుకు అరికట్టలేకపోతున్నారో గౌరవ ముఖ్యమంత్రి గారు వివరించాలని తమ ద్వారా కోరుతున్నాను.

جناب محمد مقتداء خان۔ جناب اسپیکر صاحب آج چیف منسٹر صاحب نے اپنی تقریر میں پرانے شہر کے تعلق سے کہا کہ نو دس سال سے اس شہر کو نظر انداز کیا گیا ہے ۔ پرانا شہر آج سلم میں تبدیل ہو گیا ہے۔ ہمارے چیف منسٹر صاحب نے ابھی اپنی تقریر میں پرانے شہر کی ترقی کیلئے اعلان کیا ہے' ہم انکا خیر مقدم کرتے ہیں۔ مسلمانوں کو 5% ریزرویشن دینے کا چیف منسٹر صاحب نے وعدہ کیا ہے' اسکو پورا کرنا چاہئے۔ پرانے شہر کی ترقی کیلئے 100 کروڑ روپیے اجراء کریں ۔ مسٹر آعظم اور عزیز کو انکاونٹر کردیا گیا تھا اسکی جوڈیشل انکوائری کروائی جائے۔ مائناریٹیز فائنانس کارپوریشن چیرمین' وقف بورڈ چیرمین' اردو اکیڈیمی چیرمین اور اقلیتی کمیشن چیرمین اخلاقی طور پر مستعفی نہیں ہو رہے ہیں انکو نکالنے کیلئے حکومت کیا اقدامات کررہی ہے اس پر واضح جواب دیا جائے۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کیلئے 30 کروڑ روپیے بجٹ دیاجائے۔ ایک اہم بات یہ کہنا چاہتا ہوں کہ ایک سلاٹر ہاوز جو ضیاء گوڑہ میں برسہا برس سے قائم ہے' سابق چیف منسٹر مسٹر چندرابابو نائیڈو نے چنگی چیرلہ منتقل کردیا۔ یہ شہر حیدرآباد سے 40 کیلو میٹر دور ہے۔ضیاء گوڑہ سلاٹر کو غیرضروری منتقل کر دیا گیا جسکی وجہہ سے ہزاروں لوگ بیروزگاری کی زندگی گذار رہے ہیں۔ میں حکومت سے درخواست کرتا ہوں کہ سلاٹر ہاوز ضیاء گوڑہ کو عصری آلات سے مزین کیا جائے اور اس سلاٹرہاوز کو اسی مقام پر رکھا جائے۔ ہزاروں لوگ اس وقت مفلسی کی زندگی گزار رہے ہیں۔ سابق چیف منسٹر نے غریب لوگوں کا ساتھ نہیں دیا۔ شہر حیدرآباد میں پینے کے پانی کی شدید تکلیف ہو رہی ہے۔ میں چیف منسٹر صاحب سے درخواست کرتاہوں کہ کرشنا کا پانی جلد سے جلد شہر حیدرآباد میں سپلائی کیا جائے اور خاص کر سلاٹر ہاوز ضیاء گوڑہ کو کہیں بھی منتقل نہ کرنے کیلئے حکومت کی جانب سے غور کیا جائے ۔

---

ఉ.11.00

శ్రీ బి. గోవర్ధన్: అధ్యక్షా నేను ప్రస్తావించబోయేది రాష్ట్రమంతటా వున్న తీవ్ర సమస్య. తమ ద్వారా గౌరవసభ్యులందరి దృష్టికి తీసుకువస్తున్నాను. రాష్ట్రంలోని గ్రామీణ దళితులకు, పేదలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం జరిగింది. కానీ తగిన ఫెసిలిటీస్ మాత్రం కల్పించలేదు. ఇంటర్నల్ రోడ్స్ కానివ్వండి, త్రాగునీరు, డ్రైనేజ్, విద్యుదీకరణ మొదలైనవేవీ లేకపోవడం వల్ల లబ్ధిదారులు ఇళ్లు కట్టలేకపోతున్నారు. కేవలం ఇళ్లస్థలాలు యిచ్చినంతమాత్రాన లాభం లేదు. ఎక్కడెక్కడ బలహీన వర్గాలకు ఇళ్లస్థలాలను యిచ్చారనేది ఎంక్వయిరీ చేసి , ఆయా ప్రదేశాలలో యింటర్నల్ రోడ్స్, డ్రైనేజ్, ఎలక్ట్రిఫికేషన్, త్రాగునీరు మొదలైన మౌలిక సదుపాయాలను కల్పిస్తారా, లేదా? రెండవ విషయం , టిడిపి గవర్నమెంట్ ఎన్నికలకు ముందు రేషన్ కార్డ్స్ కానివ్వండి, ఇళ్లస్థలాలు కానివ్వండి, పెన్షన్స్ కానివ్వండి మంజూరు చేయడం జరిగింది. వీరిలో చాలామంది లబ్ధిదారులు ఎలిజిబిలిటీ వున్నవారు కాదు. నిజంగా ఎలిజిబిలిటీ వున్నవారికి అన్యాయం జరిగినందున, ఎంక్వయిరీ చేసి వారికి న్యాయం చేకూరుస్తారా?

శ్రీ రంగనాయకులు: అధ్యక్షా, ఐదు రోజుల నుండి ప్రయత్నిస్తూ వుంటే నాకు యిప్పటికి మాట్లాడేందుకు అవకాశం దొరికింది.

మిస్టర్ స్పీకర్: అవకాశాన్ని సరిగా ఉపయోగించుకోండి.

శ్రీ పి.రంగనాయకులు: అధ్యక్షా, తమరు స్పీకర్‌గా ఏక గ్రీవంగా ఎన్నికైనందుకు మొట్టమొదటిగా శుభాభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రెండు గంటల తమ ప్రసంగంలో వ్యవసాయం తరువాత అతి ముఖ్యమైన చేనేత రంగం గురించి, చేనేత రంగం బాగా లేదని ఒకే ఒక మాట చెప్పి చేతులు దులుపుకున్నారు. 60 లక్షల మంది చేనేత వృత్తి మీద ఆధారపడిన వారు వున్నారు. చేనేత రంగంలో కోఆపరేటివ్ సెక్టార్, నాన్ కోఆపరేటివ్ సెక్టార్ అనే రెండు సెక్టార్స్ వున్నాయి. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎలా వుందో, ఆకలి చావులు, ఆత్మహత్యలు ఎలా జరుగుతున్నాయో, దానికి దగ్గర పరిస్థితి చేనేత రంగంలో కూడా రాబోతోంది. ఆ పరిస్థితిని గురించి, చేనేత పరిశ్రమను గురించి ముఖ్యమంత్రిగారు చెప్పలేని పరిస్థితి వుంది. మేము కాంగ్రెస్ ఎలక్షన్ మేనిఫెస్టో చూశాము. దానిలో చేనేత పరిశ్రమ గురించి ప్రస్తావించారు. చాలా సంతోషపడ్డాము. గవర్నర్ గారి ప్రసంగంలో కానివ్వండి, తరువాత ముఖ్యమంత్రిగారు చేసిన ప్రసంగంలో కానివ్వండి, చేనేత పరిశ్రమకు కావలసినంత ప్రాముఖ్యం యివ్వలేదు. అందుకోసం నిర్దిష్టంగా అడుగుతున్నాను. చేనేత పరిశ్రమకు సంబంధించి ప్రభుత్వం దగ్గర నిర్దిష్ట ప్రతిపాదన ఏదయినా వుందా? దానిగురించి శ్వేతపత్రం సభకు యివ్వవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రం లోను , కేంద్రంలోను కాంగ్రెస్ పార్టీయే అధికారంలో వుంది. చేనేత కార్మికులకు వుండడానికి ఇళ్లు కూడా లేవు. వారు తినడానికి తిండి కూడా లేని పరిస్థితిలో వున్నారు. దుస్థితిలో వున్న చేనేత పరిశ్రమను ఆదుకుంటారా? రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ప్యాకేజ్‌ని పెట్టి ఆదుకుంటున్న విధంగా , చేనేత పరిశ్రమ విషయంలో ప్యాకేజ్ యిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, నేను ఏజెన్సీ ఏరియాకు సంబంధించి అడుగుతున్నాను. దయచేసి ముఖ్యమంత్రిగారు వినాలని కోరుతున్నాను. ఏజన్సీ ఏరియాలో వర్షాలు పడి , జ్వరాలు వచ్చి చాలామంది మరణిస్తున్నారు. ముఖ్యంగా విశాఖ జిల్లాలో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయి. వాటిని ఏ విధంగా అరికడతారు? కరెంట్ ఉద్యమంలో చాలామందిపై కేసులు పెట్టారు. ఆ కేసులను ఎత్తివేస్తారా? చాలామంది పేదలకు రేషన్ కార్డులు లేవు. గవర్నర్‌గారి ప్రసంగంలో క్లియర్‌గా మెన్షన్ చేయలేదు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు యిస్తారా?

శ్రీ కె. ప్రతాపరెడ్డి: గౌరవ ముఖ్యమంత్రిగారు రైతుల అభ్యుదయం కోసం, రైతులను ఆదుకోవడం కోసం పనిచేస్తున్న మాట వాస్తవం . ఆ సందర్భంగా రైతులకు ఉచిత విద్యుత్ యివ్వడమే కాకుండా వారి బకాయిలు మాఫీ చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు కల్పించడానికి కృషి చేస్తున్న విషయం వాస్తవం . ఇది హర్షణీయం . ఈ సందర్భంగా ఒక విషయం తమ ద్వారా విన్నవించుకుంటున్నాను. చాలామంది రైతులు ప్రాజెక్టుల క్రింద తమ భూములను కోల్పోయి , యింతవరకు నష్టపరిహారం లభించక, తమ పిల్లలను చదివించుకోలేక, తమ పిల్లలకు పెళ్లిళ్లు చేయలేక అష్టకష్టాలు పడుతున్నారు. వారు పక్క పొలాలను కౌలుకు తీసుకొని, అవి పండక ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఈవిషయాలన్నీ తమందరికీ తెలుసు. ఈ సందర్భంగా తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. గత పది సంవత్సరాలుగా రైతులకు కాంపెన్‌జేషన్ యిచ్చి ఆదుకోవాలని రిపీటెడ్‌గా రిక్వెస్ట్ చేసినా ప్రభుత్వం నుండి జవాబు లేదు.

ఉ.11.10

ఈ సందర్భంగా మిమ్మల్ని అడుగుతున్నాను. వెలుగోడు ప్రాజెక్టు కింద సుమారు 4500 పంటపొలాలు ముంపుకు గురయ్యాయి. భూములు కోల్పోయిన రైతులు తమకు రావలసిన నష్టపరిహారం రాక, కోర్టుల చుట్టూ తిరిగారు. కోర్టులు కూడా వీరికి నష్టపరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చినప్పటికీ, గత ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తించింది. దాంతో రైతులు నిరాశ నిస్పృహలకు గురయ్యారు. ముఖ్యమంత్రిగారు ఈ విషయమై వెంటనే స్పందించి, ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ తీసుకొని వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించవలసిందిగా మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ బి.సి. గోవిందప్ప : అధ్యక్షా, అనంతపురం జిల్లా చాలా కరవు పీడిత ప్రాంతం . ఆ విషయం ముఖ్యమంత్రిగారికి కూడా బాగా తెలుసు. ఆయన రాయలసీమ వాడు కాబట్టి. కాబట్టి ఆ జిల్లాను ఆదుకోవలసిన బాధ్యత ఆయనపైన ఉంది. ఆ ప్రాంతాన్ని ఆదుకోవాలంటే, ముఖ్యంగా సాగునీరు కావాలి. దాని విషయంలో ఆయన చొరవ తీసుకోవాలి. ఎంచేతంటే ఆయన ఎన్నికల ప్రచార సమయంలో కూడా వాగ్దానం చేశారు అనంతపురం జిల్లాను ఆదుకుంటానని, తుంగభద్ర హైలెవల్ కెనాల్ నుండి మరో కాలువను తీసుకొని వచ్చి తీరుతానని అన్నారు.

రెండవది, రైతులు ఆత్మహత్యలు చేసుకోవడంలో అనంతపురం జిల్లా ఫస్ట్‌గా ఉంది. కాబట్టి ఆ ప్రాంతాన్ని ఆదుకోవాలి. అది ఒకటి. రెండవది, మెట్ట ప్రాంత రైతులకు ఇన్‌పుట్స్ సబ్సిడీ విషయంలో రైతులు చాలా ఎదురు చూస్తున్నారు. ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇస్తే వేరుశనగ కాయలు వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే ఆ సబ్సిడీని డబ్బు రూపంలో ఇస్తారా, లేక వేరుశనగకాయల రూపంలో ఇస్తారా? డబ్బు రూపంలో ఇస్తే మిస్‌యూజ్ అయ్యే అవకాశం ఉంది. కనుక వేరుశనగ కాయల రూపంలో ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి : అధ్యక్షా, గత తెలుగుదేశం ప్రభుత్వం కార్మికులను నానా ఇబ్బందుకు గురిచేసింది. వారు ఒక జి.ఓ.ను తీశారు. యాజమాన్యానికి అనుకూలంగా కంట్రాక్టు సిస్టమ్ తీసుకొని వచ్చి, మేనేజ్‌మెంట్ వారు కార్మికుల శ్రమను దోపిడి చేసుకునే అవకాశం కల్పించారు. కాబట్టి ఆ జి.ఓ.ను ముఖ్యమంత్రిగారు వెంటనే విత్‌డ్రా చేసి, కార్మికులకు విముక్తి కల్పించాలని కోరుతున్నాను.

అదే విధంగా కార్మికులకు మినిమమ్ వేజెస్ ఇవ్వడం లేదు. హైదరాబాద్, సికిందరాబాద్‌లో దాదాపు 7 వేల మంది కార్మికులు రాత్రిపూట వీధులను శుభ్రం చేస్తున్నారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేనటువంటి ఈ కార్యక్రమాన్ని గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రవేశపెట్టారు. ఈ కార్మికులకు కూడా మినిమమ్ వేజెస్ ఇవ్వాలని జి.ఓ. ఉంది. రూ.2220 లు నెలకు ఇవ్వాలని ఉన్నప్పటికీ, రూ.1500 లు కూడా ఇవ్వడం లేదు. దోపిడీ చేస్తున్నారు.

అదే విధంగా హైదరాబాద్, సికిందరాబాద్‌కు మంచి నీటిని తీసుకొని వస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానం చేశారు. ఈ రోజు వరకు రాలేదు. కాబట్టి కొత్త ప్రభుత్వం దాని మీద శ్రద్ధ తీసుకొని, వెంటనే జంటనగర వాసులకు నీటి ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం ): అధ్యక్షా, విజయనగరం జిల్లాలో మంచి నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఇందాక తమ ఉపన్యాసంలో చర్యలు తీసుకొంటామన్నారు. ప్రత్యేకంగా మున్సిపాల్టీల్లో ఈ సమస్య అధికంగా ఉంది. విజయనగరం, బొబ్బిలి, సాలూరు మున్సిపాల్టీల్లో చాలా ప్రాబ్లమ్‌గా ఉంది. ఏవో స్కీమ్స్ పెట్టారు. దాంట్లో సింగిల్ పాయింట్ మీద వాటర్ ఇస్తున్నారు. అదే విధంగా లింక్ రోడ్స్ వేస్తామన్నారు. వాటిని వేసే ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా విజయనగరం జిల్లాలో ఉన్న నీటి ఎద్దడిని తీర్చేందుకు ఎక్స్‌ట్రాగా బోర్లు శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలోని రైతులకు చెందిన సుమారు 1200 కోట్ల రూ.లు రుణాలను రాజశేఖర్‌రెడ్డిగారు రద్దు చేయడం జరిగింది. అదే విధంగా విద్యుత్ బకాయిలు సుమారు 450 కోట్ల రూ.లను రద్దు చేయడం జరిగింది. 23 లక్షల మంది రైతుల మనుస్సుల్లో డాక్టర్ రాజశేఖర్ రెడ్డిగారు చిరస్థాయిగా నిలిచిపోయారు. మీ ద్వారా నేను కోరేదేమిటంటే, అప్పుల మాఫీ విషయంలో రైతులు గతంలో అనేక ఉద్యమాలు నిర్వహించారు. అప్పుడు గత ప్రభుత్వం వారి మీద ఎన్నో కేసులు పెట్టడం జరిగింది. అందులో సీరియస్ కాని కేసులను రద్దు చేయించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా కరెంట్ బిల్లుల విషయమై కూడా చాలా మంది రైతులు ఉద్యమాలు నిర్వహించారు. వాళ్ల మీద కూడా కేసులు పెట్టడం జరిగింది. వాటిని రద్దు చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

అదే విధంగా గత ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేసింది. అయితే అర్హత కల్గిన పేద ప్రజలకు అవి అందలేదు. డబ్బులున్న వారికి, భూములు ఉన్న వారికే అందాయి. కాబట్టి దీని మీద ఎంక్వయిరీ జరిపించి, అర్హులకు పంపిణీ చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా గతంలో మీరు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు బనగానపల్లిలో పనికి ఆహార పథకం కింద జరిగిన అవకతవకల గురించి మీరు చూడటం జరిగింది. దాని మీద కూడా విచారణ జరిపించి, సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య (గిద్దలూర్): అధ్యక్షా, రాష్ట్రంలో 1 కోటి 50 లక్షల మంది వ్యవసాయ కార్మికులున్నారండీ. అయితే వారి గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో ఒక్క మాట కూడా లేదు. నేను ఇప్పుడు చెప్పేదేమిటంటే, వారి సమస్యలను ప్రత్యేకంగా చూడవలసిన అవసరం ఉంది. మినిమమ్ వేజెస్‌కు సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్లు ఉన్నాయి. వాటిని రెండు సంవత్సరాలకు ఒకసారి సవరించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా సవరించి, వెంటనే మినిమమ్ వేజెస్ అమలు జరిపే దానికి ఒక చట్టబద్ధమైన యంత్రాంగాన్ని నియమించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఆ విధంగా నియమించాలని మేము కోరుతున్నాము.

ఇంకొక పాయింట్. ప్రపంచ బ్యాంక్ నుండి గత తొమ్మిది సంవత్సరాల్లో ఎంత అప్పు తెచ్చారు? తెచ్చిన అప్పుకు ప్రపంచ బ్యాంక్ విధించినటువంటి షరతులు ఏమిటి? ఆ అప్పును ఏ యే మార్గాల ద్వారా ఏ విధంగా దానిని ఖర్చు పెట్టారు?

ఈ మూడు అంశాల మీద ప్రభుత్వం ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేస్తుందా లేదా?

శ్రీ కె. పార్థసారధి (ఉయ్యూరు): అధ్యక్షా, రైతు వ్యతిరేక ప్రభుత్వం పోయి, రైతుల్ని అదుకునే ప్రభుత్వం వచ్చిందని రైతులంతా సంతోషిస్తున్నారు. మా నియోజకవర్గంలో ఎక్కువుగా చెరుకు, పసుపు పంటలు పండిస్తూ ఉంటారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కొరకు రైతులు అప్లయ్ చేసుకుంటే వైర్లు ఉంటే స్థంభాలు లేవని, స్థంభాలు ఉంటే వైర్లు లేవని చాల రోజుల నుండి అధికారులు రైతుల్ని తిప్పిస్తున్నారు. చాలా ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయంలో కరెంట్ కనెక్షన్స్ ఇచ్చి, పంటలు తడుపుకోకపోతే వేసిన పంటలు కూడా ఎండిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి మీ ద్వారా ట్రాన్స్‌కో అధికారులకు సరైన ఆదేశాలు, సూచనలు ఇచ్చి, వెంటనే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

రెండవది, ప్రకాశం బ్యారేజ్ కింద నీటి ప్రవాహాన్ని ఆపడానికి ఎటువంటి స్ట్రక్చర్ లేదు. ప్రకాశం బ్యారేజ్‌లోని నీళ్లన్ని అనవసరంగా సముద్రంలోకి పోతున్నవి. కాబట్టి అక్కడ ఏదైనా చెక్‌డామ్ పెట్టినట్లయితే, ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టం పెరగడమే కాకుండా, కొంత నీటిని ఆదా చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి దానిని ప్రభుత్వం పర్షూ చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, రోశయ్యగారు చాలా పెద్దమనిషి. వయస్సు మీద పడింది. వయస్సు మళ్లినా బాగా బలంగానే ఉన్నానని అనుకుంటాడు. మొన్నేమో మీ సంఖ్య, మీ సంఖ్య అన్నారు. ఆయనకు బాగా మాట్లాడే చతురత ఉంది. పబ్లిక్ మీటింగుల్లో, ప్రెస్ మిటింగుల్లో చూస్తూ ఉంటాం .....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి అంతరాయం )

సార్, బియ్యం రెడ్డి అంటున్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అన్నారు. ఆ రోజునే వారికి చెప్పాను. వారిని కూడా గూండా రెడ్డి, భూముల రెడ్డి అంటే ఊరుకుంటారా? బియ్యం రెడ్డి అంటున్నారు. ఇవ్వాళ మీ ప్రభుత్వం ఉంది. ఉ.11.20

SRI N. JANARDHANA REDDY : Sir, I am just asking a clarification. ఈ వేళ మీ ప్రభుత్వం ఉంది. ఏమైనా పొరబాట్లు ఉంటే ఎంక్వయిరీ చేసి, యాక్షను తీసుకోండి . కాని ఆ విధంగా మాట్లాడటం మాత్రం మంచిది కాదు.

**(అంతరాయం)**

వ్యంగ్యంగా ఎవరు మాట్లాడినా అది మంచిది కాదు. ఆయన మినిస్టరుగా మాట్లాడే హక్కు ఉంటే మాత్రం ఇలా మాట్లాడతారా? ఇదే సమయంలో ముఖ్యమంత్రి గారిని ఒకటి అడుగుతున్నాను.

MR. SPEAKER : The Statement has been read. You can ask for clarification. I have told it very clear.

శ్రీ నాగం జనార్దన రెడ్డి :-ఒక క్లారిఫికేషన్. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రస్తుతం కేరళలో అమలులో ఉన్న శ్రామిక పథకం ఈ రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం ఏమైనా భావిస్తోందా? ఈనాడు వర్షాలు పడే అవకాశం ఉంది. పోయిన సంవత్సరం కరువుకు గురైన ప్రాంతంలో రైతులకు విత్తనాలు ఇచ్చాం. ఆ విధంగా సకాలంలో రైతులకు విత్తనాలకు మీరు ఇస్తారా? బ్యాంకుల ద్వారా ఋణాలు ఇప్పించే సౌకర్యం కల్పిస్తారా?

మిస్టర్ స్పీకర్ :– చాలా మంది సభ్యులు క్లారిఫికేషన్సు అడిగేరు. ముఖ్యమంత్రి గారు జవాబు ఇస్తారు. పాయింట్ టు పాయింట్ చెప్పాలంటే కష్టం.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు సభలో కనిపించడం లేదు. వారు మాట్లాడుతూ ...

శ్రీ నాగం జనార్ధనరెడ్డి :– అధ్యక్షా, వారి కుటుంబ సభ్యులొకరు చనిపోయినందు వల్ల అంత్యక్రియలకు వెడుతున్నానని ప్రతిపక్ష నాయకులు తమకు చెప్పి వెళ్లారు కదా!

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, ప్రపంచ జనాభాలో 25 శాతం మంది భారత దేశంలో ఉనారన్న విషయాన్ని గవర్నరు గారి ప్రసంగంలో చెప్పడం జరిగిందన్నారు. ఇది ఎంతో సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. నిజానికి మనకు స్వాతంత్ర్యం వచ్చినపుడు 36 కోట్ల జనాభాలో 90 శాతం పూర్తిగా దరిద్రులు ఆ రోజున. గడచిన 5 దశాబ్దాలకు పైగా భారతదేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి చెందింది. మొదటి దశాబ్దంలో అయితే కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంది. ఈ మధ్య కాలంలో అధికారంలోకి వచ్చిన ప్రతిపక్ష పాలనలో అభివృద్ధి జరగాల్సినంత జరగలేదు. ఏమైనప్పటికీ ఉన్న విషయాన్ని ఒప్పుకోవడంలో తప్పు ఉందని నేననుకోను. ఉన్న విషయం. It is a matter of fact. ఆ రోజుకు ఈ రోజుకు ఎంతో కొంత అభివృద్ధి చెందాము. ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఈ దేశంలో ప్రపంచ జనాభాలో 25 శాతం పేదవాళ్లు ఉన్నారని ఒప్పుకోవడంలో తప్పులేదు. రైతుల ఆత్మహత్యల విషయంలో అయితేనేమి, లేక మరో విషయంలో గాని నిజాన్ని నిర్భయంగా ఒప్పుకోవడం మంచిది. ఆత్మహత్యలు జరగలేదని కళ్లు మూసుకుంటే ఎంత అన్యాయం? విషయాలు కళ్ల ముందు ఉన్నాయి. నిజాన్ని నిర్భయంగా ఒప్పుకోవాలి.

ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ మీరు దండల ఖర్చు తగ్గిస్తారా అని అడిగేరు. తప్పకుండా తగ్గిస్తాము. గోదావరి పుష్కరాలకి ఖర్చు చేసిన విషయం మనకు తెలుసు. ఎంత అన్యాయంగా డబ్బు ఖర్చు చేశారో మనకు తెలుసు. కృష్ణా పుష్కరాలకు మళ్లీ ఖర్చు చేయాలి. మీకే తెలుస్తుంది. ఈ కృష్ణా పుష్కరాలకు మేము ఖర్చు చేయబోయే డబ్బులో ప్రతి పైసా సద్వినియోగం అయిందో లేదో మీ కళ్ల ముందే చూపిస్తాము తప్పనిసరిగా. మేము చేసే ప్రతి ఆలోచన కూడా పేద వాళ్లకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తప్పనిసరిగా గమనిస్తాము. ఉదాహరణకు, నిన్న జరిగింది – ఏ కేటగిరీ ప్రైవేటు మెడికల్ కాలేజీలలో ఇంతకు ముందు, పోయిన సంవత్సరం వరకూ రూ.55 వేలు ఫీజు వసూలు చేసే వారు. మేము 50 శాతం విద్యార్థులకు రూ.55 వేల నుంచి రూ.30 వేలకు తగ్గించే ప్రయత్నం చేశాము. వారిని ఒప్పించాము. ప్రతి ఆలోచన పేదవాళ్ల గురించి చేస్తున్నాం తప్పనిసరిగా. ఏ మాత్రం తేడా ఉండదు. దుబారాని అరికడతాము. ప్రభుత్వ ఖర్చులో ఏ ఒక్క చోటులో కూడా అనవసరమైన ఖర్చు ఉండకూడదని పూర్తిగా మేము ప్రతి నిముషం ఆలోచన చేస్తున్నాం. ఉదాహరణకు ఐ.ఎం.జి. కాంట్రాక్ట్సు విషయంలో, లేదా ఫార్ములా వన్ విషయంలో ప్రభుత్వానికి సంబంధించిన వెయ్యి కోట్ల రూపాయల డబ్బు ఐదారు సంవత్సరాలలో ఖర్చు చేస్తామన్నారు. ఇన్ ప్రిన్సిపుల్ డెసిషన్ తీసుకుంటే, అది మళ్లీ వెనక్కు వచ్చే సమస్య లేదు. సంవత్సరంలో ఏ 3 రోజులో 7 రోజులో అనుకుంటాను, రేసులు జరుపుతారు. దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారట. ఇటువంటి నిర్ణయాలు మేము తప్పని సరిగా ఇప్పుడు సమీక్షిస్తాము. మనం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితిలో లేము. ఒక పక్క రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారి సంబంధించిన విషయాలు, ప్రయోజనాలు చూడాలి. ఎక్కడ నుంచో వస్తారట. రేసులు వస్తే, విపరీతమైన ఆదాయం వచ్చి, టూరిజం పెరుగుతుందట. ఏ ఇబ్బందులూ లేకుండా డబ్బు మిగిలిపోయి, ఆంధ్రప్రదేశ్‌లో 8 కోట్ల మందీ అజీర్తి రోగంతో బాధపడుతూ, డబ్బు ఏ విధంగా ఖర్చు చేయాలో తెలియకపోతే అప్పుడు ఈ ఫార్ములా వన్ రేసుల గురించి ఆలోచిస్తాము. మాకు ఇరిగేషను ప్రాజెక్టులు ముఖ్యం. ఆ విధంగా కార్యక్రమాలని తప్పనిసరిగా చేస్తాము. ఆ విధంగా ప్రతి పైసా ఖర్చు చేస్తాము .

ఉ.11.30

పులిచింతల ప్రాజెక్టు గురించి మాట్లాడారు . పులిచింతల ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు అడ్డుపడ్డారని అన్నారు . మేము ఎప్పుడూ, మాపార్టీకి చెందిన శాసనసభ్యులు, నల్గొండ జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు వారు ఒకే మాట మాట్లాడుతున్నారు . పులిచింతల కట్టండి మాకు అభ్యంతరం లేదు కానీ, అంతకుందు వెనుకబడిన ప్రాంతాల మా గోడు ఆలోచించండి . పులిచింతల ద్వారా రెండవపంటకు సాగునీరు ఇప్పించే కార్యక్రమం కంటే, ముందు ఒక్క పంటకు కూడా నీళ్లు లేని పరిస్థితిలో ఉన్న మా గోడు వినండి, మా గురించి పట్టించుకోండి అన్నారు తప్ప మరొకటి కాదు . తప్పకుండా పులిచింతల కడతాము, అంతకుముందు వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులు కడతాము . పులిచింతలపై మీకు చిత్తశుద్ధి ఉంటే మా శాసనసభ్యులు ఒకరిద్దరు దౌర్జన్యం చేశారు అనుకుందాము, మీరు ఏమన్నా చేతులు ముడుచుకుని కూర్చున్నారా ? ప్రభుత్వం మొత్తం మీదే కదా ? ప్రభుత్వానికి సంబంధించిన పనులు చేసేప్పుడు ఏ ఒక్కరయినా ఆ విధంగా తప్పుచేసి ఉంటే చట్టపరమైనచర్యలు తీసుకుని ఉండవచ్చు కదా ? ప్రాజెక్టు కట్టి ఉండవచ్చు , ప్రభుత్వంలో మీకు చిత్తశుద్ధి లేదు . ప్రజలు అనేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు . పెంచిన కరంటు చార్జీలు కట్టగలిగిన పరిస్థితిలో పేదప్రజలు లేరు . ఆదుకోండి అని 91 మంది కాంగ్రెస్‌శాసనసభ్యులు, సిపి ఐ, సిపిం 4 మొత్తం 95 మంది శాసనసభ్యులు నిరాహారదీక్ష చేస్తే కనీసం ఇంత చేస్తున్నా మీ పవర్ మంత్రి వచ్చి చూచారా ? చూడకపోతే, పట్టించుకోకపోతే, ప్రభుత్వానికి తమ ఘోష వినిపించడానికి కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీ శాసనసభ్యులు అసెంబ్లీకి రావడానికి ప్రయత్నం చేస్తే అత్యంత దారుణంగా బషీర్‌బాగ్ వద్ద జలియన్‌వాలా బాగ్ చూపించారు, మర్చిపోయారా ? ఒక్క శాసనసభ్యుడు అడ్డువచ్చాడు కాబట్టి పులిచింతల ప్రాజెక్టు నిర్మించలేకపోయామని చెప్పడం తప్పు . మీరు ఎన్ని పునాదిరాళ్లు వేశారు ? ఒక్కొక్క ప్రాజెక్టుకు రెండు సార్లు, 96 ఎన్నికలకు ఒకటి, 98 లో మరొకటి వేసినవి నా కళ్లతో చూచాను . మీరు పనులు సక్రమంగా చేసి ఉంటే, చిత్తశుద్ధి ఉంటే, ప్రజల విశ్వాసం అభిమానం చూరగొని ఉంటే ..........

(**INTERRUPTIONS FROM HON'BLE MEMBERS BELONGING TO TELUGUDESAM**)

MR. SPEAKER: Whatever clarifications you have sought, you are getting them now.

డా వైఎస్ రాజశేఖర రెడ్డి : ఇక్కడి నుండి అక్కడకు ఎందుకు వెళాతారు ? కనీసం ఇప్పుడయినా వినయం నేర్చుకోండి, మంచి చెడు ఆలోచన చేసుకోండి, ప్రజలు చూస్తున్నారు . ఎవరెవరు ఏమి మాట్లాడుతున్నారో ప్రజలు చూస్తున్నారు . ప్రజల గురించి పట్టించుకోకపోతే ఎట్లా జనార్ధన రెడ్డిగారూ, మేము తప్పనిసరిగా పులిచింతల కడతాము, అంతకంటే వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులు కడతాము, నాగార్జున సాగర్ టైల్ బండింగ్ విషయంలో తప్పనిసరిగా చర్య తీసుకుంటాము . దీనిలో కొంచెం కూడా పొరబాటు పడవలసిన అవసరం లేదు .

హాస్పిటల్ యూజర్ చార్జీల విషయం మాట్లాడారు . వారు అన్నారు మా ప్రధాన మంత్రి అన్నారు . భారతదేశ ప్రధానమంత్రి అనలేదు . అక్కడ ప్రధానమంత్రి యూజర్‌చార్జీలు ఉండాలి అన్నారు అని మాట్లాడుతున్నారు . ఆయన ఏ కాంటెక్ట్స్‌లో ఏమి మాట్లాడారో దయచేసి గమనించండి . యూజర్‌చార్జీలు ఎక్కడ కట్టగలుగుతారో అక్కడ ఉండాలి అన్నారు . ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడారు . ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం రైతాంగం ఉన్న తీవ్రమైన ఆర్థికసంక్షోభంలో ఉచిత కరంటు ఆంధ్రప్రదేశ్‌లో ఇవ్వడం చాలా అవసరం అన్నారు . ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఆయనకు కనిపించింది, సోనియాగాంధీ గారికి కనిపించింది . మన రాష్ట్రంలో ఆ రోజు ముఖమంత్రి గారికి కనిపించలేదు . అందుకే ఇటువంటి పరిస్థితులు వచ్చాయి . దురదృష్టం .

ప్రతిపక్ష నాయకుడి సెక్యూరిటీ గురించి అడిగారు . టిడిపి నాయకులు వారికి సెక్యూరిటీ తగ్గిస్తున్నామని అన్నారు . మేము ఇందులో, అధికారులు ఏ కొంచెం అలసత్వం చూపించినా ఒప్పుకోమని అధికారులకు ఖచ్చితంగా చెప్పాము . వారికి ఏ మేరకు సెక్యూరిటీ ఇవ్వాలో ఆ మేరకు తప్పనిసరిగా ఇవ్వాలని చెప్పాము . అధికారులకు స్పష్టంగా చెప్పాము, ముఖ్యమంత్రికి ఇస్తున్న సెక్యూరిటీ కంటే ప్రతిపక్ష నాయకుడికి ఎక్కువ సెక్యూరిటీ ఇస్తున్నారు . ఆయనకు జామర్ ఉంది . నాకు జామర్ లేదు . ప్రతిపక్ష నాయకునికి ఎంత సెక్యూరిటి అవసరం ఉంటే అంత పెట్టమని చెప్పడం జరిగింది . ఇందులో ఎంత మాత్రమూ అలసత్వం చేయడం జరగదు, ప్రతిపక్ష నాయకుడు గానీ , మాజీ శాసనసభ్యుడు గానీ, లేక మా పార్టీ శాసనసభ్యుడు అనే విధంగా డిస్క్రిమినేషన్ చూపించే అలవాటు వారికి ఉంది గానీ మాకు లేదు . హెల్ప్‌లైన్ విషయంలో కన్‌ఫ్యూజన్ ఉందని అనారు . మాకు ఎలాంటి కన్‌ఫ్యూజన్ లేదు . ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు ప్యాకేజి ఇచ్చాము, దానిప్రకారం రు 50 వేలు ఉన్న అప్పును పూర్తిగా సెటిల్ చేయడానికి, కోపరేటివ్ రుణంగానీ , బ్యాంకర్ల ద్వారా గానీ వన్‌టైం సెటిల్‌మెంట్ చేసే ప్రయత్నం చేస్తాము . లేదా ప్రైవేటు అప్పులు కడతాము . దానిపై స్థానిక శాసనసభ్యుడు, అధికారులు చొరవ తీసుకుని అప్పు సెటిల్ చేసి, మరొక రు . 1 లక్ష నేరుగా చేతికి ఇస్తే ఏ విధంగా ఉపయోగపడుతుందో అనే అనుమానం ఉంటుంది కాబట్టి , అప్పుల వారు వచ్చి తన్నుకుపోయే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ కుటుంబానికి సంబంధించిన తరువాత పెద్ద , ఎంఆర్‌వో తో జాయింట్ ఎకౌంట పెట్టి వారి కుటుంబం నిలబడడానికి, అగ్రికల్చర్ ఆపరేషన్‌తో ముందుకు తీసుకుని పోవడానికి, అవసరం అయిన మేరకు అవసరం ఉన్నంత ఇస్తూ, ఆ కుటుంబం వారు నిలబడేదానికి ప్రయత్నం చేస్తాము . వారి పిల్లల చదువు, వృ ద్ధాప్య, విడో పెన్షన్లు ఉంటే అవి, మామూలు అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చే సదుపాయాలు కాక వారికి స్మాల్ ఫార్మర్స్ ఎలిజిబిలిటీ లేకపోయినా, ఆంక్షలు తొలగించి వారికి తప్పనిసరిగా సహాయం చేస్తాము . అప్పులబాధనుండి వారిని తప్పించడానికి అధికారులతో చర్చిస్తాము . మీరు ఒక స్టేజి దాటి మాట్లాడకూడదు, మీరు ఆ విధంగా చేస్తే రైతు బలవంతంగా ఆత్మహత్య చేసుకుంటే, దానికి వారినే బాధ్యులను చేస్తామనే విధంగా చెప్పడం జరుగుతుంది . వ్యవసాయానికి సీడ్స్, సబ్సిడీ ఇప్పించేదానికి నాబార్డ్‌తో మాట్లాడుతున్నాము . రీసెటిల్‌మెంట్ ఆఫ్ లోన్ సీజ్ చేసి, కొత్తరుణాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము . ఎంత ఎక్కువగా వీలుంటే అంత ఎక్కువగా చేస్తాము . గవర్నరుగారి ప్రసంగం పాలసీ స్టేట్‌మెంటకు సంబంధించిన కార్యక్రమం . ఇంకా 21 నుండి ప్రారంభమయే బడ్జెట్‌లో 23న బడ్జెట్ ప్రవేశ పెడతాము . ఇందులో రకరకాల డిమాండ్లు వస్తాయి . చాలామంది చాలా విషయాలు మాట్లాడారు, అందులో డీటెయిల్డ్‌గా మాట్లాడవచ్చు .

ఉ.11.40

విజయరామారావుగారు మాట్లాడుతూ, తెలంగాణా ప్రాజక్ట్‌లకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. తప్పనిసరిగా తీసుకుంటాము, ఇందులో ఏ కొంచమూ అశ్రద్ధ, అలసత్వమూ ప్రదర్శించే అవకాశం లేదు. నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకున్న అప్పులను గురించి ఒక స్టేటస్ రిపోర్ట్ ఇవ్వమని కోరారు. ఆ అప్పులకు సంబంధించి గతంలో చేసుకుని వున్న ఒప్పందాల మేరకు ఇంకా రావలసిన ఇన్‌స్టాల్‌మెంట్స్ వున్నాయి కదా, దాని గురించి, లేటెస్ట్ అప్పులు వున్నాయి, వాటిని మీరు ఫాలో అవుతున్నారా, వాటిపై ఒక స్టేటస్ రిపోర్ట్ ఇవ్వండని అన్నారు. దానికి సంబంధించి స్టేటస్ రిపోర్ట్ ఇచ్చే విషయంలో మేము కూడా ఒక వైట్ పేపర్ ఇవ్వాలని అనుకున్నాము.

మరీ ఎక్కువగా ప్రాజెక్ట్ చేస్తే ఏదో సామెత చెప్పినట్లుగా, కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుందని, మేము కొంచం జాగ్రత్తగా వున్నాము. అంతకంటే ఏమీ లేదు. కొన్ని బయటకు చెప్పలేనివి వుంటాయి, కాన్ఫిడెన్షియల్‌గా వుంచాల్సినవి వుంటాయి. అల్టిమేట్‌గా మాకు తెలుగుదేశం ప్రభుత్వాన్ని విమర్శించడం కంటే కూడా ఈ రాష్ట్ర సంక్షేమానికి సంబంధించిన విషయాలు ముఖ్యం. అందుకని కొంచం సంయమనం పాటించాలని కోరుతున్నాను.

కిషన్ రెడ్డిగారు ఒక్క బల్బు వున్న వారి గురించి మాట్లాడారు. అతి త్వరలోనే ఆ విషయాన్ని పరిశీలించి ఒక్క బల్బు వున్న వారికి ఉచితంగా విద్యుత్‌ను ఇచ్చే ఏర్పాటు చేస్తాము. 2, 3 నెలల టైమ్ పడితే పట్టవచ్చు తప్ప, మేము అన్నాము కాబట్టి వెనుకకు పోయే సమస్య లేదు. గడచిన 5, 6 సంవత్సరాలలో 3000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, వారి పరిస్థితి ఏమిటని అన్నారు. ఆ డిటెయిల్స్ తీసుకురమ్మని అన్నాము. 3000 మంది ఆత్మహత్యలు చేసుకున్నారంటే, వార్తాపత్రికలలో ప్రచురితమైన రిపోర్ట్స్‌ను బట్టి వాటిని నోటీఫై చేసాము. ఎవరైతే ఆత్మహత్యలు చేసుకున్నారో ఆ వివరాలను ఆర్.డి.ఒ. గారికి ఇవ్వమని అన్నాము. దీనికి సంబంధించి ఆర్.డి.ఒ., డి.ఎస్.పి, అగ్రికల్చర్ ఆఫీసర్ లతో ఒక కమిటీని వేయడం జరిగింది. గత 6, 7 సంవత్సరాలకు సంబంధించిన విషయాలను కూలంకషంగా పరిశీలించి ఎంతమంది రైతాంగం ఆత్మహత్యలు చేసుకున్నారనే విషయం మీద వీలైనంత త్వరలో రిపోర్ట్స్ వచ్చిన తరువాత తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

కొన్ని వచ్చాయి, ఇంకా కొన్ని రావలసినవి వున్నాయి. ఈవాళ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ అన్నారు, ఇదేమిటి, ఇంత ఆలస్యం చేస్తున్నారు, మా లెక్క ప్రకారం 200 మంది పై చిలుకు ఆత్మహత్యలు వున్నాయి, మీరు 47 మందిగా కన్‌ఫర్మ్ చేసారని అన్నారు. వారికి సంబంధించి రిలీఫ్ ఇవ్వడంలో ఇంత ఆలస్యం జరుగుతోందేమిటని అన్నారు. గత 6, 7 సంవత్సరాలుగా రిలీఫ్ ఇవ్వాలనే ఆలోచన రానివారు మేము 15, 20 రోజులలోనే ఎందుకు ఇవ్వలేదని అన్నారు. నో ప్రాబ్లమ్. తప్పనిసరిగా తప్పులకు అవకాశం లేకుండా చేస్తాము. 6 సంవత్సరాలుగా చేయని వారు 3 వారాలుగా మేము చేయలేదని తప్పు పడుతుంటే అది ఎంతవరకూ న్యాయమో ఆలోచించాలని కోరుతున్నాను.

కిషన్ రెడ్డిగారు మాట్లాడుతూ గోదావరి ప్రాజక్ట్‌ల గురించి మాట్లాడారు. గోదావరి ప్రాజక్ట్‌లు చాలా అవసరం. అందులో ఏ మాత్రమూ తేడా లేదు. మేము ఫైనాన్షియల్ టై అప్ చేసుకుని ప్రాజక్ట్‌లను 2 నుంచి 5 సంవత్సరాలలోపల పూర్తి చేస్తామని అన్నాము. గోదావరి ప్రాజక్ట్‌లను వీలైనంత త్వరలో టై అప్ చేస్తాము. అంత మాత్రాన గోదావరి ప్రాజక్ట్‌లను పట్టించుకోమని కాదు. 5 సంవత్సరాలు కాకపోతే, 6, 7 సంవత్సరాలలోనైనా ప్రతి గోదావరి ప్రాజక్ట్ ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం వంటి ప్రాజక్ట్‌లను తప్పనిసరిగా కడతాము. గోదావరి ప్రాజక్ట్‌లు కట్టి కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్‌లలో కొంత మేరకు గోదావరి నీరు వాడుకుంటే తప్ప శ్రీశైలంలో నీరు అసలు కొంచం కూడా వాడుకోవడానికి అవకాశం వుండదు. శ్రీశైలంలో నీరు వాడుకుంటే, మాధవరెడ్డి కెనాల్‌కు సొరంగం ద్వారా నీరు తీసుకురమ్మని అన్నారు. అటువంటి పరిస్థితులలో తప్పనిసరిగా నాగార్జునసాగర్, డెల్టా గోదావరి నీటిని వాడుకోవలసిన అవసరం వుంది.

తప్పకుండా రాష్ట్రం యొక్క సర్వతోముఖాభివృద్ధికి, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని గోదావరి నీటిని మాగ్జిమమ్ యుటిలైజ్ చేసే ప్రయత్నం చేస్తాము. పెద్ద ప్రాజక్ట్‌లు కాబట్టి ఫైనాన్షియల్ టై అప్స్ అయితే తప్పకుండా ఎంతకాలంలో చేస్తామో చెబుతాము. మరొక 4 నెలలు ఓపిక పట్టండి, దానికి కూడా ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ఇస్తాము, మీరు తొందర పడకండని చెబుతున్నాను.

ముత్తన్న గారు మాట్లాడుతూ మైనారిటీ వెల్ఫేర్ గురించి మాట్లాడారు. రిజర్వేషన్ల గురించి చెప్పారు. తప్పనిసరిగా ప్రతి ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకుంటాము. మైనారిటీల యొక్క ప్రయోజనాన్ని ప్రత్యేకంగా గమనిస్తాము. దీంట్లో ఏ కొంచం అనుమానం లేదు. కులీ కుతుబ్ షాహి అథారిటీ విషయంలో కాని, సిటీకి వచ్చే డ్రింకింగ్ వాటర్ విషయంలో కాని బడ్జెట్ సెషన్‌లో సిటీ ఎం.ఎల్.ఎ.లను, మైనారిటీ ఎం.ఎల్.ఎ.లనూ పిలిచి ఒక మీటింగ్ పెట్టి ఆ కార్యక్రమం పూర్తిచేసే విషయాన్ని గమనిస్తాము.

బాజిరెడ్డి గోవర్ధన రెడ్డి గారు మాట్లాడుతూ కాలనీస్‌లో మౌలికమైన ఫెసిలిటీస్ లేవని, నిజమైన లబ్దిదారులకు బెనిఫిట్స్ అందడం లేదని, తెల్ల కార్డులు కూడా అందడం లేదని అన్నారు. అది తప్పకుండా పరిశీలన చేయడం జరుగుతుంది.

రంగనాయకులు గారు మాట్లాడుతూ హాండ్‌లూమ్ సెక్టార్‌కు సంబంధించి నేను చెప్పిన రిప్లయ్‌లో 'పాసింగ్' గా రిఫర్ చేసానని అన్నారు. ఆయనకూ తెలుసు. He was a witness. గడచిన 2 రోజులుగా చేనేత కార్మికుల విషయాలను గురించి రెవ్యూ చేసాము. మా పార్టీకి సంబంధించిన వారినే కాకుండా మిమ్మల్ని కూడా పిలిచాము. In a way you have also straight away complemented me. వారిని కూడా పిలిచాము.

మీకు తెలుసు, ప్రభుత్వం యొక్క అత్యంత ఆదరణకు నోచుకోవలసిన వర్గం చేనేత వర్గం. మా కళ్ల ముందే జరుగుతున్నాయి చేనేత కార్మికుల ఆత్మహత్యలు. వారికి అవసరమైన అన్ని రకాలుగా మేలు చేస్తాము. వాటిని ఏ విధంగా మరచిపోతాము ? నిన్న కాక మొన్న ఒక మీటింగ్ జరిగింది. రోశయ్య గారి ఆధ్వర్యంలో ఒక మీటింగ్ జరిగింది. చేనేత వర్గానికి సంబంధించిన నలుగురు ఎం.ఎల్.ఎ.లు, మా పార్టీకి సంబంధించిన ముగ్గురు, మీరు, ఒక ఎం.పి. చేనేత ట్రేడింగ్‌కి సంబంధించి మరొక ముగ్గురు ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. At the earliest, we will come out with a policy. . మనం ఒక హాండ్లూమ్ పాలసీని తీసుకువద్దాము. ప్రతి విషయాన్ని గురించీ కూలంకషంగా చర్చించి, తప్పనిసరిగా చేనేత కార్మికులకు మేలు జరిగే విధంగా నిర్ణయాలను తీసుకుందాం. అందులో ఏ కొంచం తేడా లేదు.

దేవుడుగారు మాట్లాడుతూ ట్రైబల్ ఏరియాలో విషజ్వరాలను గురించి మాట్లాడారు. నేను మా అధికారులను ఆదేశిస్తున్నాను. విషజ్వరాలు రాకుండా అన్ని చర్యలూ తీసుకుని సాధ్యమైనంత ఎఫెక్టివ్‌గా వాటిని కంట్రోల్ చేద్దాము. అలాగే పవర్ ఛార్జెస్ గురించి ఉద్యమాలు చేసినపుడు పెట్టబడిన కేసుల గురించి చెప్పారు. వారు, వీరు, మేము అందరమూ ఉద్యమాలు చేసాము. ఆఖరికి సురవరం సుధాకర రెడ్డి గారిని కూడా వదిలిపెట్టలేదు. వారి మీద కూడా కేసులు పెట్టారు. ఆ కేసులను ఎత్తివేసే విషయంలో ప్రభుత్వం తగు విధమైన చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ప్రతాపరెడ్డిగారు మాట్లాడుతూ శ్రీశైలం, వెలుగోడు రిజర్వాయర్‌కు సంబంధించిన కంపెన్సేషన్ గురించి మాట్లాడారు. At the earliest, we will take care of it. అలాగే గోవిందప్ప గారు మాట్లాడుతూ ఇన్‌పుట్ సబ్సిడీ గురించి, నర్సింహారెడ్డి గారు కాంట్రాక్ట్ లేబర్ మినిమమ్ వేజెస్ గురించి మాట్లాడారు. ప్రతి విషయంలోనూ, ఉద్యోగస్థులకు కాని, శ్రామిక వర్గానికి కాని మేము ఏదో ఆకాశంలో విహరించే మాటలు చెప్పవలసిన అవసరం లేదు. మేము హై టెక్ ఆలోచనలు చేయము. కార్మికుల ప్రయోజనాలు, ఉద్యోగుల ప్రయోజనాలు గురించి ప్రతి క్షణమూ ఆలోచిస్తాము.

ఎక్కడ ఏ విధమైన మేలు చేయగలుగుతామో దాని గురించి ఆలోచిస్తాము. అరుణగారు మాట్లాడుతూ గజపతినగరం, విజయనగరం లలో డ్రింకింగ్ వాటర్ సమస్య గురించి చెప్పారు. సాగునీరు, త్రాగునీరు సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాము. అట్లాగే వరద రాజులరెడ్డిగారు మాట్లాడుతూ రైతులపై దాదాపు 11,000 కేసులు వున్నాయని చెప్పారు. రైతులు దొంగ కరెంట్ వాడారనో, 3 హెచ్.పి.కి పర్మిషన్ తీసుకుని 5 హెచ్.పి. మోటార్ వాడుకున్నారనో కేసులు పెట్టారు. మొత్తం మీద వ్యవసాయానికి సంబంధించి రైతులపైన 11,000 కేసులు వున్నాయి. వాటిని గురించి తప్పకుండా పరిశీలన చేస్తాము. ఉ.11.50

(అంతరాయం )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఈరోజు రైతాంగానికి ఉచిత కరెంటు ఇచ్చాము. కాబట్టి కేసులు కొనసాగించడంలో అర్థం ఉందని నేను అనుకోవడం లేదు. ఈ కేసుల నుండి తప్పకుండా వారిని రిలీవ్ చేయడం జరుగుతుంది. ప్లాన్డ్‌గా చెప్పలేము కానీ యూనిఫార్మ్‌గా కేసులు తీసివేస్తాము.

( అంతరాయం )

సభ్యులంతా అడిగారు. అగ్రికల్చర్ లేబర్ విషయంలో ప్రత్యేకమయిన చట్టం తీసుకువస్తాము. టోటల్‌గా ఇంప్లిమెంట్ చేసి కార్యక్రమాలు పూర్తి చేస్తాము. దీనికి సంబంధించి ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకుంటాము. కౌలుదారివ్యవస్థను ఏవిధంగా ప్రొటెక్ట్ చేయాలి, రుణసౌకర్యం, పరపతి సౌకర్యం మొదలైన వాటి గురించి నాబార్డ్‌వారితో కూడా మాట్లాడడం జరిగింది. తమ ద్వారా సభకు తప్పకుండా ఒక విషయాన్ని మనవిచేయదలచాను. ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు కూడా మనవిచేయదలచాను. ఎందుకంటే రాష్ట్ర ప్రజలు మాకు అధికారాన్ని కట్టబెట్టడం జరిగింది. ప్రజాస్వామ్యబద్ధంగా మమ్ము లను ఎన్నుకోవడం జరిగింది. వారు ఇచ్చిన అధికారాన్ని ఏ కొంచెం కూడా వమ్ము చేయకుండా ఉంటాము. ఏ ఒక్క శాసనసభ్యుడు కూడా తన స్వప్రయోజనాల కోసం ఆలోచించకుండా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన, మిత్ర పక్షాలకు సంబంధించిన వారంతా ఉంటాము. అధికారంలో ఉన్న మా పార్టీ పారదర్శకంగా వ్యవహరించడం జరుగుతుంది. ఏ ఒక్కచోటయినా మా మీద అభియోగం వస్తే దాని పైన ఎంత గట్టిగా చర్య తీసుకుంటామో తమరే చూస్తారు. పారదర్శక పరిపాలనను ఈ రాష్ట్ర ప్రజలకు అందచేస్తామని మరొక్కసారి మనవిచేస్తున్నాను.

MR. SPEAKER: The Chief Minister during the course of his Reply వివరాలు చెప్పారు. బడ్జెట్ సెషన్ వస్తోంది. అప్పుడు అడిగి తెలుసుకోవచ్చు.Kindly sit down. It has been very exhaustive reply. మిగిలినవి ఏమయినా ఉంటే బడ్జెట్ సెషన్‌లో మాట్లాడండి. There are ten amendments to the Motion of Thanks on Governor's Adress. I shall now put the amendments to vote. Amendment No.1 moved by Sri Y. Ramakrishunudu is before the House.

Now, the question is:

"That add the following at the end --

"It is regretted to note that the observations made in para 2 of page 3, line 3 of para 2 of page 31 and first three lines of page 32 "attract political contradictions, and such contradictions should have been pleased to avoid making in his address as they are contrary to the spirity of the constitutional functions and Parliamentary Conventions."

(PAUSE)

The amendment was lost.

MR.SPEAKER: Amendment Nos. 2 to 10 given by Sri Nomula Narasimhaiah and others are before the House.

Now, the question is:

"That add the following at the end --

"It is, however, regretted that no mention has been made about the distribution of Government and surplus lands to the landless tillers."

"That add the following at the end --

"It is, however, regretted that no assistance has been proposed for the tenant farmers and not even identity cards have been proposed to be issued to them to enable claim of benefits intended for farmers under severe distress."

"That add the following at the end --

"It is, however, regretted that no special package has been indicated to help the small and medium farmers."

"That add the following at the end --

"It is, however, regretted that no specific mention has been made in the address for efficient and effective continuation of Food for Work Programme in the State."

"That add the following at the end --

"It is, however, regretted that no plan has been indicated in the address for the distribution of house sites to the eligible poor in Urban and Rural areas."

"That add the following at the end --

"It is, however, regretted that no mention has been made in the address about abolition of collection of User Charges in the Government hospitals, which was specifically promised during the recent elections."

"That add the following at the end --

"It is, however, regretted that while mentioning the intention of the Government against privatization of Public Sector Undertakings that would lead to private monopoly, no action has been suggested to abolish Implementation Secretariat, working specially to sell State Public Sector Undertakings."

"That add the following at the end --

"It is, however, regretted that no proposal has been indicated in the address to enquire various scandals involving crores of rupees of Public money in the state including misuse of loans amounts."

"That add the following at the end --

"It is, however, regretted that no mention has been made about the adverse impact of World Bank policies on the livelihood of people in the State and removal of World Bank advisors."

(PAUSE)

The Amendments were lost.

MR. SPEAKER: The motion moved by Sri N. Kiran Kumar Reddy is before the House.

Now, the question is:

"That the Address presented to the Governor as follows:

"That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in the First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver in the Legislative Assembly on 1st Jun, 2004."

(PAUSE)

The Motion was carried.

MR. SPEAKER: Now Tea break for ten minutes.

(The House then adjourned at 11.54 AM for tea)

(The House re-assembled at 12.09 Noon with the Hon'ble Speaker in the Chair)

## ప్రకటన

MR. SPEAKER: I have to inform the House that as regards the unfortunate incident that has taken place in the premises of Legislative Assembly on 02.06.2004, I have convened a meeting of all the Floor Leaders on 03.06.2004 soon after adjournment of the House. Condemning the incident with one voice all the Floor Leaders requested me to take firm action on the culprits. Immediately I have directed the Secretary, Legislature Secretariat .....

మ. 12.10

Legislature Secretary and also the Commissioner of Police to enquire into the matter. The Commissioner of Police and the Secretary, Legislature enquired and submitted their reports. After considering the reports submitted I have instructed the Commissioner of Police to initiate action on the concerned. Accordingly, the Police have arrested seven persons and they are taking further legal action. I assure the Members that all possible efforts will be made to ensure that such incidents do not recur. I also request the Floor Leaders to advise their Members to restrict the number of visitors into the Assembly premises.

Now, I request the Minister for Finance & Legislative Affairs to introduce the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2004. Before that Sri Y. Ramakrishnudu.

శ్రీ యనమల రామకృష్ణుడు(తుని) : అధ్యక్షా, ఈ ఆర్డినెన్సు మా గవర్నమెంట్ జారీ చేసినది. దీనిలో మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. కానీ ఈ ఆర్డినెన్సు జారీ చేస్తున్న సందర్భంలో ఇప్పటి ఫైనాన్స్ మినిష్టరు గారు, అప్పటి కాంగ్రెసు స్పోక్స్‌మన్ రోశయ్య గారు చాలా కామెంట్ చేశారు. ఈ ఆర్డినెన్సు జారీ చేయడం అన్నది అన్ కాన్స్టిట్యూషనల్ అని వారి కామెంట్. నేను

దీని విషయమై ఆర్గ్యుమెంట్ చేయడం లేదు. నేను అనేది ఇప్పుడు వారు గవర్నమెంట్‌లోకి వచ్చారు కాబట్టి గవర్నర్స్ ఆర్డినెన్సు కాపీని ఇన్‌ట్రడ్యూస్ చేయాలి. ఇంట్రడక్షన్ వరకు మాకు అబ్జెక్షన్ లేదు. కానీ రోశయ్య గారు ఇది కాన్సిస్టిట్యూషనల్‌గా ఉందని వారు నమ్మితే తప్ప శాసన సభలో ....

మిస్టర్ స్పీకర్ : వారు ఏమైనా చెబితే ...

శ్రీ యనమల రామకృష్ణుడు : I am bringing to the notice of the House about certain conventions. I have no objection. మనం ఏది మాట్లాడినా మెంబర్ గానీ, మంత్రి గానీ ఎవరైనా మాట్లాడేప్పుడు ముందుగా మనకు మనం కన్విన్స్ అయితేనే ఇక్కడ మాట్లాడాలనే సంప్రదాయం ఉంది. అందుచేత బహుశా రోశయ్యగారు కన్విన్స్ అయి ఉంటారు. ఆ విధంగా కన్విన్స్ అయ్యారని హౌస్‌కు చెప్పవలసిన ఆవశ్యకత ఉంది. కాబట్టి నేను కన్విన్స్ అయ్యానని , ఇంట్రడ్యూస్ చేస్తున్నానని చెబితే బాగుంటుంది.

SRI M.A. GAFOOR(Kurnool): Sir, Point of Order.

MR. SPEAKER: First let him introduce the Bill. We are in the process of introducing the Bill.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ : అధ్యక్షా, ఇప్పుడు ఎప్రొప్రియేషన్ బిల్‌కు సంబంధించి ఏ విధంగా ఆ బిల్లు మూవ్ చేయాలన్నది రాజ్యాంగంలో స్పెసిఫిక్‌గా ఉంది. ఆర్టికల్ 114 లో ఎప్రొప్రియేషన్ బిల్ పెట్టబోయే ముందు ఓటింగ్ మీద చర్చ జరగాలి. ఆ తర్వాత గ్రాంట్ అయిన తర్వాత ఎప్రొప్రియేషన్ బిల్ పెట్టాలి . ఇప్పుడు అసెంబ్లీలో అసలు చరిత్రలో ఎప్పుడైనా ఈ రకంగా గవర్నర్ గారి ఆర్డినెన్స్ ద్వారా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందా? ఈ రకంగా రాజ్యాంగానికి విరుద్ధంగా , ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అసెంబ్లీ యొక్క కాల పరిమితిని దాని యొక్క గొంతు నులిమి ఈ చట్ట వ్యతిరేకమైన పద్ధతిలో ఎందుకు చేయవలసి వచ్చింది? ఆ రకంగా చట్ట విరుద్ధం అయిన పద్ధతులు పాటించిన వ్యక్తులు ఎవరు? కారణాలు ఏమిటి? ఇవన్నీ చర్చ జరగకుండా మనం ఏమి చేసినాగానీ ఆమోదించకపోతే న్యాయం జరుగదు. ఆ విధంగా చర్చ జరగాలని నా అభిప్రాయం . ఇది అన్ కాన్‌స్టిట్యూషనల్ అని నా బలమైన అభిప్రాయం .

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నాకు మంచి మిత్రులు , న్యాయవాది, మాజీ ఆర్థిక శాఖా మంత్రి, స్పీకరుగా కూడా పని చేసిన వారు , చాలా ఈఅనుభవం గడించిన వారు అయిన వారు ఒక ధర్మ సందేహాన్ని లేవనెత్తారు. వారు చేసిన అభ్యంతరానికి రెండు మాటలలో జవాబు చెప్పి తర్వాత బిల్ ప్రవేశ పెడతాను.

అధ్యక్షా, వారు అనుభవం ఉన్న వారు, ఈ దేశ చరిత్రలో , ఏ రాష్ట్ర మూ ఎప్పుడూ గవర్నర్ గారి చేత ఓటాన్ అకౌంటు బడ్జెటును ఆర్డినెన్సు ద్వారా ఆమోదించిన సందర్భం గతంలో లేదు. ఒకటి – సంప్రదాయం ఉంటే చేసుకోవచ్చు . రెండు – ఆనాడూ చెప్పాను, ఈవేళా చెబుతున్నాను. రాజ్యాంగంలోని 213 వ అధికరణంలో ఈ విషయం చాలా స్పష్టంగా ఉంది. Power of Governor to promulgate the Ordinance during recess of Legislature. Sub-Section (1). If at any time except when the Legislative Assembly of the State is in session or where there is Legislative Council in the State except when both Houses of the Legislature are in session the Governor is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action he may promulgate such ordinance as the circumstances appear to him to require. అధ్యక్షా, ఈ మాట చెప్పారు. 'రిసెస్' అనే పదం . ఒక శాసన సభ కొనసాగుతూ ఉంది. ఒక సభ జరిగి అడ్జర్న్ అయిన తర్వాత న్యాచురల్‌గా ఆర్డినెన్స్ చేయాలని తమకు కూడా తెలుసు. ప్రోరోగ్ అవుతుంది. మరొక సమావేశం జరిగే లోపు గవర్నర్ ఆ సభ కొనసాగుతూ

ఉంటే మధ్య కాలంలో ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకుని ఆర్డినెన్సు జారీ చేయడానికి అవకాశం ఉందని 213 అధికరణం స్పష్టీకరిస్తున్నది. నేను చెప్పింది కూడా అదే.. 'రిసెస్' అనే పదానికి ఒక సభ రద్దు అయిపోయిన తర్వాత నూతన శాసన సభ ఎన్నికలు కావలసి వస్తే ఈ మధ్య పీరియడ్‌ను 'రిసెస్' అని అనరండీ . Recess is recess. దయచేసి ఆ రోజు రామకృష్ణుడు గారిని , గౌరవ ముఖ్య మంత్రి గారిని, ఆ ప్రభుత్వాన్ని నేను కోరిందొకటే. మేము ఆర్డినెన్సు ద్వారా కాకుండా రాష్ట్ర పరిపాలనకు సంబంధించి ఖర్చులు డ్రా చేసే అధికారం లేకుండా ఒక విచిత్రమైన పరిస్థితి కావాలని ఎప్పుడూ కోరుకోలేదు. దయచేసి చట్ట బద్ధంగా చేద్దాము. శాసన సభ రద్దయిన తర్వాత కేర్‌టేకర్ గవర్నమెంట్ కంటిన్యూ అవుతోంది. కేర్ టేకర్ గవర్నమెంట్‌లో గవర్నర్‌కు అడ్వైస్ చేసే రైట్ లేదు. కనుక గవర్నర్‌కు ఆర్డినెన్స్ జారీ చేసే వీలు లేదని మేము చెప్పాము ఆ రోజున . నాలుగు మాసాలుగా కేర్ టేకర్ గవర్నమెంట్‌గా ఉన్నారు. 9 సంవత్సరాలు పరిపాలన చేశారు. 4 రోజులు తప్పుకుంటే , ప్రెసిడెంట్ రూల్ వస్తుంది. గవర్నర్‌కు సంపూర్ణమైన అధికారం వస్తుంది. ఆయన అడ్వైజ్ చేస్తే రికమెండేషన్ మీద ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు పంపించి ఆర్డినెన్సు చేయాలని చేయించవచ్చునని చెప్పాము. ఏమైనా వారు ' కాదు' అన్నారు. ఎ.జి. ఎడ్వైజ్ తీసుకున్నారు. ఆ ఎ.జి .అడ్వైజ్ కూడా నా దగ్గర ఉంది కనుక జరిగింది ఇప్పటికి కూడా శాస్త్ర సమ్మతం కాదు. కానీ ఒక పార్టీ ఒక పొరపాటు చేస్తే ఆ తప్పుని సరిదిద్ద వలసిన బాధ్యత సక్సెసివ్ గవర్నమెంట్‌గా మా మీద ఉంటుందా, ఉండదా? రామకృష్ణుడు గారు ఈ రోజు అవతలికి వెళ్లి కూర్చుని, ఈ మూడు మాసాలుగా మీరు చేసిన ఖర్చు అపసవ్యమైన ఖర్చు అంటే మార్గం అన్వేషించాలి. సవ్యమైన ఖర్చు పెట్టాము , అవసరమైన ఖర్చే పెట్టామంటే , ప్రజా అవసరాల కోసం ఖర్చు పెట్టామని మీరు కూడా అంగీకరిస్తున్నప్పుడు , మంచి– చెడ్డ జరుగుతూ ఉంటాయి. ఒక పొరబాటు జరిగింది అని నా భావన. కాదని మీ వాదన. ఆ వాదనలు ఎలా ఉన్నా కూడా ఈ ఆర్డినెన్సును రీప్లేస్ చేసి బిల్ ద్వారా శాసన సభ ముందుకు రావలసిన అవసరం ఉంది. అందువల్ల గత చర్చను దృష్టిలో పెట్టుకుని , ఇది నా అభిప్రాయం అంటే నా అభిప్రాయం కాదు. కాన్స్టిట్యూషనల్ ప్రొవిజన్‌ను నేను అర్థం చేసుకున్న భాష రిసెస్ అంటే అది . అధ్యక్షా, తమకు తెలుసు. చిన్న పిల్లలుగా ఉండేప్పుడు ఎలిమెంటరీ పాఠశాలలో రీసెస్ బెల్ అనే వారు. తమకు తెలుసు రీసెస్ బెల్ అంటే ఏమిటో. ఇంటికి వెళ్లడం అంటే హోమ్ బెల్ అంటారు. అంతే గానీ రెండిటినీ ఒకటిగా ఎప్పుడూ మేము వినలేదు. కనుక రీసెస్ ఈజ్ రీసెస్. సరే దానికి ఏమిటో అర్థం రామకృష్ణుడు గారు వేరే అర్థం చెబితే నాకు అభ్యంతరం లేదు. కాని ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితి ఏమిటంటే ఆర్డినెన్స్ జారీ అయింది. ఖర్చు పెట్టడం జరిగింది. దీనిని రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది. కనుక ఈ విధాన ప్రతిపాదనలను ప్రక్కన బెట్టి నేను తమ అనుమతితో ఈ ఆర్డినెన్సును రీప్లేస్ చేయడానికి .....

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఫైనాన్స్ మినిష్టరు గారు నేనడిగిన దానికి సమాధానం చెప్పలేదు. వారు గానీ ఫైనాన్స్ మినిష్టరు గాను, స్పోక్స్‌మన్ గాను ఇంతకు ముందు వారి అప్పటి అభిప్రాయమూ ఇప్పటి అభిప్రాయమూ ఒకలాగానే ఉంది. నేను కాదనడం లేదు. మా అభిప్రాయం అప్పుడూ, ఇప్పుడూ కూడా ఒకలాగానే ఉంది. దానిలో డీవియేషన్ ఏమీ లేదు. నెససరీ ఇనెవిటబుల్ ఎక్స్‌పెండిచర్ కావాలనే ఉద్దేశంతో ఆ రోజున ఎక్స్‌ట్రార్డినరీ పరిస్థితులలో చేశాము. దానికి I am not going into that point. ఇప్పుడు నేను చాలా స్పెసిఫిక్ గా అడిగిందేమిటంటే క్లారిఫికేషన్సు మన శాసన సభ సాంప్రదాయం ప్రకారంగా సభ్యుడు గాని, మంత్రి గారు గాని, స్పీకరు గారు గాని మనం కన్విన్సు అయితేనే మాట్లాడాలి. కన్విన్సు కాకపోతే ఇక్కడ మాట్లాడటానికి సంప్రదాయాలు ఒప్పుకోవు. కాబట్టి ఇప్పుడు ఫైనాన్సు మినిస్టరు గారు కన్విన్సు అయ్యారో లేదో అనే దాని మీద నేను క్లారిఫికేషను అడిగేను గానీ ఒకవేళ కన్విన్సు కాకపోతే ఆల్టర్నేట్స్ ఉన్నాయి. ఫైనాన్సు మినిస్టరు గారు మూవ్ చేయకుండా ముఖ్యమంత్రి గారు మూవ్ చేయవచ్చు.

మ.12.20

బిల్లు మూవ్ చేయడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. దాని మీద నాకు వేరే క్వొశ్చన్ లేదు. There are certain alternatives to introduce the Bill. కాని కన్విస్ కానటువంటి వాళ్లు ఈ అసెంబ్లీలో ఆర్డినెన్సు బిల్లు ఇంటర్‌డ్యూస్ చేయడం అనేది సభా సాంప్రదాయలకు వ్యతిరేకమైనటువంటిది. ఇట్ ఈజ్ మై సబ్‌మిషన్.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు(సిరిసిల్ల): అధ్యక్షా, ఒక విధంగా రోశయ్యగారి వాదన రాజ్యాంగంలో రెండు సభల మధ్య రీసెస్ పిరియడ్‌లో రాష్ట్రానికి అత్యవసరాలు క్రింద గవర్నర్‌గారు ఆర్డినెన్సు జారీ చేస్తారు. మొన్న అలా జరగలేదు. ఒక ప్రభుత్వం శాసన సభను రద్దు చేసింది. పూర్తిగా టెక్నికల్‌గా, లీగల్‌గా మాట్లాడుతున్నప్పుడు మీరు అలానే రియాక్టు అయ్యారు. చట్ట బద్ధంగా, రాజ్యాంగ బద్ధంగానే అధికారం కల్గే శాసన సభను రద్దు చేశారు. ఆ తరువాత రీసెస్ అనే పద్దంయొక్క అర్ధం అక్కడ రంగంలోకి రాదు. ఒక ప్రత్యేక పరిస్థితిని అర్ధం చేసుకోడానికి పరిష్కారం చూపించడానికి ఒక ప్రత్యామ్నాయ మార్గం రాజ్యాంగంలో ఉటంకించబడలేదు. కాబట్టి రోశయ్యగారు రాజ్యాంగ వ్యతిరేకం, తప్పు అన్నారు. అలాగే రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం వచ్చి, కొత్త ఆర్థిక మంత్రి వచ్చి ఆ ఆర్డినెన్సును చట్టం చేయమని అడగడం పూర్తిగా రాజ్యాంగ బద్ధం . కాబట్టి రాజ్యాంగంలో ఒకానొక ప్రత్యేక పరిస్థితి గురించి రాజ్యాంగ నిర్ణేతలు ఊహించకుండా వదిలి పెట్టిన విషయాన్ని మళ్లీ రాజ్యాంగ బద్ధంగానే వాటిని వారు నిర్వహించడం, రాజ్యాంగ బద్ధం అది చర్చ అనవసరం .

శ్రీ ఎం .అబ్దుల్‌గఫూర్:అధ్యక్షా , ఈ శాసన సభ 5 సంవత్సరాల కొరకు ఎన్నుకోబడింది. ఆ తరువాత బడ్జెట్ రాబోతుందని తెలుసు. బడ్జెటు రాబోతుందని తెలిసి కూడా శాసన సభను అకస్మాతుగా రద్దు చేశారు. తరువాత ప్రభుత్వానికి ఏమి నైతిక హక్కు వుంది కొనసాగడానికి, బడ్జెటు మార్చి 31 తరువాత అయిపోతుంది. అంతకు ముందే రిజైన్ చేసి ప్రభుత్వం పోయిఉండాలి. అట్లా కాకుండా చట్ట విరుద్ధంగా ఆర్డినెన్సు జారీ చేస్తే ఆ చట్ట విరుద్ధమైనటువంటి దానిని ఈరోజు సభలో ప్రవేశపెట్టడం, ఒకవేళ రాజ్యాంగ రీత్యా తప్పునిసరైతే, మా మనవి ఏమంటే ఈ విషయంలో చట్ట విరుద్ధమైన చర్యలు గతంలో ఏమైనా జరిగాయా? చట్ట విరుద్ధమైన పరిపాలన కొనసాగిన విషయాన్ని రూలింగ్ ద్వారా ఇవ్వండి మేము ఆమోదిస్తాము. ఎందుకంటే రాజ్యాంగ సంక్షోభం ఏర్పడడం మాకు ఇష్టం లేదు. కాని గతంలో జరిగింది చట్ట విరుద్ధం .

MR. SPEAKER: My responsibility starts with this Assembly.

శ్రీ ఎం .అబ్దుల్ గఫూర్: అధ్యక్షా, ఇది మాత్రము భారతదేశంలో ఎక్కడ లేదు. భారత దేశంలో లేనటువంటి కొత్త సాంప్రదాయాన్ని కొంతమంది తమయొక్క రాజకీయ స్వార్ధంతో ఈ రకంగా చట్ట సభలను, రాజ్యాంగాన్ని ఎట్లా మారుస్తారు? రాజ్యాంగంయొక్క ప్రొవిజన్సు ఉన్నాయి . వారు ఊహించినట్లుగా ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయని అనుకున్నారు, జరగలేదనప్పుడు మంత్రివర్గం పోవాలి, రాష్ట్రపతికి అప్పచెప్పాలి. ఇట్లా కాకుండా వాళ్లు ఇష్టం వచ్చినట్లు చేస్తారా? వాళ్లు కంటిన్యూ అవుతారు, చట్ట విరుద్ధంగా ఆర్డినెన్సు జారీ చేస్తారు. ఇప్పుడు రాజ్యాంగం సంక్షోభం ఏర్పడుతుంది, ఎట్లా న్యాయం ? దయచేసి మీరు క్లారిఫై చేయాలి.

MR. SPEAKER: It is a technical issue. It is a question of moral responsibility. I request the Minister to introduce the Bill.

శ్రీ సి.నర్సిరెడ్డి(మక్తల్): అధ్యక్షా, శాసన సభలో ఏదైనా బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బిల్లు గురించి మంచిచెడ్డలను ఆలోచించే అవకాశం శాసన సభకు ఉంటుంది. శాసన సభలో మనం ఇప్పుడు ప్రవేశపెట్టబడే బిల్లు చర్చ ఏమి లేకుండా ఉన్నది ఉన్నట్లుగా మనం అంగీకరించాల్సిన పరిస్థితి ఏర్పడినట్లుగా వుంది. అది ఎంతవరకు న్యాయం అది సమంజసమా ఈ సభని అడుగుతున్నాను.

MR. SPEAKER: I request the Minister to introduce the Bill.

శ్రీ కె.రోశయ్య:అధ్యక్షా, నర్సిరెడ్డిగారు రైజ్ చేసిన పాయింట్ భవిష్యత్తు ఎక్స్‌పెండించర్ దృష్టిలో పెట్టుకొని బిల్లు తీసుకొని వస్తే ఇది సబబు కాదా, ఉండవచ్చా, ఉండకూడదా, కోత పెట్టాలా, కలపాల చేయవచ్చు. జరిగిపోయింది ఇది, వారు అన్నట్లుగా దీనిపైన స్పష్టమైన అభిప్రాయం వుంది. భారతదేశంలో ఇంతవరకు ఏ రాష్ట్రంలో కూడా సాంప్రదాయం ,రాజ్యాంగంలో ఇలాంటి అసలు ప్రొవిజన్ కాదు, ఎక్కడ కన్‌వెన్షన్ ఒక్కటి కూడా జరిగింది లేదు. ఆ రోజు కూడా చెప్పాము ఏమి పోయింది అండీ ఆయ్యా 10 రోజులు మీరు ప్రక్కకు తప్పుకొని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా చేత ఇది ఆమోదింపచేసుకుందాము అంటే, అమ్మా, అమ్మా ఒక్క రోజు కాదు కదా, గంట కూడా మేము కుర్చీ దిగేది లేదన్నారు. ఇప్పుడు నేను ఒక మాట చెబుతున్నాను, ఒక జరిగిపోయిన సంఘటనని, ఒక సంఘటన జరిగిపోయింది. దీనిని సరిదిద్దడం తప్ప ఈ రాష్ట్రానికి మరొక మార్గంలేదు. 14, 572 కోట్ల 82 లక్షల రూపాయలకు ఆ రోజు ఆమోదం తీసుకున్నారు. దీనిని ల్యాప్స్ చేసి రామకృష్ణుడుగారి దగ్గర వసూలు చేయమంటారా, సాధ్యం కాదు కదా? కనుక జరిగిందేదో జరిగింది, సవ్యమో, అపసవ్యమో, రాజ్యాంగ బద్ధమో కాదో అంటే ఆ రోజు ముందు కనుక అయితే రాజ్యాంగ బద్ధం కాదు, గట్టిగా చెప్పాను. ఇవాళ అయితే జరిగిన తప్పును సరిదిద్దాలి . ఈ ప్రజాస్వామ్యంలో ఎన్నిలు వచ్చిన తరువాత ఎవరు ఊహించని రీతిలో మమ్ములను ఇక్కడ కూర్చొబెట్టారు, వారి పాత్ర నిర్వహించమని ప్రజలు ఇక్కడ నుంచి తీసుకొని వెళ్లి వాళ్లను అక్కడ కూర్చొబెట్టారు. మాములు భాషలో చెప్పాలంటే నాటకంలో దుర్యోదుడుని పాత్ర వుంటుంది, కృష్ణుడు పాత్ర వుంటుంది, అర్జుడుని పాత్ర వుంటుంది. అర్జుడుని పాత్ర వేసి దుర్యోదుని పాటలు పాడితే ఏమి అర్దం . ఇవాళ రామకృష్ణుడి పాత్ర అంటే ఫైనాన్సు మంత్రిగా బాధ్యత తీసుకున్న తరువాత నా మిత్రుడు చేసిన తప్పిదనానికి కూడా దిగమింగి నేను ఆర్డినెన్సు ప్రవేశపెట్టి రెగ్యులర్ చేయవలసిన అవసరం వుంది. అందువల్ల తమరి అనుమతితో............................

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రోశయ్యగారు ఆయనకు నచ్చినట్లు చెప్పేవేసి మూవ్ చేయడం కరెక్టు కాదు. అందుచేత ప్రతిపక్షనాయకుల వ్యూస్ కూడా వినాలి, తరువాత ఎట్లాకు మువ్ చేస్తారు. It cannot be prevented. ఆ రోజున ఈ రోజున కూడా We are taking the stand that it has beeen issued in accordance with the Constitution. దీంట్లో ఏవిధమైనటువంటి అనుమానం లేదు. We have taken the legal opinion. తమరు పర్మిషన్ ఇస్తే గఫూర్, ఇంకొకరు అడిగిన దానికి నేను సమాధానం చెబితే అది కూడా విరుద్ధం. సభా సాంప్రదాయం ప్రతిపక్షంలో ఉండేటటువంటి వాళ్లు సమాధానం చెప్ప కూడదు, ప్రభుత్వం సమాధానం చెప్పాలి. నేను అయితే చాలా స్పెసిఫిక్‌గా అడిగాను కన్‌విన్సు అయినరా, కన్‌విన్సుకాకపోతే, సభా సాంప్రదాయలకు వ్యతిరేకం . ఇక్కడ బిల్లు ఇంటర్‌డ్యూస్ చేస్తారా ? చాలా స్పెసిఫిక్‌గా అడిగాను, దాని మీద చెప్పకుండా ఇంకొకటి చెబుతున్నారు. మేము ఏదో సీట్లు పట్టుకొని వేలాడే తత్వం వుంది అటువంటి విధానంలో మాట్లాడుతున్నారు. కాని ఎన్నో సందర్భాలలో, ఎన్నో విధాలుగా ప్రెసిడెంటు రూల్ కోరుకొనే వారు ప్రెసిడెంటు రూల్ ఇంపోజ్ చేసేటటువంటి వారు ఎవరో భారత దేశానికి అంతా తెలుసు. అదే విధంగా భారత దేశంలో ఎక్కడెక్కడ డబ్బులు డ్రా చేయడానికి ఆర్డినెన్సు ఇష్యూ చేశారో అవి అన్ని తమరు పర్మిషన్ ఇస్తే నేను చెబుతాను. కాని మా రెస్పాన్సుబుల్టి కాదు ఇప్పుడు, ఇప్పుడు స్పెసిఫిక్‌గా ఫైనాన్సు మినిస్టర్‌గారు అడిగితే హౌస్ సాంప్రదాయల గురించి అడుగుతున్నాను. ఏ స్టేట్ ఆర్డినెన్సు ఇష్యూ చేసిందో ఒకసారి మీరు రిఫర్ చేసుకోండి. ఒరిస్సాలో ఒకసారి ఆర్డినెన్సు జారీ చేయడం జరిగింది. హౌస్‌లో ఒక సాంప్రదాయం చెబితే గవర్నమెంటులో ఉన్నటువంటి మంత్రులు వాళ్లు ఇంటర్‌డ్యూస్ చేసేటప్పుడు వాళ్లు చేసే ప్రసంగాలు ముందు వాళ్లు కన్‌విన్సు అవుతున్నారా? లేదా? వాళ్లు చెప్పవలసిన అవసరం వుంది. తమరకి కూడా తెలుసు మెంబరు ఎవరన్నా మాట్లాడేటప్పుడు కాని ఎలిగేషన్సు చెప్పినప్పుడు ఇంకో విధంగా Are you convinced or not? Once the Member is convinced he is entitled to speak on the Floor of the House. అట్లా కాకుండా నేను కన్‌విన్సు కాను ఎవరో చేసింది నేను ప్రవేశపెడుతున్నాను అంటే that cannot be allowed. It is left to the Chair to take a decision.

మ.12.30

శ్రీ గాదె వెంకటరెడ్డి(బాపట్ల): స్పీకర్ సర్, దీంట్లో వచ్చిన సమస్య ఏమంటే అప్పుడు ఉన్న ప్రభుత్వం ఇంత కాలయాపన జరుగుతుందని అనుకోలేదు, ఎలక్షన్స్ తొందరగా వస్తాయనుకున్నారు. దురదృష్టవశాత్తు వారు అనుకున్న రీతిలో ఎలక్షన్స్ జరగలేదు. మార్చ్ 31 లోపల బడ్జెట్ పాస్ చేయవలసిన అవసరం ఉన్నది. రామకృష్ణుడుగారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా వారు చేసింది రాజ్యాంగ విరుద్ధం, నిబంధనలకు విరుద్ధం అనేది నిర్వివాదాంశం. ప్రెసిడెంట్ పరిపాలన ఉంటే పార్లమెంట్ బడ్జెట్‌ను ఆమోదిస్తుంది. ఇది చట్టబద్ధమైన విషయం. రోశయ్యగారు చెప్పినట్లు ప్రత్యేకమైన పరిస్థితుల్లో రాటిఫై చేయవలసిన అవసరం ఉన్నది. But, it is a bad precedent.

DR. G. VIJAYARAMA RAO: It is very simple. ఎవరైనా శాసనసభ, లోక్‌సభలలో సభ్యత్వం లేకుండా రాష్ట్ర మంత్రివర్గంలోగాని, కేంద్ర మంత్రివర్గంలోగాని చేరినట్లయితే వారు 6 నెలల లోపు శాసనసభ లేక లోక్‌సభ సభ్యత్వం పొందాలి. ఎక్కడా ఖాళీ లేనట్లయితే రూలింగ్‌పార్టీ ఎమ్.ఎల్.ఎ.నో లేక పార్లమెంట్ సభ్యున్నో ఖాళీ చేయించి సభకు రావలసిన అవసరం ఉన్నది. మంత్రివర్గంలో చేరిన సభ్యులు 6 నెలల లోపు శాసనసభ లేక పార్లమెంట్ సభ్యత్వాన్ని పొందలేని పక్షంలో ఆటోమేటిక్‌గా వారికి మంత్రివర్గంలో స్థానం కోల్పోవటం జరుగుతోంది. గతంలో జరిగిందేమిటంటే చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం రాష్ట్ర శాసనసభను రద్దుచేసింది, కేర్ టేకర్ ప్రభుత్వంగా కొనసాగుతోంది. వారి పరిమితి ఎంతకాలం అంటే, ఇంతకుముందు మనం అనుకున్నట్లు, మంత్రివర్గంలో చేరిన తరువాత శాసనసభ లేక పార్లమెంట్‌కు ఎన్నిక కానట్లయితే వారి పదవి ఏవిధంగా పోతుందో కేర్ టేకర్ ప్రభుత్వం కూడా వారి అధికారం కోల్పోతుంది. వారి పరిమితి దాటిన తరువాత వారు ఆర్డినెన్స్ తీసుకువచ్చే అవకాశం లేనే లేదు. ప్రభుత్వం గతంలో చేపట్టిన చర్య రాజ్యాంగ వ్యతిరేకమైన చర్య. ఇప్పుడు వచ్చిన ఆర్థిక మంత్రిగారికి ఈ బిల్లును ఆమోదించటం తప్ప వేరే మార్గం లేదు.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): రామకృష్ణుడుగారికి ఒక విషయం స్పష్టం కావాలి. మేమే ప్రజాస్వామ్యం, మావల్లే ప్రజాస్వామ్యం వచ్చింది, మేము ప్రజాస్వామ్యానికి పుట్టామనే పార్టీ ఇటువైపు వచ్చి కూర్చుంది. ప్రజలచేత ఎన్నుకోబడిన శాసనసభను సుమారు ఒక సంవత్సరం ముందు రద్దుచేయమని రాజ్యాంగంలోని ఆర్టికల్.213కు మీరు ఎందుకు వ్యతిరేకంగా యాక్ట్ చేశారు? రామకృష్ణుడుగారు అన్నీ తెలిసిన ప్రముఖ న్యాయవాది. ఇది చేసినవారు రామకృష్ణుడుగారు కాబట్టి రాజ్యాంగ దృష్టితో చూస్తే రామకృష్ణుడుగారూ, మీకు ఈ చర్య సమంజసంగా అనిపిస్తోందా? ఈ చర్యను మీరు సమర్థించుకుంటున్నారా? ఈ రెంటికీ క్లారిఫికేషన్ కావాలి. Rosaiahgaru is forced to rectify this error. ఇది దురదృష్టకరమైన సంఘటన కాబట్టి ఇది ప్రిసిడెంట్ కాకూడదని మనవిచేస్తున్నాను.

SRI Y. RAMAKRISHNUDU: Though I am not supposed to give clarification from the Opposition benches, Members are dragging for clarification. We are convinced by taking all legal aspects into consideration. Only then we have issued the Ordinance. We are still debating that it is Constitutional. There is no doubt about it. హౌస్ సాంప్రదాయాలకు సంబంధించినంతవరకు నేను క్లారిఫికేషన్ అడిగాను. దానికి క్లారిఫికేషన్ ఇవ్వటంలేదు.

MR. SPEAKER: In his personal capacity, he is not convinced.

SRI Y. RAMAKRISHNUDU: It is going on record. కన్విన్స్ కాకుండా వారు ఇంట్రడ్యూస్ చేస్తున్నారంటే అర్థం ఏమిటి?

శ్రీ కె. రోశయ్య: వారు చాలా టెక్నికల్‌గా పదేపదే అడిగారు. ఒక యాస్పెక్ట్‌లో నేను పూర్తిగా కన్విన్స్ అయ్యాను. As a Finance Minister of this State, జరిగిపోయిన కాలంలో జారీచేయబడిన ఆర్డినెన్స్‌యొక్క లీగాలిటీస్ అవునా, కాదా అనే వాదన పొడిగించకుండా ఆర్డినెన్స్‌ను రీప్లేస్ చేసి దీనికి చట్టబద్ధత కల్పించవలసిన బాధ్యత నాపైన ఉన్నది. To that extent, I am fully convinced. ఆర్డినెన్స్‌ను రీప్లేస్ చేసే లీగాలిటీస్ విషయంలో వివాదం అవసరం లేదు. పెద్దలు రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ రెండు ఆప్షన్స్ ఉన్నాయని చెప్పారు. అందరికీ తెలుసు, రామకృష్ణుడుగారికి కూడా తెలుసు. వారికి కుర్చీ మీద ఉన్న మోజు వదలనీయలేదు. 10 రోజులు ప్రెసిడెంట్ రూల్ పెడితే ఈ వాదనే ఉండేది కాదు, చర్చ అవసరమే వచ్చేది కాదు. Now let me introduce the Bill.

## ప్రభుత్వ బిల్లు

### ద్రవ్య వినియోగ బిల్లు

Sri K.Rosaiah, Minister for Finance & Legislative Affairs: Speaker Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2004."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2004."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

Sri K.Rosaiah, Minister for Finance & Legislative Affairs: Speaker Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2004 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2004 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote.

"There are no amendments to clauses 2 to 4, the Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House."

Now, the question is:

"Clauses 2 to 4, the Schedule and Clause 1, Enacting Formula and Long Title and they are before the House."

(PAUSE)

The motion was adopted and clauses 2 to 4, the Schedule and Clause 1, Enacting Formula and long title do stand part of the Bill.

Now, I request the Minister for Finance and Legislative Affairs to move the motion for passing the Bill.

Sri K.Rosaiah, Minister for Finance and Legislative Affairs: Speaker Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2004 be Passed."

MR. SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 2004 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## పన్నెండవ శాసనసభ మొదటి సమావేశపు గణాంక వివరములు

MR.SPEAKER: Now I have to announce to the House the statistics pertaining to the First Session of the XII Assembly.

| | | | |
|---|---|---|---|
| 1.` | Number of days for which the Assembly sat | - | 6 |
| 2. | Number of hours for which the Assembly worked | - | 34.20 |
| 3. | Number of speeches made by the Members | - | 77 |
| 4. | Number of Statements made by the Ministers | - | 4 |
| 5. | Number of Bills introduced | - | 1 |
| 6. | Number of Bills passed | - | 1 |
| 7. | Number of Short discussions discussed | - | 1 |

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 5-6-2004

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | - | 185 |
| 2. | Telugu Desam Party | - | 47 |
| 3. | Telangana Rashtra Samithi | - | 25 |
| 4. | Communist Party of India (Marxists) | - | 9 |
| 5. | Communist Party of India | - | 6 |
| 6. | All India Majlis Ittehad-Ul-Muslimeen | - | 4 |
| 7. | Bharatiya Janata Party | - | 2 |
| 8. | Janata Party | - | 2 |
| 9. | Bahujan Samaj Party | - | 1 |
| 10. | Samajwadi Party | - | 1 |
| 11. | Independents | - | 11 |
| 12. | Vacant | - | 2 |

| | |
|---|---|
| | ---------- |
| Total | 295 |
| | ----------- |

With the consent of the House, I adjourn the House sine die.

(The House was then adjourned *sine die* at 12.39 p.m.)